ninadam.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం, డిసెంబర్ 14, 2025 | సంపుటి - 22 | సంచిక 83 | వెల - 7 | పేజీలు - 12 - 8
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam





## ఇలాంటి వారికి గుణపాఠం నేర్పాల్సిందే

- హిట్ అండ్ రన్ కేసులో బెయిల్ నిరాకరణ
- ముంబై కేసులో సుప్రీం తీవ్ర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, డిసెంబరు13 (నినాదం):** ముంబయిలో గతేడాది చోటుచేసుకున్న హిట్`అండ్`రన్ కేసు లో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోరుతూ.. నిందితుడు మిహిర్ షా వేసిన పిటిషన్‌పై దర్యాప్తునకు నిరాకరించింది. ఇలాంటి అబ్బాయిలకు తగిన గుణపాఠం నేర్పించాల్సిందేనని వ్యాఖ్యానించింది. హిట్`అండ్`రన్ కేసులో బైక్‌పై వస్తోన్న వారిని అతివేగంగా తన కారుతో ఢీకొట్టడమే కాకుండా నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది.

2

## నేడు రెండో విడత

# పంచాయతీ పోరు

## 3,911 సర్పంచులు, 29,903 వార్డు సభ్యులకు ఎన్నిక

### దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీ

- ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

*తెలంగాణలో రెండో దశ పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రిని అధికారులు పరిశీలించుకున్నారు. అలానే ఓటు హక్కును వినియోగించుకొనేందుకు పట్టణాల్లో ఉంటున్న ప్రజలు తమ స్వగ్రామాలకు బయలుదేరారు.*

**హైదరాబాద్,డిసెంబర్13(నినాదం):** ఏకగ్రీవాలు కాకుండా రెండో దశలో 3,911 పంచాయతీలకు సర్పంచులు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది. తెలంగాణ రాష్ట్రంలో రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగియడంతో, అధికారులు పోలింగ్‌కు సన్నద్ధమయ్యారు. మొత్తం 4,332 గ్రామ పంచాయతీలు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు రెండో విడతలో ఎన్నికలు జరగనున్నాయి.ఈ విడతలో ఇప్పటికే 415 సర్పంచ్ స్థానాలు, 8,304 వార్డులు ఏకగ్రీవమయ్యాయి.

▸▸తరువాయి 2లో..





## ఏపీపై కేంద్రానికి తెలంగాణ ఫిర్యాదు

## నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

2

**హైదరాబాద్,డిసెంబర్13(నినాదం):** ఎపి చేపట్టనున్న నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దని తెలంగాణ కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు లేఖను రాసింది. కృష్ణా, గోదావరి నీటి కేటాయింపులు, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు కోరుతూ కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుకు తెలంగాణ జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తున్న నల్లమల సాగర్ ప్రాజెక్టు, ఆల్మట్టి డ్యాం కోసం కర్ణాటక చేపడుతున్న భూసేకరణకు అనుమతులు నిరాకరించాలని కోరారు. గోదావరి నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం కొత్తగా నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమవుతోందని, ఇది బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఉందని లేఖలో పేర్కొన్నారు.

## వసూళ్లు మానుకోండి

2

### ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్ళ
### హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆగ్రహం

**ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ సీరియస్ అయ్యారు. ఇకపై బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారికి కఠిన హెచ్చరికలు జారీ చేశారు.**

---

ఎపికి పెట్టుబడులపై వైసిపి

## ఫేక్ ప్రచారం

### ఎపి టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, నినాదం:** ఏపీకి వచ్చే పెట్టుబడులపై వైసీపీ నాయకులు ఫేక్ ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో ప్రో యాక్టివ్‌గా ఉందని వ్యాఖ్యానించారు. ఏపీ స్వర్ణాంధ్ర వైపు పయనిస్తోందని పేర్కొన్నారు.

6

చంద్రబాబు, తదితరులకు

## భారీ ఊరట

### ఫైబర్ నెట్ కేసు కొట్టివేసిన ఎసిబి కోర్టు




**అమరావతి, నినాదం:** వైసీపీ అధికారంలో ఉండగా ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో అవినీతి జరిగిందంటూ అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడుపై నమోదు చేసిన సీఐడీ కేసును విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో ఆయనతోపాటు మిగిలిన వారందరికి క్లీన్‌చిట్ ఇచ్చింది.

6

## ట్రంప్ దూకుడుపై చట్టసభల్లో గందరగోళం

### భారత్‌పై 50శాతం సుంకాలపై ఆగ్రహం



**వాషింగ్టన్, నినాదం:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడుకు బ్రేక్ వేసేందుకు చట్టసభ ప్రతినిధులు ప్రయత్నిస్తున్నారు. ఇండియాపై అదనంగా 50 సుంకాలను విధిస్తూ ఇటీవల ట్రంప్ ఆదేశాలను జారీ చేసిన విషయం తెలిసిందే.

## ఓడిన అభ్యర్థుల ఆందోళన

- లక్షలు ఖర్చు చేసినా ఓట్లేయలేదని నిలదీత
- తమ డబ్బులు వాపస్ ఇవ్వాలంటూ ఒత్తిడి



తెలంగాణలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. తొలివిడతో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్తులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. ఈ ఎన్నికల కోసం బరిలోకి దిగిన అభ్యర్థులు ఎంతో ఖర్చుపెట్టారు. ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు భారీగా డబ్బులు ఖర్చుపెట్టారు. ఓటమి పాలైన అభ్యర్థులు కన్నీరు పెట్టుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. చివరకు ఎన్నికల్లో ఖర్చు పెట్టిన డబ్బులను తమకు తిరిగి ఇచ్చేయాలంటూ ప్రాధేయపడుతున్నారు.

వివరాలు 6

## బైకును ఢీకొన్న వాహనం

- ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం

## కూకట్‌పల్లిలో నవ వధువు ఆత్మహత్య

- ప్రొద్దుటూరు చెందిన చందనజ్యోతిగా గుర్తింపు

## చాంద్రాయణగుట్టలో దారుణం

- బాలుడిని సవతి తండ్రి కిరాతకంగా హత్య

## భార్యను చంపి, వీడియో పెట్టి భర్త ఆత్మహత్య

- భూపాలపల్లిలో దారుణ ఘటన

వివరాలు 2

# మెస్సీతో మ్యాచ్‌లో గోల్ కొట్టిన సీఎం రేవంత్

- స్టేడియంలో రాహుల్, ప్రియాంక కూతురు, కొడుకు
- ఉప్పల్ స్టేడియంలో అరుదైన ఘట్టం
- మెస్సీకోసం అభిమానుల రాకతో సందడి
- స్టేడియం చేరుకున్న రాహుల్, రేవంత్ రెడ్డి

*అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' కొనసాగుతోంది. గోట్ కప్ పేరుతో ఉప్పల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా మెస్సి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. సింగరేణి ఆర్ఆర్ టీమ్ తరఫున మైదానంలో దిగిన సీఎం రేవంత్‌రెడ్డి గోల్ కొట్టారు. మెస్సి రెండో గోల్స్ రాబట్టారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్లతో కలిసి మెస్సి, రేవంత్ ఫొటోలు దిగారు. గ్యాలరీలో ఉన్న అభిమానులకు మెస్సి.. ఫుట్‌బాల్ కిక్ చేసి గిఫ్ట్‌గా ఇచ్చారు. రాహుల్ గాంధీతో పాటు ప్రియాంకగాంధీ కుమారుడు, కుమార్తె ఫుట్‌బాల్ మ్యాచ్‌ను వీక్షించారు.*



**హైదరాబాద్,డిసెంబర్13(నినాదం):** హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ అభిమానులకు మరుపు రాని దృశ్యం ఆవిష్కృతమైంది. అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ తొలిసారి నగరానికి రాగా, ఆయన రాకతో ఉప్పల్ స్టేడియం సందడిగా మారింది. మెస్సీతో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా స్టేడియంకు చేరుకోవడంతో ఉప్పల్ ప్రాంతంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

▸▸తరువాయి 2లో..




## ఉప్పల్‌లో ఆద్యంతం ఆనంద క్షణాలు

2

- మెస్సీతో కలసి ఫుట్ బాల్ ఆడిన రేవంత్
- అపర్ణ మెస్సీపై సింగరేణి టీమ్ విజయం
- మనవడిని మెస్సీకి పరిచయం చేసిన సిఎం రేవంత్
- మెస్సీని కలుసుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

## హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

- కలుషితాహారం కేసులు కనిపించడం లేదా
- మెస్సీతో ఫుట్‌బాల్ మీదున్న ధ్యాస పిల్లల మీద ఉండదా?
- సిఎం రేవంత్‌పై హరీష్ రావు ఆగ్రహం

**హైదరాబాద్,(నినాదం):** రేవంత్ రెడ్డి పిల్లల పాలిట 'పాయిజన్ 2047'గా మారాడని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. పేద పిల్లల మీద ముఖ్యమంత్రి పగబట్టాడు. రెండేండ్లలో 116 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నాడని చెప్పారు. ఇంతమంది విద్యార్థులు చనిపోతున్నా రేవంత్ రెడ్డికి కనీసం చీమకుట్టినట్లయినా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ రెండేండ్ల పాలనలో స్కూలు విద్యార్థులకు కనీసం పట్టెడన్నం పెట్టలేక పోతున్నావని మండిపడ్డారు.

2



## ఎపిలో ఉత్తమ పారిశ్రామిక విధానం

- భారత్ మార్కెట్లోకి విదేశీ పెట్టుబడులు
- ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్స్ పోలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

## విశాఖపట్టణం అభివృద్ధికి పెద్దపీట

- 9 జిల్లాలతో కలిపి ఎకనమిక్ జోన్ ఏర్పాటు
- వచ్చే నెలలో వైజాగ్ బీచ్ ఫెస్టివల్
- మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వెల్లడి

## జాతీయ విద్యా విధానం 2020కు వ్యతిరేకంగా ఉద్యమం

- ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు ఆదర్శ ఎం సాజి

వివరాలు 5

అమరావతిలో భూమిలేని

## నిరుపేదలకు పెన్షన్లు

4,929 మంది పింఛన్ల పునరుద్ధరణకు త్రిసభ్య కమిటీ నిర్ణయం



## బీమా డబ్బులు కోసం హత్యలు

మొన్న కరీంనగర్.. ఇప్పుడు అనకాపల్లి మామను చంపిన అల్లుడి వ్యవహారం గుట్టురట్టు

## ఇలాంటి వారికి గుణపాఠం నేర్పాల్సిందే

చేసిన నేరానికి గానూ అతడు కొద్ది రోజుల పాటు జైల్లోనే ఉండాలని ఆదేశించింది. గతేడాది ముంబయిలోని వర్లీ ప్రాంతంలో శివసేన నేత రాజేశ్ షా కుమారుడు మిహిర్ షా మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టాడు. దీంతో స్కూటీపై ఉన్న దంపతులు ఎగిరిపడ్డారు. వేగంగా వెళ్తున్న కారు మహిళపై నుంచి దూసుకెళ్లడంతో కావేరి నక్వా (45) అక్కడికక్కడే మరణించగా.. ఆమె భర్త గాయపడ్డారు. అయితే, ప్రమాదం తర్వాత మిహిర్ ఘటనకు కొద్ది దూరంలో తన కారును వదిలేసి ఆటోలో అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఈ కేసులో బెయిల్ ఇవ్వాలని మిహిర్ ముంబయి హైకోర్టులో పిటిషన్ వేయగా న్యాయస్థానం నిరాకరించింది. దీంతో అతడు సుప్రీంను ఆశ్రయించాడు.

## మెస్సీతో మ్యాచ్‌లో గోల్ కొట్టిన సీఎం రేవంత్

మెస్సీ గౌరవార్థం, క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఉప్పల్ స్టేడియంలో ఒక ప్రత్యేకమైన ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్‌ను ఏర్పాటు చేశారు. ఈ మ్యాచ్‌లో రెండు జట్లు తలపడుతున్నాయి అవే సింగరేణి ఆర్‌ఆర్ టీమ్, అపర్ణ మెస్సీ టీమ్. సింగరేణి ఆర్‌ఆర్ టీమ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తుండగా, అపర్ణ టీమ్‌లో ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ భాగమయ్యారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ మ్యాచ్‌ను తిలకించడానికి అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అయితే, మ్యాచ్‌లోని అత్యంత ఆసక్తికర ఘట్టం ఏమిటంటే ఇప్పటికే గ్రౌండ్ లోకి సీఎం రేవంత్ రెడ్డి రాగ, మెస్సీ మ్యాచ్ చివరి ఐదు నిమిషాల్లో గ్రౌండ్‌లోకి దిగి తన జట్టు తరపున ఆడనున్నారు. ఈ అరుదైన దృశ్యాన్ని చూసేందుకు అభిమానులు ఉత్కంఠగా ఎదురు చూస్తూ కూర్చున్నారు. రాజకీయ ప్రముఖులు, ప్రపంచ స్థాయి క్రీడాకారుడు ఒకే వేదికపై ఫుట్‌బాల్ ఆడటం నగర చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచిపోనుంది.

## నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

గతంలో పోలవరం`బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించగా.. ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్ర అటవీ, పర్యావరణశాఖ తిరస్కరించినట్లు గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టు స్థానంలో తాజాగా నల్లమల సాగర్ నిర్మాణానికి డీపీఆర్ తయారీ కోసం ఏపీ సర్కారు టెండర్ నోటీసు విడుదల చేసిందని పేర్కొన్నారు.2026`2031 సంవత్సరాలకు తెలంగాణలోని ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి, నారాయణ్‌పేట్` కొడంగల్ లిఫ్ట్, సీతారామ లిఫ్ట్, పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్, ముక్తేశ్వర్ లిఫ్ట్, మోడికుంట వాగు, చనక`కొరాట ప్రాజెక్టులకు పీఎంకేఎస్‌వై`ఏఐబీపీ కింద నిధులు కేటాయించాలని ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. కృష్ణా ట్రైబ్యునల్`2 విచారణ త్వరగా పూర్తి చేసి.. ఈ ప్రాజెక్టులకు అనుమతులివ్వాలని కోరారు. పాలమూరు`రంగారెడ్డి తొలిదశ, సమ్మక్క`సారక్క ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఇప్పటికే కేంద్ర జలసంఘానికి అందించామని తెలిపారు. ఈ రెండు ప్రాజక్టులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి రాసిన లేఖను రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా.. జలశక్తి కార్యదర్శికి అందజేశారు.

## వేర్వేరు చోట్ల ఫుడ్ పాయిజనింగ్

**66 మంది విద్యార్థులకు అస్వస్థత**

**వివిధ ఆస్పత్రుల్లో చికిత్స**


**హైదరాబాద్, :**

హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో గురువారం రాత్రి పాడైపోయిన పెరుగును ఆహారంలో ఇవ్వడంతో 22 మంది చిన్నారులు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అలాగే మాదాపూర్ పరిధిలోని చంద్రా నాయక్ తండా ప్రాథమిక పాఠశాలలో కలుషితమైన పాయసం తిని 44 మంది విద్యార్థులు దవాఖాన పాలయ్యారు. అన్ని వసతులూ అందుబాటులో ఉండాల్సిన మహానగరంలోనే ఒకేరోజు 66 మంది విద్యార్థులు కలుషితాహారం బారినపడ్డారు. విద్యార్థులకు కింగ్‌కోఠి, నిలోఫర్, కొండాపూర్ దవాఖానలు, రెయిన్‌బో హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో 337 మంది విద్యార్థినులు చదువుతున్నారు. గురువారం రాత్రి భోజనం తిన్నతర్వాత తీవ్రమైన కడుపునొప్పి, వాంతులు, విరేచనాలతో విద్యార్థులు అవస్థలు పడ్డారు. వారిని అంబులెన్స్‌లో కింగ్‌కోఠి, నిలోఫర్ దవాఖానలకు తరలించారు. పాడైన పెరుగు తినడం వల్లే ఆస్వస్థతకు గురైనట్టు విద్యార్థినులు తెలిపారు. ఘటన గురించి తెలిసి తల్లిదండ్రులు గురుకుల పాఠశాల వద్దకు, దవాఖానల వద్దకు చేరుకొని ఆందోళన వ్యక్తంచేశారు. చంద్రానాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కలుషితం కావడంతో 44 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం మధ్యాహ్న భోజనం తిన్న తనవాత 44 మంది అస్వస్థతకు గురయ్యారు. ఉపాధ్యాయులు అంబులెన్స్ ద్వారా 38 మందిని కొండాపూర్ ఏరియా దవాఖానకు తరలించారు. ఆరుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో నానక్‌రాంగూడలోని రెయిన్‌బో దవాఖానకు తరలించి చికిత్స అందించారు. మధ్యాహ్న భోజనంలో పాడైన పాయసం తినడం వల్లనే అస్వస్థతకు గురైనట్టు తెలుస్తున్నది. 44 మందికి విద్యార్థులు అస్వస్థతకు గురైనా ఉపాధ్యాయులు తమకు సమాచారం ఇవ్వలేదని తల్లిదండ్రులు చెప్తున్నారు. సాయంత్రమైనా తమ పిల్లలు ఇంటికి రాకపోవడంతో 5 గంటలకు తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి ఆరా తీశారు. అప్పుడు ఫుడ్ పాయిజన్ అయిందని, దవాఖానకు తరలించినట్లు తెలిపారని వాపోయారు. తమ పిల్లలు అస్వస్థతకు గురైనా సమాచారం ఇవ్వకపోవడంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తంచేశారు.

## చమురు ట్యాంకర్‌ను సీజ్ చేసిన ఇరాన్

న్యూఢిల్లీ, నినాదం: గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో భారీ పరిమాణంలో చమురును మోసుకెళ్తున్న ఒక నౌకను ఇరాన్ సీజ్ చేసింది. అందులో భారతీయుల తోపాటు శ్రీలంక, బంగ్లాదేశ్‌లకు చెందిన 18 మంది సిబ్బంది ఉన్నట్లు స్థానిక మీడియా వెల్లడిరచింది. గల్ా ఆఫ్ ఒమన్‌లో శుక్రవారం అర్ధరాత్రి తర్వాత ఈ ఘటన జరిగింది. 60 లక్షల లీటర్ల చమురును అక్రమంగా తరలిస్తున్నారని, అందుకే నౌకలోని నావిగేషన్ వ్యవస్థలన్నింటినీ నిలిపివేశారని ఇరాన్ మీడియా వెల్లడిరచింది. గల్ాలో అక్రమంగా ఇంధనం రవాణా చేస్తోన్న నౌకలను అడ్డుకుంటున్నట్లు ఇరాన్ ఇప్పటికే పలుమార్లు వెల్లడిరచింది. చమురు ఎగుమతి చేస్తోన్న దేశాల్లో ఒకటైన ఇరాన్‌లో చమురు ధరలు అతి తక్కువగా ఉంటాయి. అందుకే ఇక్కడినుంచి ఇతర దేశాలకు అక్రమంగా ఎగుమతి చేసి, కొందరు భారీ లాభాలు ఆర్జిస్తున్నారు. ఈ కార్యకలాపాలను ఇరాన్ ఎప్పటికప్పుడు అడ్డుకుంటోంది. కాగా వెనెజువెలా తీరంలో రెండు రోజుల క్రితం అమెరికా ఒక ఆయిల్ ట్యాంకర్‌ను సీజ్ చేసింది. నౌక కెప్టెన్ వెనెజువెలా, ఇరాన్‌ల నుంచి అక్రమంగా చమురు రవాణా చేస్తున్నాడన్న ఆరోపణలతో ఈ నౌకను అగ్రరాజ్యం అడ్డుకుంది. వెనెజువెలా తీరం నుంచి క్యూబాకు బయలుదేరిన ఈ భారీ నౌకను అమెరికా సైనికులు తమ అధీనంలోకి తీసుకున్నారు. హెలికాప్టర్?లో వెళ్లి షిప్?పై దిగారు. ఆయుధాలతో షిప్ సిబ్బందిని చుట్టుముట్టిన వీడియోను అమెరికా మీడియాకు విడుదల చేసింది. ఇప్పటి వరకు సీజ్ చేసిన వాటిలో ఇదే అతిపెద్ద ఆయిల్ ట్యాంకర్ డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఇకముందు కూడా ఇలాంటి సంఘటనలు జరుగుతాయని అన్నారు. ప్రపంచ చమురు మార్కెట్‌కు జీవనాడిగా ఉన్న హర్మూజ్ జలసంధి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా రోజువారీ చమురు అవసరాల్లో 20 శాతం హర్మూజ్ ద్వారానే రవాణా అవుతోంది. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం–ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది.

# నేడు రెండో విడత పంచాయితీ పోరు



**మొదటిపేజీ తరువాయి**

మిగిలిన 3,911 సర్పంచ్ స్థానాలకు 14న ఆదివారం పోలింగ్ జరగనుంది. ఈ స్థానాలకు దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగనుంది. అనంతరం 2 గంటల నుంచి కౌంట్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా, ఇటీవల ముగిసిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. మొత్తం 3,834 సర్పంచ్, 27,600కు పైగా వార్డులకు జరిగిన తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమైన కౌంటింగ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు అద్భుతమైన సత్తా చాటారు. తొలి విడతలో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు ఏకంగా 2,872 స్థానాల్లో విజయం సాధించారు. పల్లెపోరును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ప్రకటించినా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మద్దతుదారులు కేవలం 1,160 స్థానాల్లో మాత్రమే గెలుపొందారు. బీజేపీ మద్దతుదారులు దారుణంగా కేవలం 195 స్థానాలకే పరిమితమయ్యారు. 460 మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా విజయం సాధించారు. తొలి విడత ఎన్నికల సందర్భంగా, కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి ఇవ్వలేదు. ఇప్పుడు, తొలి విడత ఫలితాల జోరుతో రెండో విడత పోలింగ్‌కు అన్ని రాజకీయ పార్టీలు, అధికారులు సన్నద్ధమయ్యారు. ఇక మూడో విడత ఎన్నికలకు పోలింగ్ ఈనెల 17న జరుగనుంది. వికారాబాద్ జిల్లాలో రెండో విడత సర్పంచ్ ఎన్నికలు సాఫీగా జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ప్రతీక్? జైన్ సూచించారు. ఈ నెల 14న 7 మండలాల్లో పోలింగ్ ఉందన్నారు. 13 ఉదయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, సాయంత్రం పోలింగ్ మెటీరియల్ ను తీసుకొని బూత్‌లకు వెళ్లిపోయేలా ఆదేవ్యాలు ఇచ్చారు.

# ఉప్పల్‌లో ఆద్యంతం ఆనంద క్షణాలు

**మెస్సీతో కలసి ఫుట్ బాల్ ఆడిన రేవంత్**
**అపర్ణ మెస్సీపై సింగరేణి టీమ్ విజయం**
**మనవడిని మెస్సీకి పరిచయం చేసిన సిఎం రేవంత్**
**మెస్సీని కలుసుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్**

**హైదరాబాద్, నినాదం:**

ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచులో అపర్ణ మెస్సీ టీమ్‌పై సీఎం రేవంత్ నేతృత్వంలోని సింగరేణి టీమ్ విజయం సాధించింది. మెస్సీ అపర్ణ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ విన్నర్, రన్నరప్ జట్లకు కప్‌లు అందించారు. కాగా, గోట్ ఇండియా టూర్ 2025లో భాగంగా శనివారం మెస్సీ హైదరాబాద్‌కు వచ్చారు. కోల్‌కతా నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న మెస్సీ భారీ బందోబస్తు నడుమ విమానాశ్రయం నుంచి నేరుగా ఫలక్ నుమా ప్యాలెస్‌కు వెళ్లారు. ఫలక్ నుమా ప్యాలెస్?లో మెస్సీకి సీఎం రేవంత్ రెడ్డి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. ఆ తర్వాత ఫలక్ నుమా ప్యాలెస్‌లో నిర్వహించిన ప్రత్యేక మీట్`అండ్`గ్రీట్ కార్యక్రమంలో మెస్సీ, సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. మెస్సీ మ్యాచ్ చూసేందుకు హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా మీట్ అండ్ గ్రీట్‌లో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మెస్సీని కలిశారు. ఈ కార్యక్రమం తర్వాత మెస్సీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి నేరుగా ఉప్పల్ స్టేడియానికి వెళ్లారు. మెస్సీ అపర్ణ, రేవంత్ సింగరేణి జట్ల మధ్య జరిగిన ఫ్రెండ్లీ మ్యాచును తిలకించారు. మ్యాచ్ 18వ నిమిషంలో గ్రౌండ్‌లోకి దిగిన సీఎం రేవంత్ రెడ్డి వచ్చి రాగానే గోల్ కొట్టి అలరించారు. మ్యాచ్ అనంతరం నిర్వహించిన పెనాల్టీ షూటౌట్‌లో కూడా గోల్ కొట్టారు. పెనాల్టీ షూటౌట్‌లో మెస్సీ కూడా రెండు గోల్స్ కొట్టి అలరించారు. మ్యాచ్ ముగిశాక గ్రౌండ్ లోకి దిగిన మెస్సీ సీఎం రేవంత్ తో పాటు ఆటగాళ్లతో సరదాగా కాసేపు ఆట ఆడారు. సీఎం రేవంత్ తన మనువడిని గ్రౌండ్‌లోకి తీసుకొచ్చి మెస్సీకి పరిచయం చేశారు. రేవంత్ మనువడితో మెస్సీ కాసేపు ఫుట్‌బాల్ ఆడారు. అనంతరం తన మనువడితో కలిసి సీఎం రేవంత్ మెస్సీతో ఫొటో దిగారు. మెస్సీ మ్యాచ్ చూసేందుకు హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. మ్యాచ్ అనంతరం అతడితో కలిసి ఫొటో దిగారు. ఇక, తన కోసం వచ్చిన ప్రేక్షకులకు స్టేడియం చుట్టూ తిరుగుతూ మెస్సీ అభివాదం చేశారు. దీంతో ఉప్పల్ స్టేడియం మొత్తం మెస్సీ నామస్మరణతో మారుమోగిపోయింది. మొత్తానికి మెస్సీ హైదరాబాద్ పర్యటన విజయవంతంగా ముగిసింది.

# హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

**మొదటిపేజీ తరువాయి**

విద్యాశాఖమంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ అట్టర్ ఫ్లాప్ అయ్యాడని దుయ్యబట్టారు. ఫుడ్ పాయిజన్ బారిన పడి హైదరాబాద్ కింగ్ కోఠి దవాఖానలో చికిత్స పొందుతున్న బాగ్ లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్ కలిసి హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని హాస్పిటల్ పాలవుతున్నారు. మొన్న షామీర్‌పేట బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విద్యార్థులే ఫిర్యాదు చేశారు. నిన్న మాదాపూర్‌లోని చందునాయక్ తండాలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు దవాఖానలో చేరారు. ఇప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గంలో బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకులంలో కలుషిత ఆహారం తిని 90 మంది ఆసుపత్రి పాలయ్యారు. రేవంత్ రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నాడు. ఇది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047గా మారింది. రేవంత్ రెడ్డి పిల్లల పాలిట పాయిజన్ 2047గా మారిండు. నీకు నిజాయితీ ఉంటే గురుకులాల్లోని పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టు. ఆసుపత్రిలో చేరిన విద్యార్థులు తిరిగి మళ్లీ హాస్టల్‌కి వెళ్ళము అని భయపడి చెబుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో మంచి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందేది. ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారు, అన్నం ఉడకడం లేదు, సరైన భోజనం పెట్టట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుట్‌బాల్ ఆడడంలో ముఖ్యమంత్రి బిజీగా ఉంటాడు. మెస్సితో ఫుట్‌బాల్ ఆడటానికి మేస్త్రి కోట్లు ఖర్చు చేస్తున్నాడు.ఈరోజు రాష్ట్రంలో దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే రాహుల్ గాంధీ రాడు. 160 మంది ఆటో డ్రైవర్లు చనిపోతే రాడు. 116 మంది విద్యార్థులు చనిపోతే రాడు. 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీలు పోరాటం చేస్తున్నా రాడు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉన్నా ముఖం చాటేసి, ఈరోజు ఫుట్‌బాల్ మ్యాచ్ చూడటానికి వస్తున్నాడు. రాహుల్ గాంధీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు వచ్చి రేవంత్ రెడ్డి ఆడే ఫుట్‌బాల్ మ్యాచ్ చూసి పరవశిస్తాడంట. కలుషిత ఆహారంతో కడుపు నొప్పి భరించలేక ఏడుస్తున్న విద్యార్థుల కన్నీళ్లు చూడు రాహుల్ గాంధీ అని హరీష్ ఎద్దేవా చేశారు. విద్యార్థులకు పాడైన భోజనం పెట్టి వారి ప్రాణాలతో చెలగాటమాడుతారా? అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మండిపడ్డారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆయన స్పందిస్తూ విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో నిర్లక్ష్యం తగదని సూచించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి సకల వసతులు కల్పించిందని గుర్తుచేశారు. 2016లో బాగ్‌లింగంపల్లి మైనార్టీ గురుకులాన్ని ఏర్పాటు చేయగా బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోలేదని పేర్కొన్నారు. నాడు విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి ఆహారం అందించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను, విద్యార్థులను పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు నిత్యం జరుగుతున్నాయని మండిపడ్డారు.

# తిరువనంతపురంలో కాషాయ జెండా

**కార్పొరేషన్ ఎన్నికల్లో లెఫ్ట్ పాలనకు చరమగీతం**
**101 స్థానాలకు 50 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ**
**కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపు అన్న ప్రధాని**
**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగుతామని ప్రకటన**
**పనిచేసిన కార్యకర్తలను అభినందించిన మోడీ**

**తిరువనంతపురం, నినాదం:**

తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. ఈ గెలుపుతో 45 ఏళ్లుగా ఆ స్థానంలో అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ముగింపు పలికింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 వార్డుల్లో భాజపా 50, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు గెలుచుకున్నారు. ఇది ఓ రకంగా చరిత్ర సృష్టించిన విజయంగా భావించాలి. 2020లో జరిగిన ఇదే ఎన్నికల్లో.. ఎల్‌డీఎఫ్ 52 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే33 స్థానాల్లో, యూడీఎఫ్ 10 చోట్ల గెలుపొందాయి. అయితే.. 2026లో కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యం సాధించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సుమారు నాలుగు దశాబ్దాల అనంతరం.. కమ్యూనిస్టు కంచుకోటలో కాషాయ జెండా ఎగరడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపుగా అభివర్ణించారు. క్షేత్ర స్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి వల్లే దాదాపు 45 ఏళ్లుగా ఈ స్థానంలో అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌ను ఓడిరచ గలిగినట్లు పేర్కొన్నారు. ఈ విజయం కోసం శ్రమించిన భాజపా కార్యకర్తలను అభినందించారు. కేరళ అభివృద్ధి భాజపాతో మాత్రమే సాధ్యమని ప్రజలు నమ్మడం వల్లే తమ పార్టీ విజయం సాధించిందన్నారు. తిరువనంతపురం అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి భాజపా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇది తొలి అడుగు మాత్రమేనని కూడా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి ప్రజలకు ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు అని ఆయన అభిప్రాయపడ్డారు. తిరువనంతపురం ప్రజలకు ధన్యవాదాలు! నగర కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ`ఎన్డీఏకు ఆధిక్యం లభించడం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు. రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షలను మా పార్టీ మాత్రమే తీర్చగలదని ప్రజలు భావిస్తున్నారు. ఈ శక్తిమంతమైన నగరాభివృద్ధికి, ప్రజలకు జీవన సౌలభ్యాన్ని పెంపొందించేందుకు మా పార్టీ కృషి చేస్తుంది. ఈ ఎన్నికల్లో అద్భుత ఫలితాలను సాధించడంలో శ్రమించిన బీజేపీ కార్యకర్తలందరికీ నా కృతజ్ఞతలు. అట్టడుగు స్థాయి నుంచి పనిచేయడంలో కార్యకర్తల దీర్ఘకాల కృషి, పోరాటాలను నేడు మనం గుర్తుచేసుకోవాలి. మన కార్యకర్తలే మనకు బలం' అని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు. 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ చేస్తున్న అక్రమాలను చాలాసార్లు ప్రశ్నించానని..వారి పాలన నుంచి బయటపడాలని ప్రజలు కూడా కోరుకుంటున్నట్లు ఈ ఫలితాలతో తేలిందన్నారు.

## బైకును ఢీకొన్న వాహనం

**ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం**

**మెదక్, నినాదం:**

జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట హైవేపై వెళ్తున్న బైక్ ని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తుంది. చనిపోయిన వారి వివరాలు.. కూర్మ లింగయ్య (45), సాయవ్వ(40), సాయిలు (18), మానస(8). మృతులు కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం మాగి గ్రామానికి చెందినవారిగా తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. రేపు (ఆదివారం) జరగబోయే రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి తమ స్వగ్రానికి వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయారు. గతంలో కూడా పెద్దశంకరంపేటలో రోడ్డు ప్రమాదాలు జరిగినట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కూకట్‌పల్లిలో నవ వధువు ఆత్మహత్య

**ప్రొద్దుటూరు చెందిన చందనజ్యోతిగా గుర్తింపు**

హైదరాబాద్, :

హైదరాబాద్ కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మూసాపేట్ లో నవ వధువు ఆత్మహత్యకు పాల్పడిరది. ఏపీలోని ప్రొద్దుటూరుకి చెందిన చందన జ్యోతికు కొత్తగూడెంకు చెందిన యశ్వంత్ కు మూడు నెలల క్రితం వివాహమైంది.. యశ్వంత్ ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు.. ఇరువురు కలిసి మూసాపేట్ లో నివాసం ఉంటున్నారు.. కొద్ది రోజుల నుంచి ఇరువురి మధ్య గొడవలు జరుగుతూనే ఉండటంతో చందన జ్యోతి మనస్తాపానికి గురైంది. గత రాత్రి బెడ్ రూమ్ లోకి వెళ్లి తలుపులు వేసుకుని చందన జ్యోతి ఆత్మహత్యకి పాల్పడిరది.. భర్త యశ్వంత్ 108కి ఫోన్ చేశాడు. స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న కూకట్‌పల్లి పోలీసులు తెలిపారు.

## చాంద్రాయణగుట్టలో దారుణం

**బాలుడిని సవతి తండ్రి కిరాతకంగా హత్య**

హైదరాబాద్, :

హైదరాబాద్ నగరంలోని చాంద్రాయణగుట్టలో దారుణం చోటుచేసుకుంది. పక్కింటి పిల్లలతో తరచూ గొడవ పడుతున్నాడనే కోపంతో పదేళ్ల బాలుడిని సవతి తండ్రి కిరాతకంగా హత్య చేశాడు. బాలుడి తలను రోడ్డుకేసి బాదడంతో తీవ్రంగా గాయపడగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల కథనం ప్రకారం.. చాంద్రాయణగుట్టకు చెందిన ఓ మహిళకు గతంలో వివాహమైంది. భర్తతో విభేదాల కారణంగా విడాకులు తీసుకుని, అదే ప్రాంతానికి చెందిన మరో వ్యక్తిని రెండో వివాహం చేసుకుంది. ఆమె మొదటి భర్త కుమారుడైన షేక్ మహ్మద్ అజహర్ (10) కూడా వారితోనే ఉంటున్నాడు. అయితే, అజహర్ తరచూ ఇరుగుపొరుగు పిల్లలతో గొడవ పడేవాడు. ఈ విషయమై స్థానికులు బాలుడి సవతి తండ్రిని నిలదీసేవారు. ఈ క్రమంలోనే ఈ నెల 7న తీవ్ర ఆగ్రహానికి గురైన నిందితుడు.. బాలుడి తలను పట్టుకుని రోడ్డుకేసి బలంగా కొట్టాడు. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలైన అజహర్‌ను కుటుంబసభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలుడు మ ృతి చెందాడు. సమాచారం అందుకున్న చాంద్రాయణగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడైన సవతి తండ్రిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు

## భార్యను చంపి, వీడియో పెట్టి భర్త ఆత్మహత్య

**భూపాలపల్లిలో దారుణ ఘటన**

జయశంకర్ భూపాలపల్లి, :

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. గణపురం మండలం సీతారాంపురం గ్రామంలో భార్యను హతమార్చి భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన బాలాజీ రామాచారి (50) తన భార్య సంధ్య (42)ను తాడుతో ఉరి బిగించి హత్య చేశాడు. అనంతరం అతను కూడా ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు రామాచారి ఒక వీడియోను రికార్డు చేశాడు. తన భార్య, కూతురు వేధింపులు తట్టుకోలేకే ఈ దారుణానికి పాల్పడినట్లు వీడియోలో పేర్కొన్నాడు. ఆ వీడియోను తన ఫోన్‌లో స్టేటస్‌గా ఉంచినట్లు సమాచారం. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, రామాచారికి ఇది రెండో వివాహం. మొదటి భార్య మరణించడంతో సంధ్యను వివాహం చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# వసూళ్లు మానుకోండి

**హైదరాబాద్, నినాదం:**

ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ సీరియస్ అయ్యారు. ఇకపై బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారికి కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వ అవకాశాలను వాడుకుని ట్రాన్స్‌జెండర్లు కూడా సమాజంలో గౌరవంగా బతకాలని సూచించారు. గ్రూపు తగాదాలు, ఆధిపత్య పోరు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాయని సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. వారి సమస్యల పరిష్కారానికి 'ప్రైడ్ ప్లేస్' ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ మధ్య కాలంలో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలకు సంబంధించిన వార్తలు నిత్యం వెలుగు చూస్తూనే ఉన్నాయి. వేడుక జరిగితే చాలు.. అది చిన్నది, పెద్దది అనే తేడా లేకుండా.. గుంపులుగా అక్కడకు చేరి బెదిరించి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారు. గతంలో కొందరు నెటిజనులు ఈ సమస్యను సీపీ సజ్జనార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో తాజాగా సజ్జనార్ ట్రాన్స్‌జెండర్లకు వార్నింగ్ ఇచ్చారు. ఇక మీదట వారు బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.తాజాగా అమీర్‌పేటలోని సెస్ ఆడిటోరియంలో సుమారు 250 మంది ట్రాన్స్‌జెండర్లతో సమావేశం నిర్వహించారు. సీపీ సజ్జనార్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. బలవంతపు వసూళ్లకు పాల్పడితే ట్రాన్స్‌జెండర్ల మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది.. వాటిని వినియోగించుకుని.. గౌరవప్రదంగా జీవనం సాగించాలని సూచించారు. తమ చేష్టలతో సామాన్యులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. సీఐడీ, మహిళా భద్రతా విభాగ అడిషనల్ ఏడీజీ చారు సిన్హా తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సజ్జనార్ మాట్లాడుతూ.. గత కొంతకాలంగా ట్రాన్స్‌జెండర్ల మధ్య గ్రూపు తగాదాలు పెరుగుతున్నాయని.. వారి మధ్య రాజుకుంటున్న ఆధిపత్య పోరు.. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడమే కాక, ప్రాణ నష్టానికి కూడా దారితీస్తున్నాయని సీపీ సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ట్రాన్స్‌జెండర్ల మీద.. ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు.మరీ ముఖ్యంగా వివాహాలు, ఇతర శుభకార్యాల సమయంలో ట్రాన్స్‌జెండర్లు గుంపుగా ఇళ్లపైకి వెళ్లి జనాలను ఇబ్బంది పెట్టడమే కాక.. వారి వద్ద నుంచి భారీగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇకపై ట్రాన్స్‌జెండర్లు ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.అనంతరం ఏడీజీ చారు సిన్హా మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను పరిష్కరించడానికి గాను మహిళా భద్రతా విభాగంలో 'ప్రైడ్ ప్లేస్' అనే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు ఎలాంటి సమస్యలు ఎదురైనా, వారిని ఎవరైనా వేధింపులకు



గురిచేసినా.. వెంటనే ఈ వింగ్‌ను సంప్రదించవచ్చని చారు సిన్హా తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి మహిళా భద్రతా విభాగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.

# రెండవ విడత పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి**

**డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్, అబ్జర్వర్**



**నిజామాబాద్ (ప్రతినిధి), డిసెంబర్ 13 (నినాదం):** గ్రామ పంచాయతీ ఎన్నికల రెండవ విడత పోలింగ్ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. పోలింగ్ నిర్వహణ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి పోలింగ్ సామాగ్రి తో సిబ్బంది తరలింపు, వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో వసతులు, పోలీసు బందోబస్తు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, నిఘా బృందాల పనితీరు పర్యవేక్షణ తదితర అంశాలపై ఇప్పటికే అన్ని కసరత్తులు పూర్తి చేశామని అన్నారు. గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికలు ఈ నెల 14న జరుగనున్న నేపథ్యంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ వేర్వేరుగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించారు. నిజామాబాద్ డివిజన్ లోని ధర్పల్లి, డిచ్‌పల్లి, ఇందల్వాయి, మాక్లూర్, మోపాల్, నిజామాబాద్ రూరల్, సిరికొండ, ఆర్మూర్ డివిజన్లోని జక్రాన్‌పల్లి మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీలకు జరిగే ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందల్వాయి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందిందా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు. సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. ఇదిలాఉండగా, నిజామాబాద్, మాక్లూర్, మోపాల్ తదితర మండల పరిషత్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ సందర్శించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా, జిల్లాలో రెండవ విడతగా ఈ నెల 14న పోలింగ్ నిర్వహించనున్న మండలాల్లో పోలింగ్, కౌంటింగ్ కోసం పక్కాగా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి సదుపాయాలను సరిచూసుకోవడం జరిగిందన్నారు. ర్యాంప్, వీల్ చైర్ వంటి వసతులతో పాటు, ప్రతి పోలింగ్ స్టేషన్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించామని తెలిపారు. ప్రతి పీ.ఎస్ లో ఓటర్లకు సహకరించేలా బి.ఎల్.ఓ లతో కూడిన హెల్ప్ డెస్క్ లు అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. 44 గంటల సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనల అమలుపైనా నిఘా బృందాలు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేస్తున్నాయని తెలిపారు. ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలను ప్రకటించేలా కౌంటింగ్ కు ఏర్పాట్లు చేశామని అన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు పూర్తి పారదర్శకంగా, సాఫీగా జరిగేలా 56 మంది సూక్ష్మ పరిశీలకులతో పాటు, 34 మంది జోనల్ అధికారులను నియమించి, అన్ని చర్యలు తీసుకున్నామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేయడమైందని, 61 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ చేయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. కాగా, రెండవ విడతలో మొత్తం 196 సర్పంచ్ స్థానాలకు గాను నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యే నాటికే 38 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయని తెలిపారు. మిగతా 158 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా, 568 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారని వివరించారు. అదేవిధంగా మొత్తం వార్డు స్థానాలు 1760 ఉండగా, 5 వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదని, 674 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయని, 1081 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నామని, 2634 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని అన్నారు. రెండవ విడతలో మొత్తం 1476 పోలింగ్ కేంద్రాల పరిధిలో 2,38,838 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం 1476 మంది ప్రిసైడింగ్ అధికారులను, 1937 మంది ఓపీవోలను నియమించామని అన్నారు. మొదటి విడత తరహాలోనే మలి విడత ఎన్నికలను కూడా ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.


ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING

## ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వేరావల్, గుజరాత్- 362266.
కార్పొరేట్ కార్యాలయం: 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లాన్ కాంప్లెక్స్, హబ్ మాల్ సమీపాన, గొరెగావ్ (ఈస్ట్) ముంబయి- 400063, మహారాష్ట్ర.

**ఇ-వేలము అమ్మకం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తి అమ్మకము కొరకు 30 రోజుల వేలం అమ్మకపు ప్రకటన.

జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్-అహ్మదాబాద్ వారి తేదీ: 24.03.2025న జారీచేసిన ఉత్తర్వులను రికార్డు చేసిన తేదీ: 11.03.2024 నాటి విలీన పథకం ప్రకారం, ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ మరియు ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ వారితో విలీనమైనారు అనంతరం SARFAESI చర్యల క్రింద క్రింద తెలిపిన తనఖా ఆస్తికి సంబంధించిన ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ వారు విలీన కంపెనీ అయిన ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ వారికి బదిలీ చేసినారు.

దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల నుండి దిగువ తెలిపిన విధంగా బకాయిలు మరియు వాటిపై తదుపరి చార్జీలు, వ్యయాలకు సంబంధించి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క సెక్యూర్డ్ రుణాలను రాబట్టుకొనుటకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESIలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసును అనుసరిస్తూ దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్**/సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క **అధీకృత అధికారి** స్వాధీనం చేసుకున్నారు. **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్** కు చెందిన బకాయిలు వసూలు కోసం దిగువ తెలిపిన ఆస్తి **"ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదిక"** పై ఇ-వేలం నిర్వహించబడునని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

**ఇ-వేలము తేది మరియు సమయం: 20.01.2026న ఉ. 11.00 గం||ల నుండి మ. 01.00 గం||ల వరకు**
**కెవైసి మరియు బయానా (ఇఎండి) స్వీకరణకు ఆఖరి తేది: 19.01.2026**

| క్ర. సం. | రుణగ్రహీతలు & సహ-రుణగ్రహీతల పేరు | ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | రిజర్వు ధర (రూ. లలో) | బయానా (ఇఎండి) (రూ. లలో) పెంపుదల విలువ (రూ. లలో) | డిమాండ్ నోటీసు తేది & పూర్తి మొత్తం (రూ. లలో) |
|---|---|---|---|---|---|
| 1. | 1. మెస్సర్స్ కాలా ఇండస్ట్రీస్, దాని ప్రొప్రైటర్ కళ్యాణ్ కుమార్ చల్లా, 2. శ్రీ కళ్యాణ్ కుమార్ చల్లా తండ్రి ఉపేందర్ చల్లా, 3. శ్రీమతి చల్లా లావణ్య భర్త చల్లా కళ్యాణ్ కుమార్ 4. శ్రీమతి మనెమ్మ చల్లా భర్త ఎల్లయ్య సిరిగిరి 5. శ్రీ ఉపేంద్ర చల్లా తండ్రి ఎల్లయ్య చల్లా రుణ ఖాతా నెం. ABWARSTS000000770364 | జయశంకర్ భూపాలపల్లి జిల్లా, రేగొండ గ్రామము, గ్రామపంచాయతీ మరియు మండలం వద్ద 591.97 చ||గ||లు (లేదా) 495.005 చ||మీ||ల విస్తీర్ణముతో ఖాళీ స్థలం ఆస్తితో గృహము ఇంటి నెం. 1-130/2 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** గుంటో దామోదర్ యొక్క ఇల్లు, **పడమర:** శ్రీనివాస్ యొక్క ఇల్లు, **ఉత్తరం:** చల్లా బతుకమ్మ యొక్క ఇల్లు, **దక్షిణం:** రోడ్డు, ఇప్పటికే ఉన్న నిర్మాణం మరియు భవనము. | రూ. 41,00,000/- (ఇండియా రూపాయలు నలభై ఒక్క లక్షలు మాత్రమే) | రూ. 4,10,000/- (రూపాయలు నాలుగు లక్షల పది వేలు మాత్రమే) రూ. 25,000/- (రూపాయలు ఇరవై ఐదు వేలు మాత్రమే) | 08.08.2025 & 07.08.2025 నాటికి రూ. 26,72,820/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల డెబ్బై రెండు వేల ఎనిమిది వందల ఇరవై మాత్రమే) |
| 2. | 1. మెస్సర్స్ వెంకటేశ్వర ట్రాన్స్‌పోర్ట్ దాని ప్రొప్రైటర్ వేణు గోపాల్ రెడ్డి దాది, 2. శ్రీ వేణుగోపాల్ రెడ్డి దాది, తండ్రి నర్సింహా రెడ్డి డి, 3. శ్రీమతి దాది ఉమా రాణి భర్త వేణు గోపాల్ రెడ్డి దాది రుణ ఖాతా నెం. ABHYDSTS000000503152 | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, చేర్యాల గ్రామము మరియు గ్రామపంచాయతీ వద్ద గ్రామకంఠంలోని 132 చ||గ||ల విస్తీర్ణములో ఉన్న ఖాళీ ప్లాటు, దీనిపై 726 చ||అ||ల ప్లింత్ ఏరియా గల నివాస ఇంటి నెం. 1-50/1 మరియు గ్రామకంఠంలోని 78 చ||గ||ల విస్తీర్ణములో (302 చ||గ||లలోనిది) ఉన్న ఖాళీ ప్లాటు, దీనిపై 74 చ||అ||ల ప్లింత్ ఏరియా (325 చ||అ||లలోనిది) గల నివాస ఇంటి నెం. 1-51, మొత్తం 210 చ||గ||లు లేదా 175.56 చ||మీ||ల విస్తీర్ణములో 800 చ||అ||ల ఎ.సి.సి. ప్లింత్ ఏరియా యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 15'-00" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 5'-0" వెడల్పు రోడ్డు, **తూర్పు:** మల్లా రెడ్డి యొక్క ఇల్లు, **పడమర:** బాబు మియా యొక్క ఇల్లు, ఇప్పటికే ఉన్న నిర్మాణం మరియు భవనము. | రూ. 48,56,000/- (ఇండియా రూపాయలు నలభై ఎనిమిది లక్షల యాభై ఆరు వేలు మాత్రమే) | రూ. 4,85,600/- (రూపాయలు నాలుగు లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందలు మాత్రమే) రూ. 25,000/- (రూపాయలు ఇరవై ఐదు వేలు మాత్రమే) | 08.08.2025 & 07.08.2025 నాటికి రూ. 26,71,695.42 (రూపాయలు ఇరవై ఆరు లక్షల డెబ్బై ఒక్క వేల ఆరు వందల తొంభై ఐదు మరియు పైసలు నలభై రెండు మాత్రమే) |

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్**/సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా **https://abfl. adityabirlacapital.com/Pages/Individual/Properties-for-Auction-under-SARFAESI-Act.aspx or https://BidDeal.in** లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయవలెను. సంప్రదించవలసిన నెంబర్లు: ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్, అధీకృత అధికారి, లింగ స్వామి బత్తిని ((9000001411) మరియు రాఘువీర నీరుకొండ (9642299899), అపూర్వ దంతి (9930909725), కోమల్ పాటిల్ (9867895795), జహిరుల్ లస్కర్ (9706003075), హరేష్ కుమార్ (9176547103)

ప్రదేశం: భూపాలపల్లి/మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ
తేది: 14.12.2025

సం/- అధీకృత అధికారి
ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్


# అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్‌కు ఘన సన్మానం



**మహేశ్వరం, డిసెంబర్13 (నినాదం):** చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ వెలార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన గోపాల్ ముదిరాజ్ కు చంపాపేట్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ గండికోట శ్రీనాథ్ స్థానిక నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి మిఠాయిలు తినిపిస్తూ ప్రత్యేక అభినందనలు తెలుపుతూ శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తమ కాలనీ అభివృద్ధికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు నూతనంగా ఎన్నికైనటువంటి నూతన కార్యవర్గ సభ్యులందరికీ కూడా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రణీత్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మనీష్, శివ, యశ్వంత్, భాను, కోమల్, సందీప్,శివ శంకర్ దీపక్ ముదిరాజ్ కార్యకర్తలు పెద్దలు పార్టీ నాయకులు సీనియర్ కార్యకర్తలు అభిమానులు స్నేహితులు బంధువులు మిత్రులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

**సర్పంచ్ అభ్యర్థి మునావత్ వీర నాయక్**



**మహేశ్వరం, డిసెంబర్ 13(నినాదం):** గ్రామాల్లో బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని, బిఆర్ఎస్ తోనే పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని సర్పంచ్ అభ్యర్థి మునావత్ వీర నాయక్ అన్నారు. శనివారం మహేశ్వరం మండలం గంగారాం గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన తండా సర్పంచ్ అభ్యర్థి మునావత్ వీర నాయక్ మరియు వార్డు నెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరిన మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి . బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తండాలో నందు పాదయాత్ర నిర్వహించి కెసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. అదేవిధంగా గంగారం పంచాయతీ నందు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని మునావత్ వీరా నాయక్ , వార్డు సభ్యులను, తండా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మునావత్ వీర నాయక్ , వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించి పంచాయతీల నందు టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహా స్వామిని దర్శించుకున్న జిల్లా న్యాయమూర్తి



**ధర్మపురి ప్రతినిధి, డిసెంబర్ 13( నినాదం) :** పవిత్ర మార్గశిరమాసాన్ని పురస్కరించుకుని ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. జగిత్యాల జిల్లా డిస్ట్రిక్ట్ జడ్జ్ శ్రీమతి రత్న పద్మావతి , ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ లావణ్య శనివారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన సాంప్రదాయానుసారం అర్చకులు సిబ్బంది మేళతాళాలతో పూర?కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి ఆశీర్వచన మండపంలో వేద పండితులు బొజ్జా రమేశ్ శర్మ అర్చకులు నంబి నరసింహ మూర్తి మహదాశీర్వచనం చేయగా శ్రీ స్వామివారి శేష వస్త్రం ప్రసాదాన్ని దేవస్థానం పక్షాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ , అర్చకులు, సిబ్బంది చక్రపాణి కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్,దేవస్థానం ధర్మకర్తల మండలి బాధ్యులు పాల్గొన్నారు.


UNITY Small Finance Bank

## యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రజ్ (ఈ), ముంబయి-400098.

**స్వాధీనత ప్రకటన** అనుబంధము-4 (స్థిరాస్తుల కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీత(లు) లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు ఒప్పంద రేటు ప్రకారం పెరిగిన వడ్డీ/లెక్కించని వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ||గు|| వాటితో కలిపి నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనది రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీత(లు)లను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటిలావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, రిజిస్టర్డ్ కార్యాలయము: 40, బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూ ఢిల్లీ-110057 మరియు కార్పొరేట్ కార్యాలయము: సెంట్రమ్, హౌస్, విద్యానగర్ మార్గ్, కలీనా, సాంటాక్రజ్ (ఇ), ముంబయి -400098 వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు ఒప్పంద రేటు ప్రకారం పెరిగిన వడ్డీ/లెక్కించని వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ||గు|| అదనము. వాటితో కలిపి యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌కు తుది చెల్లింపు తేదీ వరకు చెల్లించాలి. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | తనఖా ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ | డిమాండ్ నోటీసు తేది మరియు రావలసిన బకాయి మొత్తం | తేది & స్వాధీనత రకం |
|---|---|---|---|
| 1. అభిజ్ఞా ట్రేడర్స్ (రుణగ్రహీత) 2. చింతకింది లత (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. దుర్గా రెడ్డి సిహెచ్ (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నెం. CFSLHYDLOAN000005000076 & USFBHYDLOAN000005005079 | రంగారెడ్డి జిల్లా, మల్కాజ్‌గిరి మున్సిపాలిటీ మరియు మం||, నేరేడ్‌మెట్ పాత గ్రా|| వద్ద సర్వే నెంలు. 143 & 149 లలో 70 చ||గ||లు లేదా 59.52 చ||మీ||ల విస్తీర్ణము (100.00 చ||గ||లలోనిది) కలిగిన ప్లాట్ నెం. 1 భాగము, ఇంటి నెం. 277-136/17 యావదాస్తి. **సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం):** తూర్పు: ఇంటి నెం. 27-136/17 భాగము, పడమర: 25' అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 1 భాగము, దక్షిణం: 25' అడుగుల వెడల్పు రోడ్డు. | 05.09.2025 నాటికి రూ. 34,93,929.36 (రూపాయలు ముప్పై నాలుగు లక్షల తొంభై మూడు వేల తొమ్మిది వందల ఇరవై తొమ్మిది మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం పెరిగిన వడ్డీ/లెక్కించని వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ||గు|| అదనము. | 09.12.2025 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. అభినయ బిర్యాని హౌస్ (రుణగ్రహీత) 2. వంగూరి రాహుల్‌రాజ్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. వోధులు చంద్రిక (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005015019 | జిహెచ్ఎంసి హయత్‌నగర్ సర్కిల్, బ్లాక్ నెం. 4, వార్డు నెం. 4 క్రింద, రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మం||, ఖల్సా హయత్‌నగర్ గ్రా|| వద్ద గ్రామకంఠంలో 165.5 చ||గ||లు లేదా దానికి సమానమైన 138.35 చ||మీ||ల విస్తీర్ణము కలిగిన భూమి ప్లాట్ పై నిర్మించబడిన ఎసిసి రూఫింగ్‌తో 235 చ||అ||ల ప్లింత్ ఏరియా కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ మాత్రమే కలిగి అవిభాజ్య మరియు నిర్దిష్టంగా పేర్కొనని 3/4 వ వాటాకు సంబంధించిన గృహము మున్సిపల్ నెం. 4-4-90 గల స్థిరాస్తి యావదాస్తి. **సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం):** ఉత్తరం: ప్రవీణ్ ఇల్లు, దక్షిణం: పి. సత్తయ్య ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: దాసు ఇల్లు. | 05.09.2025 నాటికి రూ. 30,25,304.54 (రూపాయలు ముప్పై లక్షల ఇరవై ఐదు వేల మూడు వందల నాలుగు మరియు పైసలు యాభై నాలుగు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం పెరిగిన వడ్డీ/లెక్కించని వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ||గు|| అదనము. | 09.12.2025 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. చార్మినార్ కేబుల్ నెట్‌వర్క్ రహీమ్ ఖాన్ ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2. రహీమ్ ఖాన్, 3. ముబీన్ అలీ ఖాన్, 4. సైదా మారున్నీసా రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005006925 & USFBHYDLOAN000005012441 | టి.ఎస్., హైదరాబాద్, రియాసత్‌నగర్ వద్ద 195.00 చ||గ||లు లేదా దానికి సమానమైన 163.03 చ||మీ||ల విస్తీర్ణముతో గృహము మున్సిపల్ నెం. 18-8-205/1/ఎ (పిటిఐఎన్ నెం. 1041806964) గల స్థిరాస్తి యావదాస్తి. **సరిహద్దులు:** తూర్పు: పొరుగువారి గృహము, పడమర: లేన్, ఉత్తరం: పొరుగువారి గృహము, దక్షిణం: ఇంటి నెం. 18-8-204. | 05.09.2025 నాటికి రూ. 34,86,581.94 (రూపాయలు ముప్పై నాలుగు లక్షల ఎనభై ఆరు వేల ఐదు వందల ఎనభై ఒక్కటి మరియు పైసలు తొంభై నాలుగు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం పెరిగిన వడ్డీ/లెక్కించని వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ||గు|| అదనము. | 05.12.2025 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. హారికా డైరీ మిల్క్ ప్రొడక్ట్స్ (రుణగ్రహీత) బేసోల్ల భరత్ ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్నారు 2. బేసోల్ల భారతి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. బేసోల్ల అనూష(సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నెం. USFBHYDMSME000003134 | రంగారెడ్డి జిల్లా, శంకర్‌పల్లి గ్రా|| మరియు మం|| వద్ద సర్వే నెం. 205లో భూమి విస్తీర్ణము 100 చ||గ||లు కలిగిన భూమి విస్తీర్ణము ప్లాట్ నెం. 7/భాగము యావదాస్తి. **సరిహద్దులు** (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: ప్లాట్ నెం. 8, పడమర: ప్లాట్ నెం. 7/భాగము, ఉత్తరం: 16 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: కె. సుభాష్ రెడ్డి & ఇతరుల భూమి. | 05.09.2025 నాటికి రూ. 23,21,467.78 (రూపాయలు ఇరవై మూడు లక్షల ఇరవై ఒక్క వేల నాలుగు వందల అరవై ఏడు మరియు పైసలు డెబ్బై ఎనిమిది మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం పెరిగిన వడ్డీ/లెక్కించని వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ||గు|| అదనము. | 08.12.2025 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. జై గురు దత్త జ్యువెలర్స్ అండ్ వర్క్స్ (రుణగ్రహీత) విష్ణు ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్నారు 2. బైరోజు విష్ణు (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. బైరోజు రజిత (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005010251 | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కాప్రా మం||, జవహర్‌నగర్ గ్రా|| & మున్సిపల్ కార్పొరేషన్ వద్ద గ్రామకంఠం క్రింద కవర్‌చేయబడిన 100.0 చ||గ||లు లేదా 83.6 చ||మీ||ల విస్తీర్ణములో మొత్తం ప్లింత్ ఏరియా 200.0 చ||అ||లు (ఎసిసి)తో ఇంటి నెం. 5-685 (పిటిఐఎన్ నెం. 1254104624) యావదాస్తి. **సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం):** తూర్పు: పొరుగువారి గృహము, పడమర: 20-00 వెడల్పు రోడ్డు, ఉత్తరం: పొరుగువారి గృహము, దక్షిణం: 20-00 వెడల్పు రోడ్డు. | 23.09.2025 నాటికి రూ. 22,67,825.80 (రూపాయలు ఇరవై రెండు లక్షల అరవై ఏడు వేల ఎనిమిది వందల ఇరవై ఐదు మరియు పైసలు ఎనభై మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం పెరిగిన వడ్డీ/లెక్కించని వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ||గు|| అదనము. | 09.12.2025 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. జెల్లి బ్యూల (రుణగ్రహీత) 2. జెల్లి చంద్ర (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. జెల్లి ప్రియాంక (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నెం. USFBHYDMSME000000731 & USFBHYDMSME000002500 | **షెడ్యూల్-1:** రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా పెద్ద అంబర్‌పేట్, గండిచెరువు గ్రామ పంచాయతీ క్రింద రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మం||, కొహెడ రెవెన్యూ గ్రా|| వద్ద సర్వే నెంలు. 369, 370, 371/ఎ, 372/ఎ, 373/ఎ మరియు 413 లలో మొత్తం 1400.0 చ||గ||లు లేదా 1170.56 చ||మీ||ల విస్తీర్ణము కలిగిన భూమి ప్లాట్ నెంలు. 847, 848, 849, 850, 846, 845 మరియు 844 యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: 30-0 వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెంలు. 843 మరియు 851, ఉత్తరం: 30-0 వెడల్పు రోడ్డు మరియు ప్లాట్ నెం. 843, దక్షిణం: 40' వెడల్పు రోడ్డు. **షెడ్యూల్-2:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం||, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, మియాపూర్ గ్రా|| వద్ద సర్వే నెం. 6లోని ఖాళీ ప్లాట్ నెం. 38లో 150 చ||గ||లు లేదా 125.4 చ||మీ||లు & ఖాళీ ప్లాట్ నెం. 39లో 150 చ||గ||లు లేదా 125.4 చ||మీ||ల విస్తీర్ణము మొత్తం 300 చ||గ||లు లేదా 250 చ||మీ||ల విస్తీర్ణము యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 37, దక్షిణం: ప్లాట్ నెం. 40, తూర్పు: సర్వే నెం. 6 & 11 భాగము, పడమర: 25' వెడల్పు రోడ్డు. **షెడ్యూల్-3:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం||, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, మియాపూర్ గ్రా|| వద్ద సర్వే నెం. 6లోని ఖాళీ ప్లాట్ నెంలు. 38 & 39లలో 10 చ||గ||ల భూమి అవిభాజ్యవాటాతో 650 చ||అ||ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని) గల సాన్వి నెస్లేనందు 3వ అంతస్తులోని యూనిట్ నెం. 204 మున్సిపల్ ఇంటి నెం. 8-2/2/6/38/30 (పిటిఐఎన్ నెం. 1197302130) యావదాస్తి. **యూనిట్ నెం. 204 యొక్క సరిహద్దులు:** తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: కారిడార్, ఉత్తరం: యూనిట్ నెం. 205, దక్షిణం: ఖాళీ ప్రదేశం. | 05.09.2025 నాటికి రూ. 1,94,71,928.38 (రూపాయలు ఒక కోటి తొంభై నాలుగు లక్షల డెబ్బై ఒక్క వేల తొమ్మిది వందల ఇరవై ఎనిమిది మరియు పైసలు ముప్పై ఎనిమిది మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం పెరిగిన వడ్డీ/లెక్కించని వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ||గు|| అదనము. | 09.12.2025 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. ఖాన్ ట్రేడర్స్ (రుణగ్రహీత) 2. ఇమ్రాన్‌ఖాన్ ఎండి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. అఫ్రిన్ సుల్తాన (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నెం. USFBHYDMSME000003511 | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి మున్సిపాలిటీ యొక్క సిటీ మున్సిపాలిటీ క్రింద, సంగారెడ్డి మం||, పోతిరెడ్డిపల్లి గ్రా|| వద్ద సర్వే నెం. 129లో మొత్తం విస్తీర్ణము 235.5 చ||గ||లు లేదా 196.87 చ||మీ||లు కలిగిన ప్లాట్ నెంలు. 5 & 1 భాగములలో నిర్మించబడిన 1 ప్లింత్ ఏరియా 30 చ||అ||ల (ఆర్.సి.సి.తో రూఫ్‌తో కప్పబడింది)తో డోర్ నెం. 1046 & (పిటిఐఎన్ నెం. 1112300878) స్థిరాస్తి యావదాస్తి. **సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం):** తూర్పు: ఇంటి నెం. 10-46/ఎ/1, పడమర: 15' వెడల్పు రోడ్డు, ఉత్తరం: జైనులబుద్దిన్ ఆస్తి, దక్షిణం: 8 అడుగుల గల్లి మరియు మసీదు. | 05.09.2025 నాటికి రూ. 1,03,02,694.76 (రూపాయలు ఒక కోటి మూడు లక్షల రెండు వేల ఆరు వందల తొంభై నాలుగు మరియు పైసలు డెబ్బై ఆరు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం పెరిగిన వడ్డీ/లెక్కించని వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ||గు|| అదనము. | 09.12.2025 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. కెఎస్ గ్రూప్ (రుణగ్రహీత) శ్రీదేవి ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్నారు 2. కల్లం శ్రీదేవి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. కల్లం శ్రీహరి రెడ్డి (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005014902 | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం||, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, చెంగిచెర్ల గ్రా|| వద్ద సర్వే నెంలు. 128, 129, 135 నుండి 138 లలో 500 చ||గ||లు లేదా 418.0 చ||మీ||ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 473 యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: 40'-0" వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 472, పడమర: ప్లాట్ నెం. 474. **ఆస్తి యొక్క వివరణ:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం||, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, చెంగిచెర్ల గ్రా|| వద్ద సర్వే నెంలు. 21, 24/భాగము & 22 లలో 200 చ||గ||లు లేదా 167.2 చ||మీ||ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 343 యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 342, దక్షిణం: ప్లాట్ నెం. 334, తూర్పు: 25'-0" వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 320. | 05.09.2025 నాటికి రూ. 96,37,122.48 (రూపాయలు తొంభై ఆరు లక్షల ముప్పై ఏడు వేల నూట ఇరవై రెండు మరియు పైసలు నలభై ఎనిమిది మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం పెరిగిన వడ్డీ/లెక్కించని వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ||గు|| అదనము. | 09.12.2025 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. లక్ష్మి నర్సింహా స్వామి ఎంటర్‌ప్రైజెస్ (రుణగ్రహీత) తూర్పాటి మల్లమ్మ ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్నారు 2. తూర్పాటి సిద్దయ్య (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. తూర్పాటి మల్లమ్మ (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005007194 | రంగారెడ్డి జిల్లా, శంకరపల్లి మం||, శంకరపల్లి గ్రా|| & జి.పి, వీకర్ సెక్షన్ కాలనీ దగ్గర, పద్మపురి వద్ద సర్వే నెం. 186 & 187 లలో 100 చ||గ||ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 30/ఎపై 900 చ||అ||ల ప్లింత్ ఏరియా (ఆర్‌సిసి) కలిగిన ఇంటి నెం. 7-79/22/ఎ/1 (పిటిఐఎన్ నెం. MIDPTSA0074930181003166697) గల స్థిరాస్తి యావదాస్తి. **సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం):** తూర్పు: 33-00 వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 19, ఉత్తరం: ప్లాట్ నెం. 29, దక్షిణం: ప్లాట్ నెం. 30/బి. | 05.09.2025 నాటికి రూ. 10,08,362.46 (రూపాయలు పది లక్షల ఎనిమిది వేల మూడు వందల అరవై రెండు మరియు పైసలు నలభై ఆరు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం పెరిగిన వడ్డీ/లెక్కించని వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ||గు|| అదనము. | 08.12.2025 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. ఎల్‌జెఆర్ గ్రూప్ (రుణగ్రహీత) శ్రీహరి ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్నారు 2. కల్లం శ్రీదేవి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. కల్లం శ్రీహరి రెడ్డి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005014897 | **పార్ట్ 1:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం||, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, చెంగిచెర్ల గ్రా|| వద్ద సర్వే నెంలు. 128, 129, 135 నుండి 138 లలో 500 చ||గ||లు లేదా 418.0 చ||మీ||ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 473 యావదాస్తి. **సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం):** తూర్పు: ప్లాట్ నెం. 472, పడమర: ప్లాట్ నెం. 474, ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: 40-0 వెడల్పు రోడ్డు. **పార్ట్ 2:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం||, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, చెంగిచెర్ల గ్రా|| వద్ద సర్వే నెంలు. 21, 24/భాగము & 22 లలో 200 చ||గ||లు లేదా 167.2 చ||మీ||ల విస్తీర్ణము కలిగిన సెక్టార్, ఖాళీ ప్లాట్ నెం. 343 యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 342, దక్షిణం: ప్లాట్ నెం. 344, తూర్పు: 25-0 వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 320. **పార్ట్ 3:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం||, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, చెంగిచెర్ల గ్రా|| వద్ద సర్వే నెంలు. 6 లో మొత్తం భూమి విస్తీర్ణము 300 చ||గ||లలో 10 చ||గ||లు లేదా 8.36 చ||మీ||ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెంలు. 38 & 39 లపై నిర్మించబడిన 650 చ||అ||ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని) గల "సాన్వి నెస్లే" లోని మొదటి అంతస్తు గల యూనిట్ నెం. 105 మున్సిపల్ ఇంటి నెం. 8-2/2/6/38/39 (పిటిఐఎన్ నెం. 1197302130) యావదాస్తి. మొత్తం భూమి **సరిహద్దులు:** ఉత్తరం: యూనిట్ నెం. 106, దక్షిణం: యూనిట్ నెం. 104, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: కారిడార్. | 05.09.2025 నాటికి రూ. 1,00,05,341.42 (రూపాయలు ఒక కోటి ఐదు వేల మూడు వందల నలభై ఒక్కటి మరియు పైసలు నలభై రెండు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం పెరిగిన వడ్డీ/లెక్కించని వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ||గు|| అదనము. | 09.12.2025 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. లాగిన్ కంప్యూటర్ సొల్యూషన్స్ (రుణగ్రహీత) వినయ్ కుమార్ మద్దిపట్ల ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్నారు 2. మద్దిపట్ల వినయ్ కుమార్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. మద్దిపట్ల వినయ్ కుమార్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) రుణ ఖాతా నెం. USFBHYDMSME000002652 | సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద బాటసింగారం గ్రామపంచాయత్ రిజిస్ట్రేషన్ క్రింద, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మం||, బాటసింగారం గ్రా|| వద్ద సర్వే నెంలు. 377 మరియు 379/భాగములలో 444.0 చ||గ||లు లేదా 371.22 చ||మీ||ల విస్తీర్ణము కలిగిన ఖాళీ భూమి ప్లాట్ నెం. 80 యావదాస్తి. **సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం):** తూర్పు: 33' వెడల్పు రోడ్డు, పడమర: ఖాళీ స్థలం, ఉత్తరం: ప్లాట్ నెం. 79, దక్షిణం: ప్లాట్ నెం. 81& 82. | 05.09.2025 నాటికి రూ. 52,14,152.90 (రూపాయలు యాభై రెండు లక్షల పద్నాలుగు వేల నూట యాభై రెండు మరియు పైసలు తొంభై మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం పెరిగిన వడ్డీ/లెక్కించని వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ||గు|| అదనము. | 09.12.2025 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. సౌమ్య డైరీ ఫామ్ (రుణగ్రహీత) యోగి యెహోషువ ద్వారా ప్రతినిధ్యం వహిస్తున్నారు 2. యోగి యెహోషువ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. చల్లపల్లి సౌమ్య (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నెం. USFBVJWLOAN000005015191 | నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల సబ్ జిల్లా, కర్లపాలెం మం||, పేరలి గ్రామపంచాయతీ, డోర్ నెం. 4-11 దగ్గర, పేరలి గ్రా||, డి.నెం. 691/12, ఎ. 0.35 సెంట్లలో ఎ. 0.05 సెంట్లు, డి.నెం. 691/14, ఎ. 0.25 సెంట్లలో ఎ. 0.11 సెంట్లు, మొత్తం 629.2 చ||గ||ల విస్తీర్ణముతో ఆర్‌సిసి భవనము మరియు ఎసిసి షీటెడ్ ఇల్లు యావదాస్తి. **సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం):** తూర్పు: చింత సుబ్బారావ్ ఆస్తి, పడమర: జోగి వీరయ్య ఆస్తి, ఉత్తరం: ఇతరుల ఆస్తి, దక్షిణం: పంచాయతీ మెయిన్ రోడ్డు ప్రక్కన ఉన్న ఆస్తి జీసస్ పవర్ మినిస్ట్రీకి బహుమతిగా ఇవ్వబడింది మరియు 2. | 05.09.2025 నాటికి రూ. 25,62,280.16 (రూపాయలు ఇరవై ఐదు లక్షల అరవై రెండు వేల రెండు వందల ఎనభై మరియు పైసలు పదహారు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం పెరిగిన వడ్డీ/లెక్కించని వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ||గు|| అదనము. | 09.12.2025 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. శ్రీ వెంకటేశ్వర బిల్డింగ్ మెటీరియల్ సప్లయర్ (రుణగ్రహీత) సుర్వి శేకర్ ద్వారా ప్రతినిధ్యం వహిస్తున్నారు 2. సుర్వి పద్మ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. సుర్వి శేకర్ (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005015358 | రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా ఎస్ఆర్ఓ-పెద్దఅంబర్‌పేట్ క్రింద, రంగారెడ్డి జిల్లా, అంజాపూర్ గ్రామపంచాయతీ క్రింద, అబ్దుల్లాపూర్‌మెంట్ రెవెన్యూ మం||, అంజాపూర్ గ్రా|| వద్ద 144.57 చ||గ||లు లేదా దానికి సమానమైన 120.87 చ||మీ||ల విస్తీర్ణము, గ్రామకంఠం (పాత గ్రా||)లో ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 660.68 చ||అ||లు గల ఇంటి నెం. 4-73/1 ఉత్తర భాగము (అసెస్‌మెంట్ నెం. 470) యావదాస్తి. **సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం):** ఉత్తరం: శ్రీ కావలి మల్లయ్య కు చెందిన ఇల్లు, దక్షిణం: ఇంటి నెం. 4-73/1 దక్షిణ భాగము, తూర్పు: 20 వెడల్పు ప్యాసేజ్, పడమర: పొరుగువారి భూమి. | 05.09.2025 నాటికి రూ. 20,83,953.80 (రూపాయలు ఇరవై లక్షల ఎనభై మూడు వేల తొమ్మిది వందల యాభై మూడు మరియు పైసలు ఎనభై మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం పెరిగిన వడ్డీ/లెక్కించని వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ||గు|| అదనము. | 09.12.2025 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. శ్రీ సుబ్బారావ్ డైరీ ఫామ్ (రుణగ్రహీత) ఏనుగు సుబ్బారావు ద్వారా ప్రతినిధ్యం వహిస్తున్నారు 2. ఏనుగు సుబ్బారావు (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. ఏనుగు రాఘవమ్మ (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నెం. USFBVJWLOAN000005009940 | బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, పెద్ద గొల్లపాలెం గ్రామపంచాయతీ ఏరియా, గణపవరం గ్రా||, డి.నెం. 315/2లో ఎ. 0.04 1/4 సెంట్లు లేదా 205.7 చ||గ||ల స్థలం, ఆర్‌సిసి భవనము డోర్ నెం. 16-94 మరియు అసెస్‌మెంట్ నెం. 907 గల స్థిరాస్తి యావదాస్తి. **సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం):** తూర్పు: మద్దసాని ధానమ్మ కు చెందిన స్థలం, పడమర: రావూరి నిర్మళ కు చెందిన స్థలం, ఉత్తరం: సర్కార్ రోడ్డు, దక్షిణం: పెద్దిబోయిన శ్రీను కు చెందిన స్థలం. | 05.09.2025 నాటికి రూ. 15,52,290.52 (రూపాయలు పదిహేను లక్షల యాభై రెండు వేల రెండు వందల తొంభై మరియు పైసలు యాభై రెండు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం పెరిగిన వడ్డీ/లెక్కించని వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ||గు|| అదనము. | 09.12.2025 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. సూట్స్ కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత) కంకర సోమశేఖర్ ద్వారా ప్రతినిధ్యం వహిస్తున్నారు 2. కంకర సోమశేఖర రెడ్డి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. ఏనుగు నరేంద్ర రెడ్డి (సహ-రుణగ్రహీత) 4. దొమ్మేటి మంగ శ్రీకావ్య (సహ-రుణగ్రహీత) 5. తులసి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005012631 | **ఆస్తి 1:** గుంటూరు జిల్లా, పెద్దకాకాని మం||, నంబూరు గ్రా|| & జి.పి. వద్ద సర్వే నెం. 180/1 లో 1742.4 చ||గ||ల భూమి విస్తీర్ణము కలిగిన స్థిరాస్తి యావదాస్తి. **సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం):** తూర్పు: వెర్టెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ భూమి, పడమర: రజియా బాదు కొంత భూమి మరియు రోడ్డు, ఉత్తరం: ఇతరుల భూమి, దక్షిణం: వెర్టెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ భూమి, మళ్ళీ దక్షిణం: రోడ్డు, మళ్ళీ పడమర: గుత్తికొండ వేణుగోపాల్ గారి భూమి. **ఆస్తి 2:** గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ డివిజన్, అగతవరప్పాడు గ్రా|| & జి.పి. వద్ద సర్వే నెం. 15 లో 250.25 చ||గ||లు లేదా 209.25 చ||మీ||ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 46 యావదాస్తి. **సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం):** తూర్పు: 40 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 47, స్థలం 58.10 అడుగులు, దక్షిణం: ప్లాట్ నెం. 39, స్థలం 38.10 అడుగులు. | 05.09.2025 నాటికి రూ. 3,11,56,474.82 (రూపాయలు మూడు కోట్ల పదకొండు లక్షల యాభై ఆరు వేల నాలుగు వందల డెబ్బై నాలుగు మరియు పైసలు ఎనభై రెండు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం పెరిగిన వడ్డీ/లెక్కించని వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ||గు|| అదనము. | 08.12.2025 & లాంఛనప్రాయ స్వాధీనత |

తేది: 14.12.2025
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ

సం/- (అధీకృత అధికారి)
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# స్థానిక ఎన్నికల్లో గెలిచిన ప్రజా ప్రతినిధులకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే





**మణుగూరు డిసెంబర్ 13 (నినాదం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజక వర్గం లో ఐదు మండలాల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు మొదట విడతలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులు విజయకేతనం ఎగరవేశారు. గ్రామ పోరులో విజయం సాధించిన సర్పంచులు ఉపసర్పంచులు వార్డు మెంబర్లు శనివారం స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వచ్చిన ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వాగత సుమాంజలి పలికారు. గెలుపొందిన ప్రజా ప్రతినిధులకు బొకేలు పంపిణీ చేసి వారిని అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కృషితో నాస్తి దుర్భిక్షం అనే నినాదం గ్రామ పోరులో బాగా పని చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల వద్ద ఉంటూ ప్రజల సమస్యలు తీరుస్తూ నిత్యం ప్రజల్లో ఉండే వ్యక్తులే ప్రజాప్రతినిధులుగా గెలుపొందుతారని నిజాన్ని నిర్భయంగా అమలు చేయడం జరిగిందని వారిని అభినందించారు. గెలుపొందిన అభ్యర్థులు ప్రతి ఒక్కరూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తూ ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, దేశము అభివృద్ధి చెందాలన్నా, ఒక జిల్లా అభివృద్ధి పథంలో నడవాలన్నా గ్రామాలు ప్రథమంగా అభివృద్ధి చెందితేనే లక్ష్యం నెరవేరుతుందని ఆయన అన్నారు. అభివృద్ధికి మూల స్తంభాలు గ్రామాలేనని గ్రామాల్లో ఉండే ప్రజలే పట్టుకొమ్మలని ఆయన ఈ ఐదు మండలాల ప్రజలను అభినందించారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో నిర్భయంగా ఓటేసిన పురుషులకు మహిళలకు ఆయన అభినందనలు తెలియజేశారు. ప్రజలు ముఖ్యంగా రాష్ట్రంలో జిల్లాలో నియోజకవర్గాల్లో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమాలు పథకాలు వలనే గెలుపు సాధ్యమైనట్లు ఆయన పేర్కొన్నారు. గెలవకు ముందు ప్రజాప్రతినిధులకు ఎటువంటి బాధ్యతలు ఉండవని గెలిచిన తర్వాత అనేక సమస్యలు అనేక బాధ్యతలు తలపై మోసుకొని నడవాల్సిందేనని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క వార్డు మెంబరు సర్పంచులు ఉప సర్పంచులు ప్రజల నిర్ణయం మేరకు ప్రతి సమస్యను గ్రామాల్లో పరిష్కరిస్తూ ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలో ఓటు హక్కు ఉండే విలువ దేనికి ఉండదని నిర్భయంగా ఓటు హక్కును ప్రజలు వినియోగించుకుంటూ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయుష్షు లేని మాటలు పొంతనలేని మాటలతో మాటల గారడితో ప్రసంగించే నాయకులు మాటలు వినకుండా కాంగ్రెస్కు పట్టం కట్టడం ఆయన ప్రజలకు అభినందనలు తెలియజేశారు. గ్రామంలో ప్రథమ పౌరుడు సర్పంచ్ని రెండో పౌరుడు ఉపసర్పంచ్ అని వీరి బాధ్యతలు చాలా కీలకంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.



## పోలింగ్ కేంద్రాలకు చేరిన మెటీరియల్

**ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ**

**పాలేరు డిసెంబర్ 13 ( నినాదం)**
మండలం లో ఆదివారం జరగనున్న పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేశారు.29 గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి ని పోలింగ్ కేంద్రాలకు తరలించారు. మండలం మొత్తం 28 బస్సులలో మెటిరియల్, సిబ్బంది ని తరలించారు, 33 మంది రిటర్నింగ్ అధికారులు, 641 మంది ప్రెసిండింగ్ ఆఫీసర్స్, 8 మంది మైక్రో అబ్జర్వర్స్, 200 మంది పోలీసు సిబ్బంది కేంద్రాలకు చేరుకున్నారు.మెటిరియల్ పంపిణీ వద్ద ఏర్పాట్లు అసంపూర్తిగా ఉన్నాయని ఉద్యోగులు,సిబ్బంది,ఆరోపించారు.కొత్తకొత్తూరు లోని కేంద్రం లో ఎన్నికల ఏర్పాట్లు ను అదనపు కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ పరిశీలించారు.ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత ఎన్నికలకు పటిష్టమైన భద్రత

**ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్13(నినాదం)**



జిల్లాలో రెండవ విడతలో జరగబోయే పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు. మొత్తం 766 పోలింగ్ స్థానాలలోని పోలింగ్ కేంద్రాలలో పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.సుమారుగా 1500 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.1392 పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-878, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-179,అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-285,క్మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు-50 లను గుర్తించినట్లు తెలిపారు.ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు పోలీస్ అధికారులు,సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశాలు జారీ చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు,మద్యం వంటి వాటితో పట్టుబడితే చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.



## జర్నలిస్టుల సంక్షేమానికి అల్లం నారాయణ విశేష కృషి

- **టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్**
- **ఘనంగా అల్లం నారాయణ జన్మదిన వేడుకలు**
- **వృద్ధాశ్రమంలో అన్నదానం పండ్లు పంపిణీ**

**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్13 (నినాదం)**
తెలంగాణ రాష్ట్ర తొలి ప్రెస్ అకాడమీ చైర్మన్, టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్ హెచ్143) రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ జన్మదినం సందర్భంగా శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న శ్రీ జ్యోతి వృద్ధ వికలాంగుల ఆశ్రమంలో టియుడబ్ల్యూజే(టీజేఎఫ్ హెచ్143) యూనియన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడంతో పాటుగా వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ముందుగా అల్లం నారాయణకు యూనియన్ నాయకులు సభ్యులు జర్నలిస్టులు జన్మదిన శుభాకాంక్షలు తెలపడంతో పాటు కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ మాట్లాడుతూ అల్లం నారాయణ ప్రెస్ అకాడమీకి చైర్మన్గా ఉన్న సమయంలో జర్నలిస్టులకు వారి కుటుంబాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. కరోనా కాలంలో వ్యాధి భారిన పడ్డ ప్రతి జర్నలిస్టుకు ఆర్థిక సహాయం అందించిన ఘనత అల్లం నారాయణకే దక్కుతుందన్నారు. అంతేకాకుండా మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు వారి పిల్లల చదువులకు ఆర్థిక సహాయం చేసినట్లుగా చెప్పారు. మీడియా వృత్తిలో ఉన్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో అక్రిడేషన్ కార్డు కూడా జారీ అయిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు అతిపెద్ద మొత్తంలో అక్రిడేషన్లు జారీ చేయించిన ఘనత అల్లం నారాయణదే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కృష్ణ గోవింద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి షఫీ, టెంజు అధ్యక్షులు వట్టి కొండ రవి, జిల్లా సహాయ కార్యదర్శి అచ్చి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి చింతల చిరంజీవి, టెంజు ఉపాధ్యక్షులు పిట్టల రమేష్, జిల్లా కమిటీ రామకృష్ణ, నరేష్,దుర్గ, ప్రవీణ్, ఈశ్వర్, శేఖర్,వీరు నాయక్, రాజ్ కుమార్, రాందాస్, నాగరాజు, బీరా రవి, ఖాజా, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప నామ స్మరణలతో మారుమోగిన ఆరట్టు ఉత్సవం

- **అయ్యప్ప స్వామి ఆలయం నుండి ప్రారంభమై రఘునాథ చెరువు వరకు ఊరేగింపు**
- **స్వాములకు స్వయంగాఆహారం వడ్డించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**




**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 13 (నినాదం) :**
నిజామాబాద్ నగరంలోని అయ్యప్ప స్వాముల బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప పంభా ఆరట్టు మహోత్సవం ఊరేగింపు కార్యక్రమం భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక వాతావరణం మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవ ఊరేగింపు అయ్యప్ప స్వామి ఆలయం నుండి ప్రారంభమై రఘునాథ చెరువు వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో అయ్యప్ప నామస్మరణలతో ఈ కార్యక్రమం శోభాయమానంగా ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ కొబ్బరికాయ కొట్టి రథాన్ని ప్రారంభించి అధికారికంగా ఆరంభించారు. రఘునాథ చెరువు వద్ద అయ్యప్ప స్వామి విగ్రహానికి సంప్రదాయబద్ధంగా అభిషేక పూజలు, స్నాన కార్యక్రమాలు, విశేష పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. అనంతరం అయ్యప్ప బృందం ఆధ్వర్యంలో భక్తుల కోసం బిక్ష (అన్నదానం) కార్యక్రమం ఏర్పాటు చేయగా, పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని స్వామి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. ధర్మం, భక్తి, క్రమశిక్షణను పెంపొందించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యతను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. అలాగే రఘునాథ చెరువులో అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తులకు అభిషేకలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు పూర్తైన అనంతరం అయ్యప్ప స్వామి విగ్రహాన్నీ మళ్లీ ఊరేగింపుగా అయ్యప్ప స్వామి ఆలయానికి తీసుకువెళ్లారు. ఆలయంలో సాయంత్రం అయ్యప్ప స్వామికి సంప్రదాయబద్ధంగా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని , భజనలతో భక్తి పారవశ్యాన్ని చాటారు. కార్యక్రమం శాంతియుతంగా, విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ చైర్మన్ భక్త వత్సలం, అయ్యప్ప స్వాములు మంచాల జ్ఞానేందర్ గుప్తా, గజవాడ ఆగమయ్య, యాంసాని రవీందర్, నేతి శేఖర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల. లక్ష్మి నారాయణ గారు, మాజీ కార్పొరేటర్ ప్రభాకర్ గారు,బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప పీఠానికి అయ్యప్ప విగ్రహం వితరణ

**గుండాల, డిసెంబర్ 13 (నినాదం):**
మండల కేంద్రంలోని ప్రముఖ వ్యాపారవేత్త మానాల నారాయణమూర్తి, శివకుమారి దంపతుల ఆధ్వర్యంలో మానాల భద్రయ్య, శాంతమ్మ జ్ఞాపకార్థంగా శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప పీఠం అయ్యప్ప స్వాములకు శనివారం అయ్యప్ప విగ్రహాన్ని అందించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. అనంతరం అయ్యప్ప దీక్షాపరులు దాతలైన మానాల కుటుంబానికి ఆ అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. అయ్యప్ప స్వామి విగ్రహ దాతలు మానాల నారాయణమూర్తి మాట్లాడుతూ అయ్యప్ప దీక్షాపరులకు ఈ కార్యక్రమం చేపట్టడం మాకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని, కార్తీక మాసం వచ్చిందంటే అయ్యప్ప దీక్షపరులు గ్రామంలో తిరుగుతుంటే సాక్షాత్తు ఆ అయ్యప్ప స్వామే దిగి వచ్చినట్టు అనిపిస్తుందని ఉద్వేగంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి తౌడోజు సురేష్ స్వామి, మానాల కుటుంబ సభ్యులు, అయ్యప్ప దీక్షాపరులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలి

**ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: అడిషనల్ డీసీపీ హెచ్చరిక**





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 13:(నినాదం)**
రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పోలీస్ సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని అడిషనల్ డీసీపీ (లా & ఆర్డర్) ప్రసాద్ రావు అన్నారు.ఎన్నికల విధుల్లో ఎలాంటి అలసత్వం లేదా నిబంధనల ఉల్లంఘన సహించబోమని స్పష్టం చేశారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం రూరల్ మండలంలో ఎన్ని కల సందర్భంగా విధులు నిర్వహి స్తున్న పోలీస్ బందోబస్తు సిబ్బం దికి స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియు తంగా, పారదర్శకంగా నిర్వహిం చడంలో పోలీస్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు.ఎన్నిక ల విధులలో నిర్లక్ష్యం వహించినా ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిం చినా శాఖాపరమైన చర్యలు తప్ప వని హెచ్చరించారు.విధి నిర్వహ ణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందు లు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగ తంగా నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటి స్తూ, క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను బాధ్యతాయు తంగా నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సీఐలు రాజు, తిరుపతి రెడ్డి తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.





## సినిమా పక్కిలో దొంగతనం

- **దోసుకున్న సొత్తును మూటగట్టుకుని**
- **మద్యం సేవించి విశ్రాంతి తీసుకుని జారుకున్న ఘరానా దొంగలు**

**మణుగూరు డిసెంబర్ 13 (నినాదం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో శనివారం సినిమా పక్కిలో చోరీ జరిగిన సంఘటన మణుగూరు పట్టణంలో సంచలనం సృష్టిస్తుంది. సుందరయ్య నగర్ వీధిలో బెంగళూరు బేకరీ యజమాని ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒక ఘరానా దొంగల ముఠా ఇంటిలోకి ప్రవేశించారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇదే అదునుగా భావించి ఇంట్లోకి ప్రవేశించారు. ఇంట్లో బీరువాలను నగదు ఉండే బాక్సులను బద్దలు కొట్టి విలువైన కేజిన్నర్ వెండి, 20000 నగదు, పది పట్టు చీరలు ఓ ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసి ఎత్తుకొని వెళ్ళినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఘరానా దొంగలు ఇంట్లో ఎవరూలేని సందర్భాన్ని వీలు చూసుకుని ఇంట్లో దిండు దుప్పట్లు వేసుకుని ఇంటి యజమాని ఇంట్లో ఉన్న ఖరీదైన మద్యం బాటిలను ఫుల్లుగా సేవించి అక్కడే తెల్లవారుజాము వరకు విశ్రాంతి తీసుకుని తెల్లారి ముందే జారుకున్నారు. దొంగలించిన స్కూటర్ను విజయభాస్కర దుర్గా లాడ్జి పక్కన వదిలేసి పారిపోయారు. సినిమా పక్కిలో జరిగిన ఈ చోరీ కేసులో మణుగూరు పోలీసులు ఛాలెంజిగా తీసుకొని నాలుగు బృందాలుగా ఏర్పడి చోరీకి పాల్పడిన దొంగల కోసం వేట ప్రారంభించినట్లు మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. ఇది కేవలం తెలిసిన వ్యక్తుల పనే అయి ఉండవచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనా పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేసి న్యాయస్థానాలు ముందు నిలబెడతామని పోలీసులు ఛాలెంజ్గా తీసుకున్నట్లు సమాచారం.

## రెండో విడత గ్రామ పంచాయితీ ఎన్నికలకు పోలీసుల భారీ బందోబస్తు

- **158 సర్పంచ్ స్థానాలు, 1081 వార్డు సభ్యుల ఎన్నిక**
- **1120 మంది సిబ్బందితో భారీ బందోబస్తు**
- **పోలీసు కమిషనర్ సాయి చైతన్య వెల్లడి**



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 13 (నినాదం)**
నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ లో 7 మండలాలు, ఆర్మూర్ డివిజన్ లోని 1 మండలంలో ఈ నెల 14న జరిగే రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేందుకుగాను అన్ని రకాల పకడ్బందీగా భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలందరూ ప్రశాంతంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని చట్టాన్ని అతిక్రమించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ముఖ్యంగా గొడవలుసృష్టించి వ్యక్తులు తమ దృష్టి ఉన్నదని తెలిపారు. ప్రజలు పోలీసు శాఖ పట్ల ఎంతోస్నేహ భావంతో నమ్మకంతో ఉంటారు అని, ఎవరికైనా శాంతిభద్రతల సమస్య ఏర్పడితే స్థానికపోలీసులకు లేదా డయల్ 100 కు ఫోన్ చేయాలని కోరారు. ఎన్నికల సందర్భంగాఅన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవ్వరైన శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలుఎల్లప్పుడు పోలీసు వారికి సహకరించగలరు అని తెలియజేశారు. రెండో విడతలో 158 సర్పంచ్ స్థానాలు, 1081 వార్డు సభ్యుల ఎన్నిక సందర్భంగా1120 మంది సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఇద్దరుఅదనపు డీ.సీ.పీలు, 5 ఏ.సీ.పీలు , 16 మంది సర్కిల్ ఇన్స్పెక్టర్ లు/రిజర్వ్ఇన్స్పెక్టర్ , 67 సబ్ ఇన్స్పెక్టర్లు/ ఆర్.ఎస్.ఐ లు , 74 మంది ఏ.ఎస్.ఐ / ఏ.ఆర్.ఎస్.ఐ లు , 136 హెడ్ కానిస్టేబుల్ , 601 కానిస్టేబుల్ / మహిళా కానిస్టేబుల్ , 218 హోంగార్డులు /మహిళా హోంగార్డు నియమించినట్టు తెలిపారు.

## బాలోత్సవ్ వేదికపై సర్వజ్ఞ విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 13: (నినాదం)**



వీడీఓస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠ శాల విద్యార్థులు డిసెంబర్ 10, 11 తేదీల్లో బోడేపూడి విజ్ఞాన కేంద్రం లో నిర్వహించిన ఖమ్మం బాలో త్సవ్ పోటీల్లో పాల్గొని అద్భు తమైన ప్రతిభను ప్రదర్శించారు. వివిధ విభాగాల్లో బహుమతులు సాధించి పాఠశాల కీర్తిని ఇనుమడింపజేశారు.విద్యార్థులు సాధిం చిన విజయాల సందర్భంగా పాఠ శాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ శ్రీ ఆర్.వి. నా గేంద్ర కుమార్ విజేతలకు బహుమ తులు, ప్రశంసా పత్రాలు అందజేశా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, బహుమతులు కేవలం ప తకాలు మాత్రమే కాకుండా విద్యా ర్థుల్లోని ధైర్యం, అంకితభావం, ఆత్మవిశ్వాసానికి ప్రతీకలని తెలిపారు.జష్మిత శ్రీ వాక్పటుత్వంలో, యోగ్నా కూచిపూడి నృత్యంలో, క్రీతికా రెడ్డి వేషధారణలో ప్రతిభ కనబరి చారని అభినందించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ నీలిమ మా ట్లాడుతూ విద్యతో పాటు కళాత్మక నైపుణ్యాల అభివృద్ధి ఎంతో అవస రమని, విద్యార్థులు సాధించిన వి జయాలు 'ఆల్‌రౌండ్ ఎక్సలెన్స్'కు నిదర్శనమని అన్నారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉ పాధ్యాయులు పాల్గొని విజేతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఎపిలో ఉత్తమ పారిశ్రామిక విధానం

### భారత్ మార్కెట్లోకి విదేశీ పెట్టుబడులు
### ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్స్ పోలో
### మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**అమరావతి, డిసెంబర్13(నినాదం):** ఏ రాష్ట్రంలో లేని విధంగా నూతన పారిశ్రామిక విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.భారత్ వైపు ప్రపంచం చూస్తోందన్నారు. భారత్‌లో పెట్టుబడులు ఎలా పెట్టాలని.. భారత్ మార్కెట్‌లో ఎలా అడుగు పెట్టాలనే దానిపై ప్రపంచ దేశాలు చూస్తున్నాయని వెల్లడించారు. ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్స్ పోలో మంత్రి మాట్లాడుతూ.. పాతికేళ్ళ క్రితం చంద్రబాబు ఎలా ఆలోచించారో చూశామని.. ఐటీకి భవిష్యత్తు ఉంటుందని, నాటి యువతను ప్రోత్సహించారని గుర్తుచేశారు. అవసరమైన మౌళిక సదుపాయాలను ఆ నాడు ఏర్పాటు చేశారని తెలిపారు. తాను ఐటీ రంగంలో 16 ఏళ్ళు రాణించానంటే చంద్రబాబు నాయుడు ఆనాడు ఏర్పాటు చేసిన విధానాలే కారణమని చెప్పుకొచ్చారు. ప్రతీ ప్రొడక్ట్ కూడా భారత సమాజంలో విక్రయించే అవకాశం ఉంటుందని.. ప్రపంచంలో వాడే ప్రతీ వస్తువు భారత్‌లో వినియోగిస్తారని తెలిపారు. ఈ మేరకు ఎన్డీఏ ప్రభుత్వం, ప్రధాని పని చేస్తున్నారని అన్నారు. డ్రోన్ టెక్నాలజీ, ఏరో స్పేస్, బయో టెక్నాలజీ ఇలా అనేక రంగాల్లో క్లస్టర్‌లను ఏర్పాటు చేశారని మంత్రి తెలిపారు. చంద్రబాబు నాయుడు పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా పని చేస్తున్నారన్నారు. చిన్న తరహా పరిశ్రమలు అన్నీ ఆ దిశగా అడుగులు వేయాలని.. పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని సూచనలు చేశారు.పెద్ద పరిశ్రమలు వచ్చే దగ్గర చిన్న తరహా పరిశ్రమలకు అవకాశాలు ఉన్నాయని.. వాటిని చిన్న తరహా పరిశ్రమల పారిశ్రామిక వేత్తలు వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తులకు భారత్‌లో మంచి డిమాండ్ ఉందని.. అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా పని చేయాలన్నారు. భారత్‌లో అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ ఎక్కువగా తయారు అవుతాయని.. వీటికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించే దిశగా అడుగులు వేయాలని చెప్పుకొచ్చారు. స్థానిక ఉత్పత్తులను గుర్తించి వాటికి తగ్గట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు వెళ్లి.. ఉన్న సమస్యలు అక్కడ వివరిస్తే.. పారిశ్రామిక భవిష్యత్తుకు కావాల్సిన పరిష్కారాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇటువంటి సిద్ధాంతం ప్రపంచంలో జర్మనీలో ఉందన్నారు. విద్యార్థులను పారిశ్రామిక రంగానికి అనుసంధానం చేసే వ్యవస్థ ఇది అని తెలిపారు. మంత్రి నారా లోకేష్.. ఈ వ్యవస్థను దగ్గర ఉండి మానిటర్ చేస్తూ ఒక ఐఏఎస్ ఆఫీసర్‌ను కేటాయించారని చెప్పారు. వెంచర్ క్యాపిటల్ క్రియేట్ చేసి.. మానిటైజ్ చేసే ఉద్దేశంతో ప్రభుత్వం ఏ విధంగా అడుగులు వేస్తుందో తెలుసుకోవాలని అన్నారు.

ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త విధానాన్ని అందరూ వాడుకోవాలని... యువత తమ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని అన్నారు. మీ ఐడియాకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కార్యరూపం ఇస్తుందన్నారు. రుణ, మార్కెట్, ప్రాజెక్ట్ తయారీ సహా ఇతర సహకారాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. మార్కెట్‌ను ఏ విధంగా పెంచుకోవాలనే దానిపై అందరూ కృషి చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## అంధ క్రికెటర్ దీపిక వినతి

### స్వగ్రామానికి రోడ్డు మంజూరు
### వెంటనే ఆదేశాలు ఇచ్చిన డిప్యూటీ సీఎం



**అమరావతి, డిసెంబర్13 (నినాదం):** అంధ క్రికెటర్ దీపిక కోరిందే తడవు ఆ గ్రామానికి రోడ్డు మంజూరయ్యింది. డిప్యూటి సిఎంను అడిగిందే తడవుగా ఆమన వెంటనే రోడ్డును మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టును డిసెంబర్ 12వ తేదీ ఉదయం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా అమరాపురం మండలంలోని మారుమూల గ్రామం తంబాళహట్టికి చెందిన జట్టు కెప్టెన్ దీపిక తన గ్రామం రోడ్ల పరిస్థితి వివరించి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పవన్ కళ్యాణ్‌కు తెలిపారు. గ్రామానికి రోడ్డు వేయాలని వినతి చేశారు. అయితే, తాను వెంటనే చర్యలు తీసుకుంటానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. దీపిక విజ్ఞప్తిని స్వీకరించిన పవన్ కళ్యాణ్ ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. గ్రామానికి నాణ్యమైన రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయం విజ్ఞప్తి చేయగా.. ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇచ్చేలా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవడంతో దీపికతో పాటు ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో డిసెంబర్ 12వ తేదిన క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించారు. ఒక్కో క్రికెటర్‌కు రూ. 5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. అంతేకాకుండా, ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను కూడా అందించి వారిని ప్రత్యేకంగా సత్కరించారు.

## మాజీ ఎంపీ కుసుమ కృష్ణమూర్తి కన్నుమూత

### గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి



**అమరావతి, డిసెంబర్13(నినాదం):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యుడు కుసుమ కృష్ణమూర్తి (85) కన్నుమూశారు. గుండెపోటు కారణంగా ఢిల్లీలోని ఓ ఆసుపత్రిలో చేరిన ఆయన, చికిత్స పొందుతూ ఇవాళ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. కృష్ణమూర్తి 1940 సెప్టెంబర్ 11న ఉమ్మడి గోదావరి జిల్లా, అయినవిల్లి మండలం విలస గ్రామంలో జన్మించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించిన ఆయన, ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అమలాపురం లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మూడుసార్లు పోటీ చేసి విజయం సాధించారు. 1990లో కేంద్ర పెట్రోలియం, రసాయనాల మంత్రిత్వ శాఖలో సేవలు అందించారు. 1980-82 మధ్య కాలంలో షెడ్యూల్డ్ కులాలు, తెగల సంక్షేమ సంయుక్త కమిటీకి కన్వీనర్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు. 'దళిత వేదం' అనే పుస్తకాన్ని కూడా ఆయన రచించారు. గత కొన్నేళ్లుగా ఆయన క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.

## రోజా తీరుపై టిడిపి నగరి నేతల ఆగ్రహం

**తిరుపతి, డిసెంబర్13(నినాదం):** మాజీ మంత్రి రోజాపై టీడీపీ నగరి నేతలు నిప్పులు చెరిగారు. నగరిలో తాము పెట్టిన భిక్షే రోజా రాజకీయ జీవితమన్నారు. ఇక జీవితంలో రోజా నగరిలో గెలవలేదని స్పష్టం చేశారు. తాము పార్టీ మారడానికి రోజానే కారణమని ఆగ్రహంచెందారు. రోజా ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతోం దంటూ టీడీపీ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం నాడు.. మాజీ శ్రీశైలం బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, వడమాలపేట జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి, విజయపురం ఎంపీపీ లక్ష్మీపతిరాజు, నింద్ర ఎంపీపీ భాస్కర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రోజాపై విమర్శలు గుప్పించారు. నగరిలో తాము పెట్టిన భిక్షే రోజా రాజకీయ జీవితమని మాజీ శ్రీశైలం బోర్డు చైర్మన్ చక్రపాణి రెడ్డి అన్నారు. ఎంపీపీ ఎన్నికలు న్యాయబద్ధంగానే జరిగాయన్నారు. ఓ అబ్బకు పుట్టావా అంటూ రోజా మాట్లాడటం బాధాకరమన్నారు. 'రోజా నువ్వు ఎవరికి పుట్టావో తెలుసుకో.. నువ్వు టెస్ట్ చేసుకో.. నువ్వు ఒక ఆడదానివేనా. నగరి నియోజకవర్గ చరిత్రలో అత్యంత దారుణంగా ఓడిపోయింది నువ్వే' అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇక జీవితంలో రోజా నగరి నియోజకవర్గంలో గెలవదని హెచ్చరించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో తమ సత్తా ఏంటో చూపిస్తామని చక్రపాణి రెడ్డి స్పష్టం చేశారు. రోజా ఎవరేంటో చూడకుండా మాట్లాడుతున్నారని వడమాలపేట జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము పార్టీ మారిన వాళ్లం కాదని.. రోజానే 2004 నగరిలో, 2009లో చంద్రగిరిలో టీడీపీ నుంచి ఓటమి పాలై పార్టీ మారి తమ దయవల్ల నగరి ఎమ్మెల్యేగా గెలిచినట్లు తెలిపారు. పుట్టుక గురించి రోజా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 2014 ముందు రోజా ఆర్థిక పరిస్థితి ఏమిటి..? ఇప్పుడు ఏంటని ప్రశ్నించారు.

### జాతీయ విద్యా విధానం-2020కు
# వ్యతిరేకంగా ఉద్యమం

### ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు ఆదర్శ ఎం సాజి



**తిరుపతి, డిసెంబర్13 (నినాదం):** ఆంధ్ర ప్రదేశ్‌లో జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)-2020కు వ్యతిరేకంగా విద్యార్థి, యువజన సంఘాలతో కలిసి తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు ఆదర్శ ఎం సాజి తెలిపారు. తిరుపతిలో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఈ విధానం ద్వారా దేశంలోని విద్యా వ్యవస్థను 'వ్యాపారీకరణ, కేంద్రీకరణ, మతీకరణ' చేయాలని ప్రయత్నిస్తున్నదన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన ఓ సమావేశంలో మాట్లాడిన విద్యార్థి నేతలు, గత కొన్ని సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా దాదాపు 89 వేల ప్రభుత్వ పాఠశాలలు మూసివేయబడ్డాయని పేర్కొన్నారు. గత నాలుగేళ్లలో 65 లక్షలకు పైగా విద్యార్థులు చదువులు మానేశారని, ఇది ప్రైవేటు విద్యకు ప్రాధాన్యం ఇచ్చి ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్లక్ష్యం చేయడం వల్లే జరిగిందని విమర్శించారు. ఆంధ్రప్ర దేశ్‌లోనే 12 వేలకుపైగా పాఠశాలలు ఒక్క ఉపాధ్యాయుడితోనే నడుస్తున్నాయని, ఒకే ఉపాధ్యాయుడు అన్ని తరగతులు, అన్ని విషయాలు బోధించాల్సి రావడం వల్ల పేద, అణగారిన వర్గాల పిల్లల విద్యా నాణ్యత తీవ్రంగా దెబ్బతింటోందని తెలిపారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను క్రమంగా 'విచ్ఛిన్నం' చేస్తోందని ఆరోపించారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఫీజుల పెంపు, స్కాలర్‌షిప్‌ల కోతలతో విద్యను డబ్బు ఉన్నవారికే పరిమితం చేస్తున్నారన్నారు. దీంతో వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఆర్థిక భారాలు పెరుగుతున్నాయని తెలిపారు. ఇటీవలి కార్మిక చట్టాల మార్పులను కూడా వారు విమర్శించారు. ఇవి కార్మికులు, యువత, విద్యార్థులపై దాడిగా మారాయని, సాధారణ ప్రజల సంక్షేమంపై కేంద్రానికి నిజమైన నిబద్ధత లేదని ఆరోపించారు. పాఠ్యపుస్తకాల్లో మార్పుల పేరుతో చరిత్రను 'వక్రీకరించే' ప్రయత్నాలు జరుగుతున్నాయని సమావేశం తీవ్రంగా ఖండించిందన్నారు. భగత్‌సింగ్, డా. బీఆర్ అంబేడ్కర్ వంటి స్వాతంత్య్ర సమరయోధుల పాఠాలను తొలగించి, వి.డి. సావర్కర్ వంటి వారిని జాతీయ నాయకులుగా ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. అలాగే హిందుత్వ భావజాలం, అశాస్త్రీయ అంశాలను పాఠ్యాంశాల్లోకి తీసుకువచ్చి శాస్త్రీయ దక్పథం, లౌకిక విలువలను దెబ్బతీస్తున్నారన్నారు. ఎన్ఈపీ- 2020ను వారు 'జాతీయ బహిష్కరణ విధానం'గా అభివర్ణిస్తూ, దీనికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా, జాతీయ స్థాయిలో ఉద్యమాలను కొనసాగిస్తామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఈ సమావేశం రాష్ట్రం మొత్తంలోనే కాక దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో పోరాటాలకు నూతన ఉత్సాహాన్ని ఇస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. విద్య హక్కుగా కొనసాగాలే తప్ప ఆదాయంపై ఆధారపడి ఉండే ప్రత్యేక హక్కుగా మారకూడదని వారు స్పష్టం చేశారు. ఇందుకోసం విద్యార్థులు, యువత, మహిళలు, రైతులు, కార్మికులు ఐక్య ఉద్యమానికి రావాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కే ప్రసన్న కుమార్ మాట్లాడుతూ మొదటిరోజు తిరుపతి నగరంలో ఉత్సాహంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 25వ మహాసభలు ప్రారంభం అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో కోటను ప్రభుత్వం తీసుకొస్తున్న మెడికల్ కాలేజీల ప్రైవేటుకరణ కు వ్యతిరేకంగా ఉద్యమించాలని మహాసభ తీర్మానించిందని తెలిపారు. 8000 కోట్ల బకాయిలకు చేరిన ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని కూడా పోరాటం ఉధృతం చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, కార్యదర్శి భగత్ రవి పాల్గొన్నారు.

## కళ్లముందే కన్నకూతురు మృతి

### తను నడుపుతున్న ఆటో కిందపడి దుర్మరణం
### గూగుల్ మ్యాప్ చూసుకుంటూ పోవడంతో ప్రమాదం




**అనకాపల్లి, డిసెంబర్13(నినాదం):** మృత్యువు ఏ రూపంలో వస్తుందో ఎవ్వరికీ తెలీదు. అప్పటి వరకు ఆడుతూ పాడుతూ తమ కళ్లముందే ఉన్న వారు హఠాత్తుగా మృత్యుఒడిలోకి వెళుతుంటారు. అనుకోని ప్రమాదాల బారిన పడి ఎంతోమంది ప్రాణాలు విడుస్తుంటారు. అయితే కళ్లెదుట అయిన వారు ప్రాణాలు విడిస్తే ఆ బాధ వర్ణణాతీతమనే చెప్పాలి. ప్రాణాల కోసం కొట్టమిట్టాడుతున్న ఆత్మీయులను కాపాడుకోలేక వారు నరకయాతన అనుభవిస్తారు. ఇలాంటి ఘటనే అనకాపల్లి జిల్లాలో చోటు చేసుకుంది. తండ్రి కళ్ల ముందరే కుమార్తె ప్రాణాలు విడిచింది. తన ముందే కన్నబిడ్డ అలా చనిపోవడంతో ఆ తండ్రి కుప్పకూలి పోయాడు. అనకాపల్లి జిల్లాలో విషాద ఘటన చోటు చేసుకుంది. సునీత అనే (18) యువతి రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. అది కూడా తండ్రి ఆటో కింద పడి ఆమె ప్రాణాలు కోల్పోయింది. శనివారం ఉదయం టెట్ పరీక్ష కోసం స్వయంగా తండ్రి ఆటోలోనే పరీక్షా కేంద్రానికి బయలుదేరింది సునీత. కుమార్తెను ఎగ్జామ్ సెంటర్‌కు తీసుకెళ్లేందుకు సదరు తండ్రి గూగుల్ మ్యాప్ సహాయం తీసుకున్నాడు. అయితే అదే తన కుమార్తెను దూరం చేస్తుందని అతడు ఊహించలేకపోయాడు. గూగుల్ మ్యాప్ చూసుకుంటూ ఆటో నడుపుతుండగా అనకాపల్లి జిల్లా సుంకరమెట్ట వద్ద ఆటో ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో సునీత అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. పరీక్ష రాసేందుకు వెళ్తున్న కూతురు.. తన ఆటోకింద పడి ప్రాణాలు వివడవడంతో ఆ తండ్రి గుండెలవిసేలా రోదించడం అక్కడి వారిని తీవ్రంగా కలిచివేసింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# విశాఖపట్టణం అభివృద్ధికి పెద్దపీట

### 9 జిల్లాలతో కలిపి ఎకనమిక్ జోన్ ఏర్పాటు
### వచ్చే నెలలో వైజాగ్ బీచ్ ఫెస్టివల్
### మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వెల్లడి



**విశాఖపట్టణం, డిసెంబర్13(నినాదం):** విశాఖపట్నం అంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకమైన అభిమానం ఉందని మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి వెల్లడించారు. అలాగే వచ్చే నెలలో వైజాగ్ బీచ్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఈ ఫెస్టివల్ ద్వారా పర్యాటక రంగానికి ఊపునివ్వడంతో పాటు, విశాఖను అంతర్జాతీయ స్థాయిలో మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఉత్తరాంధ్రను ఆర్థికంగా బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు ముందుకు వెళున్నారని ఆయన అన్నారు. శ్రీకాకుళం నుంచి కోనసీమ జిల్లా వరకు విస్తరించిన తొమ్మిది జిల్లాలను కలుపుకుని విశాఖ ఎకనామిక్ రీజియన్‘ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మంత్రి తెలిపారు. ఈ ఎకనామిక్ రీజియన్ ద్వారా పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు చెప్పారు. నిన్న విశాఖ పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే నిర్వహించి, అభివృద్ధి అవకాశాలపై సమీక్ష చేశారని మంత్రి పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమైన మంత్రులతో కలిసి ప్రత్యేక స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తొమ్మిది జిల్లాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, దశలవారీగా అమలు చేయనున్నట్లు మంత్రి డోల బాల వీరంజనేయ స్వామి స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన అజెండా అని ఆయన పేర్కొన్నారు మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి.

# రెడ్ బుక్ పేరెత్తితేనే వణికిపోతున్నారు


### ఆనాడు సింహాలమన్నారు..
### నేడు గ్రామ సింహాల్లా మారారు
### కొడాలి నానికి మంత్రి సుభాష్ స్ట్రాంగ్ కౌంటర్



**అమరావతి, డిసెంబర్13(నినాదం):** మాజీ మంత్రి కొడాలి నానికి కార్మికశాఖ మంత్రి సుభాష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సంతోషం కోసం కొడాలి నాని నోటికి వచ్చినట్టు బూతులు మాట్లాడారని మండిపడ్డారు. రెడ్ బుక్ పేరెత్తితేనే గజగజ లాడిపోతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. అవాకులు చవాకులు పేలటం ఎందుకు ఇప్పుడు డైపర్లు వేసుకు తిరగడం ఎందుకు అంటూ ఎద్దేవా చేశారు. పులులు, సింహాలు అంటూ ఇప్పుడు గ్రామ సింహాలుగా మారిపోయారంటూ ఎద్దేవా చేశారు. ముందు యోగా, వాకింగ్ చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకో అంటూ కొడాలి నానికి హితవుపలికారు.మెడికల్ కాలేజీల విషయంలో వైసీపీ నేతల సంతకాల సేకరణ ఓ బోగస్ అని అన్నారు. వైసీపీ కార్యకర్తలు సంతకాలు పెట్టి పెట్టి వాళ్ళ చేతులు పడిపోతున్నాయంటూ ఎద్దేవా చేశారు. 151 యొక్క సీట్ల నుంచి 11 సీట్లకు ఎందుకు దిగజారెమో సంతకాల సేకరించాలని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి విషయంలో విశాఖ దూసుకుపోతోందన్నారు. వైసీపీ హయాంలో విశాఖను గంజాయి హబ్‌గా, కబ్జాలకు కేంద్రంగా మార్చారని మండిపడ్డారు. విశాఖ అభివృద్ధిని చూసి వైసీపీ నేతలు ఓర్చుకోలేకపోతున్నారని ÷ర్ అయ్యారు. కక్ష సాధింపు చర్యలలో భాగంగా చంద్రబాబుపై పెట్టిన కేసులు ఒక్కొకటిగా వీగిపోతున్నాయని తెలిపారు. చంద్రబాబుని చూసి నేర్చుకుంటే ఇంకో 25 సంవత్సరాల తర్వాత అయినా అధికారం కోసం పోటీపడే అవకాశం ఉంటుంది అంటూ మంత్రి సుభాష్ పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధిని చూసి వైకాపా నాయకులు ఓర్వలేకపోతున్నారని మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శించారు. జగన్ సంతోషం కోసం మాజీ మంత్రి కొడాలి నాని గతంలో ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని, ఇప్పుడేమో రెడ్ బుక్ పేరెత్తితేనే గజగజలాడిపోతున్నారని ఎద్దేవా చేశారు. మెడికల్ కాలేజీల విషయంలో వైకాపా నేతల సంతకాల సేకరణ ఓ నాటకమని, 151 నుంచి 11 సీట్లకు ఎందుకు దిగజారారో సంతకాలు సేకరిస్తే మంచిదని చురకలంటించారు. వైకాపా హయాంలో విశాఖను గంజాయి హబ్‌గా మార్చేశారని విమర్శించారు.

## అమరావతిలో భూమిలేని నిరుపేదలకు పెన్షన్లు


### 4,929 మంది పింఛన్ల
### పునరుద్ధరణకు త్రిసభ్య కమిటీ నిర్ణయం



**అమరావతి, డిసెంబర్13 (నినాదం):** రాజధాని అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్లు ఇవ్వటానికి సీఆర్‌డీఏ చర్యలు చేపట్టింది. త్రిసభ్య కమిటీ సమావేశంలో 4,929 మంది పింఛన్ల పునరుద్ధరణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిర్ణయం మేరకు అర్హులైన వారికి నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వటానికి సీఆర్డీఏ ఏర్పాట్లు చేస్తోంది. రాజధానికి భూసమీకరణ జరిగిన సమయంలో భూమిలేని పేదలకు ఉపాధికి ఇబ్బంది లేకుండా పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అప్పట్లో 4,929 మంది పేదలు పెన్షన్లు తీసుకునేవారు.వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజధాని పనులు నిలిపివేయటంతో పాటు.. పేదలకు పెన్షన్లు రద్దు చేసింది. ఇప్పుడు వారందరికీ పునరుద్ధరించేందుకు సీఆర్డీఏ దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. గ్రామాల్లోని సీఆర్‌డీఏ కార్యాలయాల్లో పెన్షన్ దరఖాస్తులు ఇవ్వాలని కమిషనర్ కన్నబాబు ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామసభల సమయంలోనూ అర్జీలు సమర్పించవచ్చున్నారు. భూమి లేని పేదలకు న్యాయం చేస్తామని కమిషనర్ కన్నబాబు తెలిపారు.

## అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

### బ్రాహ్మణపల్లె సబ్‌స్టేషన్ ఆధునీకరణ



**రాజంపేట, డిసెంబర్13(నినాదం):** అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తును అందించడమే తమ లక్ష్యమని అన్నమయ్య జిల్లా విద్యుత్తు శాఖ ఎస్.ఇ ఎం.సత్యరాజ్ కుమార్ తెలిపారు. విద్యుత్తు ఈ.ఈ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ రానున్న వేసవి దృష్ట్యా అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు గాను 220 కే.వి బ్రాహ్మణపల్లె సబ్ స్టేషన్ నందు ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రధానంగా ఇక్కడ మూడు ఆధునికీకరణ పనులు చేపట్టడం జరుగుతుందని, 220 కే.వి సింగిల్ జిబ్రా బజ్ ను ట్విన్ మౌజ్ బజ్ గా ఆధునీకరిస్తున్నా మన్నారు. అలాగే సి.కే పల్లి-రేణిగుంట 220 కేవీ వనరును లిలో చేసి రూపాంతరం చేయడం జరుగోతోందని తెలిపారు. అలాగే ఆకేపాడు మరియు వత్తలూరులో 33 కేవీ ఫీడర్లు నూతనంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. తద్వారా రాజంపేట మరియు పరిసర గ్రామాల ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ అందించేందుకు దోహదపడునున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఎస్.ఈ సి. హెచ్ శ్రీరామచంద్రమూర్తి, ఈ.ఈ లు వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, చంద్రశేఖర్, డి.ఈ.ఈ లు అచ్యుత్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, సుబ్బారెడ్డి, గోవింద్, ఏ.ఈ.ఈ లు దినేష్ కుమార్, సురేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బీమా డబ్బుల కోసం హత్యలు

### మొన్న కరీంనగర్.. ఇప్పుడు అనకాపల్లి
### మామను చంపిన అల్లుడి వ్యవహారం గుట్టురట్టు




**అనకాపల్లి, డిసెంబర్13(నినాదం):** ఈ మధ్య బీమా డబ్బుల కోసం సునాయాసంగా హత్యలు చేస్తున్నారు. ఇటీవల ఉమమడి కరీంనగర్ జిల్లాలో సొంత అన్నను చంపి ప్రమాదంగా చిత్రీకరించాడో తమ్ముడు. అయితే బీమా సొమ్ముకోసం చేసిన హత్యగా పోలీసులు తేల్చారు. ఇప్పుడు అలాంటి ఘటనే మరోటి జరిగింది. బీమా డబ్బుల కోసం సొంత మామనే అల్లుడు, మనవడు కలిసి హత్య చేసి, అనంతరం రోడ్డు ప్రమాదంగా దీన్ని చిత్రీకరించాలని చూశారు. అయితే పోలీసులు ఈ కేసును చాకచక్యంగా ఛేదించి హత్య కేసుగా నిర్ధరించారు. దారుణానికి పాల్పడిన నలుగురు నిందితులను అరెస్టు చేశారు. అనకాపల్లి డీఎస్పీ శ్రావణి శనివారం విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. కసింకోట మండలం కొత్తపల్లిలో ఈనెల 9న కుర్రు నారాయణమూర్తి(54) మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. మృతదేహంపై ఉన్న గాయాలు చూసి హత్య చేసినట్లుగా పోలీసులు అనుమానించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నారాయణమూర్తి పేరుమీద ఆరు నెలల క్రితం వివిధ కంపెనీల్లో రూ.1.08 కోట్లకు బీమా పాలసీలు తీసుకున్నట్టు గుర్తించారు. అతను చనిపోతే బీమా సొమ్ము తమకు వస్తుందని భావించిన అల్లుడు సుంకరి అన్నవరం, మనవడు సుంకరి జ్యోతి ప్రసాద్ కలసి నారాయణమూర్తిని ఇనుప రాడ్డుతో తలపై కొట్టి హత్య చేశారు. ఈ కేసుతో ప్రమేయం ఉన్న ఎల్ఐసీ ఏజెంట్ భీముని నానాజీ, హత్యలో పాల్గొన్న అగ్రహారపు తాతాజీలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. హత్య కేసును ఛేదించిన కసింకోట సీఐ స్వామి నాయుడు, ఎస్ఐ మనోజ్ లక్ష్మణరావులను డీఎస్పీ అభినందించారు.

సంపాదకీయం

## భారతీయ ఆత్మను ఆవిష్కరించాలి !

పథకాలు, ఊళ్లు, పట్టణాలు, వీధుల పేర్లు అవసరాన్ని బట్టి మార్చడంలో తప్పులేదు. కొన్ని సందర్భాల్లో అవసరం కూడా. అయితే అవసరంలేని చోట కూడా మార్చడం సరికాదు. ఉపాధిహామీ పథకం పేరు ఇప్పుడు మారింది. దానిని పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చారు. దీనితో ఒరిగేదేమీ లేదు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉండగా దానిని మార్చడంలో ఔచిత్యం కనిపించడం లేదు. దేవ విభజన, స్వాతంత్ర్యానంతరం అనేక పథకాలు, కట్టడాలు, కాలేజీలు, ఎయిర్‌పోర్టులకు రెహూ, ఇందిర, రాజీవ్ పేర్లే ఉన్నాయి. ముందుగా వీటిని మార్చాలి. దేశానికి ఈ ముగ్గురే ముఖ్యం కాదు. స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణత్యాగం చేశారు. వారి పేర్లు ప్రతిబింబించేలా చూడాలి. అలాగే వక్రీకరించిన చరిత్రను సక్రమంగా మార్చుకోవాలి. ఔరంగాబాద్‌ను శంభాజీనగర్‌గా మార్చడంలో ఔచిత్యం ఉంది. దేశానికి అవసరమైన పేర్లు మార్చాలే తప్ప ఇలా మార్చడంలో ఉన్న లాభమేంటో కేంద్రం వివరించాలి. ఇకపోతే ఇటీవల ఢిల్లీలో ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్ పేరును మార్చారు. ఇది కొంతవరకు ఫర్వాలేదు. ప్రధాని నివాసం కర్తవ్య పథ్ అన్నది నేటివిటీకి తగ్గట్లుగా ఉంటుంది. వలసవాద మనస్తత్వం నుంచి మనం విముక్తి పొందాల్సిందే. ఇందులో ఎలాంటి అనుమానం అవసరం లేదు. 'వలసవాద మనస్తత్వం' నుండి విముక్తి పొందే చర్యల్లో భాగంగా మొఘల్స్ నుంచి బ్రిటిషర్ల వరకు మన ఉనికిని దెబ్బతీసేలా అనేక పథకాలు, పేర్లు పెట్టారు. చరిత్రను మార్చారు. వాటిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చరిత్రను మార్చకుండా మన తరానికి, భావి తరానికి భారత ఔన్నత్యాన్ని తెలియచేయలేము. తెలంగాణలో కూడా కొన్ని పేర్లు మార్చుకున్నాం. తెలంగాణకు అనుగుణంగా మార్చుకున్నాం. ఎనిమిది శతాబ్దాల ఇస్లామిక్ పాలన చిహ్నాలను, పేర్లను, చారిత్రక కట్టడాలను మార్చడం ద్వారా భారతదేశ ప్రాచీన సాంస్కృతిక గుర్తింపును పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్న తీరు స్వాగతించాల్సిందే. కుహనా లౌకిక వాదులు చరిత్రకు వక్రభాష్యాలు చెబుతున్నారు. చరిత్రను మసకబార్చే ప్రయత్నాలు సాగాయి. వలసవాద పాలకులను ఘనంగా కీర్తిస్తూ సాగరు. చరిత్ర అంతా వారిచుట్టే సాగేలా చేశారు. మొఘల్స్, బ్రిటిషర్లు తప్ప మన చరిత్ర అంటూ లేకుండా చేసారు. ఇదంతా ఓ పథకం ప్రకారం సాగింది. ఇలాంటి వారి చరిత్రను మార్చాలి. దేశ సంస్కృతిని దెబ్బతీసిన దుర్మార్గుల చరిత్రలను ముందు మార్చాలి. భారతదేశ అసలు చరిత్రను ఆవిష్కరించుకోవాలి. ఇకపోతే 2016లో ప్రధానమంత్రి అధికారిక నివాసం పేరును 'లోక్ కళ్యాణ్ మార్గ్'గా మార్చారు. అదేవిధంగా, రాజ్‌పథ్ పేరును 'కర్తవ్య పథ్'గా మార్చారు. తాజాగా రాష్ట్ర గవర్నర్ల అధికారిక నివాసాలైన రాజ్ భవన్‌ల పేరును 'లోక్ భవన్'గా మార్చారు. అన్ని రాష్ట్రాల్లో పేర్లు మారి పోయాయి. ఇప్పుడు ప్రధాని కార్యాలయానికి 'సేవాతీర్థ్' అని నామకరణం చేశారు. నగరాలు,వీధుల పేర్లు మార్చడంతో పాటు పాఠ్యపుస్తకాలలో చరిత్రను తిరగరాయాలి. శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా మన చిత్రకు ముందు ప్రాధాన్యం ఇవ్వాలి. మన చరిత్రను మకిలి చేసిన చరిత్ర పాఠ్యాలను తొలగించాలి. రాజ్‌భవన్ అంటే.. గవర్నర్ నివాసం అనుకుంటున్నారు కానీ, దాని వెనుక వలసవాద బానిసత్వం వుందని ఇప్పటి తరానికి అసలే తెలియదు. ఈ అర్థం ప్రజాస్వామ్యంలో ఎవరూ పాటించరు. కానీ, గవర్నర్‌లు గీత దాటి పోతున్నారు. రాజ్యాంగాన్ని ధిక్కరిస్తున్నారు. రాజకీయాలు చేస్తున్నారు. గవర్నర్ పేరు మీద ప్రభుత్వం నడిచినా, ఆయనకు ఎలాంటి అధికారాలు వుండవని రాజ్యాంగం స్పష్టం చేస్తున్నది. కానీ గవర్నర్ల వ్యవస్థనే తొలగిస్తే అందరూ హర్షిస్తారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కంటిలో నలుసుగా, కేంద్రానికి తాబేదార్లుగా మారుతున్నారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో గవర్నర్లు వ్యవహరించే తీరే దీనికి తాజా ఉదాహరణ. వీరి రాజకీయాలన్నీ రాజ్‌భవన్ వేదికగానే నడుస్తున్నాయి. గవర్నర్ల వ్యవస్థను మారిస్తే మంచిది. దేశ రాజ్యాంగం, సమాఖ్య వ్యవస్థను, సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘంతో సహా అన్ని రాజ్యాంగ వ్యవస్థలను మరింతగా బలోపేతం చేయాల్సి ఉంది. ఒకేదేశం ఒకే ప్రజ, ఒకే చట్టంతోనే ఇది సాధ్యం అవుతుంది. రాజ్‌భవన్ అయినా, లోక్‌భవన్ అయినా గవర్నర్ల పాత్రలో మార్పేమీ వుండదు. సేవాతీర్థం, లోక్ కళ్యాణ్ మార్గ్, కర్తవ్యపథ్, లోక్‌భవన్ వంటి పేర్లు నేటివిటీకి తగినట్లుగా ఉన్నా..ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు గోచరించదు. రైతుకి మద్దతు ధరలు కల్పించడం కార్మికుడికి భరోసా ఇవ్వడం యువతకు ఉద్యోగం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా గుర్తించి అందుకు అనుగుణంగా తీసుకునే చర్యలు మాత్రం ప్రభావితం చూపుతాయి. ముందుగా మన భారత చరిత్రను ప్రముఖంగా ప్రజలకు తెలియచేయాలి. వలసవాద ప్రచారాలను తిప్పికొట్టాలి. మన దేశీయ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి. విదేశీ విద్యా ప్రభావాన్ని తగ్గించాలి. మన సంస్కృతానికి ప్రాధాన్యం ఇవ్వాలి. దేశంలో ప్రతి ఒక్కరూ తలెత్తుకుని తిరిగేలా చేయగలగాలి. కులమతాలు, ప్రాంతీయ భేదాలు, మతభేదాలు లేని సమగ్ర భారత్ నిర్మాణం కోసం కృషి జరగాలి. మతప్రాతిపదికన దేశాన్ని విభజించిన తరవాత కూడా ఇంకా మైనార్టీలు అంటూ దువ్వే ప్రయత్నాలు సరికాదు. హిందువులను అణచివేసిన దురగాతాల నుంచి బయటపడాలి. ప్రజలంతా సమానమన్న భావనను వ్యాప్తి చేయాలి. అందుకు అవసరమైన పాలనా సంస్కరణలు రావాలి. అప్పుడు ఎన్నిపేర్లు మార్చినా అభ్యంతరం ఉండదు. అయితే వలసవాదానికి ప్రతీకగా ఉన్న అనేక పేర్లను మార్చాల్సిందే. ఇందులో అభ్యంతరం కూడా ఉండరాదు. అది ప్రజలకు తక్షణ ఉపయోగమా కాదా అన్నదే ముఖ్యం. అందుకే చరిత్రతో సహా భారత్ ఆవిష్కరణ జరగాలి.

# ఓడిన అభ్యర్థుల ఆందోళన

**లక్షలు ఖర్చు చేసినా ఓట్లేయలేదని నిలదీత**

**తమ డబ్బులు వాపస్ ఇవ్వాలంటూ ఒత్తిడి**



నల్లగొండ,డిసెంబర్13(నినాదం): తెలంగాణలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. రెండోవిడత ఆదివారం జరుగుతున్నాయి. తొలివిడతో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. ఈ ఎన్నికల కోసం బరిలోకి దిగిన అభ్యర్థులు ఎంతో ఖర్చు పెట్టారు. తమను గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ఓటర్లను కోరారు. అంతేకాకుండా ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు భారీగా డబ్బులు ఖర్చుపెట్టారు. అయితే ఈనెల 11న మొదటి విడత ఎన్నికలు జరుగగా... అదే రోజు ఫలితాలు వచ్చేశాయి. ఎన్నికల్లో గెలుపొందినవారి ఆశతో.. పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు పెట్టినప్పటికీ కొందరు అభ్యర్థులు మాత్రం ఎన్నికల్లో ఓటమిని చవిచూశారు. దీంతో ఓటమిపాలైన అభ్యర్థులు కన్నీరు పెట్టుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. చివరకు ఎన్నికల్లో ఖర్చు పెట్టిన డబ్బులను తమకు తిరిగి ఇచ్చేయాలంటూ ప్రాధేయపడుతున్నారు. నల్గొండ జిల్లాలో ఓ సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల్లో ఓడిపోయాడు. దేవుడి ఫోటో ఇంటింటికీ తిరుగుతూ తన డబ్బులు ఇవ్వాలని కోరుతున్నారు. జిల్లాలోని నార్కట్ పల్లి మండలం బెరవాణి గ్రామంలో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి ఇంటింటికీ తిరుగుతూ.. ఎన్నికల్లో ఓడిపోయానని ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని గ్రామస్తులను కోరుతున్నాడు. అయితే ప్రజలు మాత్రం అతడికే ఓటు వేసినట్లు చెబుతున్నారు. దీంతో ఓట్లు వేశామని చెబుతున్న ఓటర్లను దేవుడిపై ప్రమాణం చేయించుకుంటున్నాడు సదరు సర్పంచ్ అభ్యర్థి. అందరూ తనకే ఓట్లు వేస్తే ఎలా ఓడిపోయానంటూ ఓటర్లను నిలదీస్తూ కన్నీరు పెట్టుకుంటున్నాడు. ఈ ఎన్నికల కోసం రూ. 10 లక్షలకు పైగా ఖర్చు చేశానని బాధితుడు వాపోతున్నాడు. మరికొన్ని గ్రామాల్లో కూడా ఓడిపోయిన అభ్యర్థులు ఇలానే తమ డబ్బులు తమకు ఇవ్వాలని ఓటర్లను కోరుతున్నట్లు తెలుస్తోంది. డబ్బులు ఇవ్వకపోతే చచ్చిపోతామంటూ ఓడిపోయిన అభ్యర్థులు బెదిరిస్తున్నట్లు సమాచారం. ఇలా మెదక్, వరంగల్ జిల్లాల్లో కూడా కొందరు అభ్యర్థులు రోడ్డెక్కి పద్దారు. డబ్బులు తీసుకుని తమకు ఓటేయలేదని వాపోతున్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత పూర్తయింది. రెండో విడతలో ప్రచారం పూర్తి కావడంతో నేడు ఓటింగ్ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా రెండు, మూడో విడతల్లో కొన్ని పంచాయతీలు ఏకగ్రీవాలయ్యాయి. పోటీ ఉన్న చోట సర్పంచ్, వార్డు అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అంతులేని హామీలతో పాటు, సాయంత్రం మందు, విందులతో పాటు, మహిళలకు చీర, సారెలను అందజేస్తున్నారు. అంతేకాక ఓటుకు, రూ.2 వేలు ఇస్తామని హామీ ఇస్తుండటంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఇప్పటికే పలు కోళ్లను పూర్తికాకపోవటంతో అందరూ ఎన్నికలపై దృష్టి పెట్టారు. గ్రామాల్లో ఎన్నికల సంబరాలు కనిపిస్తున్నాయి. మరో పక్క పోటీలో ఉన్న గ్రామాల్లో కొందరు యువత విజయంపై బెట్టింగ్‌లు వేస్తున్నారు. ఏకగ్రీవం అయిన పంచాయతీల్లో ఎన్నికల వాతావరణం కనిపించటం లేదు. దీంతో ఆయా గ్రామాల్లోని ఓటర్లలో నిరుత్సాహం కనిపిస్తోంది. మందు, విందు, డబ్బులు అందలేదని ఓటర్లలో ఆనందం కానరావడంలేదు. ఓడిన వారు ఏడిస్తే, గెలిచిన వారు ఇంటికి వచ్చి ఏడ్పిన మాదిరి తమ పరిస్థితి ఉందని ఏకగ్రీవాలైన సర్పంచ్ ఎన్నికైన అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏకగ్రీవం చేస్తాం గ్రామాభివృద్ధికి కొంత మొత్తం ఇవ్వాలని పెద్ద మనుషులు సూచించటంతో తాము అనుకున్న ప్రకారం నగదు ఇచ్చామని, ఎన్నికయ్యాక ఓటర్లు నగదు, మందు, విందులు చేయాలని అంటుండటంతో ఏంచేయాలో దిక్కుతోచని స్థితి ఉందంటున్నారు.

## చంద్రబాబు తదితరులకు భారీ ఊరట

**ఫైబర్ నెట్ కేసు కొట్టివేసిన ఏసిబి కోర్టు**



అమరావతి,డిసెంబర్13(నినాదం): వైసీపీ అధికారంలో ఉండగా ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో అవినీతి జరిగిందంటూ అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడుపై నమోదు చేసిన సీఐడీ కేసును విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో అధికారులతోపాటు మిగిలిన వారందరికి క్లీన్‌చిట్ ఇచ్చింది. 2014-19 నడుమ ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో నిబంధనలను ఉల్లంఘించి వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు టెండర్లను కట్టబెట్టారని, దానివల్ల కార్పొరేషన్‌కు రూ.114 కోట్ల వరకు ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిందని అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి ఫిర్యాదుతో సీఐడీ కేసు నమోదు చేసింది. నాటి ఫైబర్‌నెట్ కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి హరికృష్ణ, ఎండీ కె.సాంబశివరావు, టెరాసాఫ్ట్ డైరెక్టర్ తుమ్మల గోపాలకృష్ణ, చంద్రబాబు (ఏ-25), ముంబయి, ఢిల్లీకి చెందిన సాఫ్ట్‌వేర్ కంపెనీలు, వాటి ఉన్నతాధికారులను నిందితుల జాబితాలో చేర్చారు. మొత్తం 99 మందిని సాక్షులుగా పేర్కొన్నారు. కేసులో దర్యాప్తు పూర్తయినట్లు కోర్టులో సీఐడీ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టుకు నివేదిక ఇచ్చారు. అయితే ఖజానాకు ఎలాంటి నష్టమూ వాటిల్లలేదని.. కేసును ఉపసంహరించుకుంటున్నట్లు అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి గత నెల 24న కోర్టులో అఫిడవిట్ దాఖలుచేశారు. ఇందుకు అభ్యంతరం లేదని ప్రస్తుత ఎండీ గీతాంజలి శర్మ కూడా అఫిడవిట్ ఇచ్చారు. కోర్టు తీర్పు వెలువడుతుందనే సమయానికి ఆ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, వైసీపీ నేత గౌతంరెడ్డి రంగప్రవేశం చేశారు. తీర్పు ఇచ్చే ముందు తన వాదనలు వినాలని ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనికి విచారణార్హత లేదంటూ న్యాయాధికారి పి.భాస్కరరావు పిటిషన్‌ను గురువారం కొట్టేశారు. ఆ క్రమంలోనే ఫైబర్ నెట్ కేసును కూడా కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు. రాజకీయ కుట్రతోనే.. ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబుపై దర్యాప్తు చేపట్టిన సీఐడీ అభియోగాలు నిరూపించలేకపోయింది. అక్రమాలు జరిగినట్లు ఎలాంటి సాక్ష్యం చూపలేకపోయింది. ఆయనపై అవినీతి ముద్ర వేసి గత ఎన్నికల్లో లబ్ధి పొందాలన్న రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని తేలిపోయింది. దీంతో సాక్ష్యాధారాలు లేక కేసును కొట్టివేసింది.

## ఎపికి పెట్టుబడులపై వైసిపి ఫేక్ ప్రచారం



విశాఖపట్నం, డిసెంబరు 13 (నినాదం): ఏపీకి వచ్చే పెట్టు బడులపై వైసీపీ నాయకులు ఫేక్ ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో ప్రొయాక్టివ్‌గా ఉందని వ్యాఖ్యానించారు. ఏపీ స్వర్ణాంధ్ర వైపు వెళ్తోందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో పల్లా శ్రీనివాసరావు పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు పల్లా శ్రీనివాసరావు. ఎకనామిక్ రీజన్ డెవలప్‌మెంట్ సమావేశంలో 2032 టార్గెటెను పెట్టుకున్నామని వివరించారు. 38 వేల స్క్వేర్ కిలోమీటర్లు అభివృద్ధి చేయాలని తాము అనుకుంటున్నామని తెలిపారు. కేంద్ర సహకారంతో తాము ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు పల్లా శ్రీనివాసరావు. స్టీల్ ప్లాంట్‌పై పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ప్లాంట్‌లో జరుగుతున్న ఘటనలపై విచారణ జరుగుతోందని తెలిపారు. కొంతమంది వారి మనుగడ కోసం ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారే మోనని అనుమానంగా ఉందని చెప్పుకొచ్చారు. ఈ ఘటనలపై విచారణ చేయాలని కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అధికా రులను కోరారని అన్నారు. కార్మికుల పక్షానా యాజమాన్యం బాధ్యతగా ఉండి స్టీల్ ప్లాంట్‌ని ముందుకు తీసుకువెళ్లాలని పల్లా శ్రీనివాసరావు కోరారు.


## ట్రంప్ దూకుడుపై చట్టసభల్లో ఆందోళన

**భారత్‌పై 50శాతం సుంకాలపై ఆగ్రహం**

వాషింగ్టన్,డిసెంబర్13(నినాదం): అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడుకు బ్రేక్ వేసేందుకు చట్టసభ ప్రతినిధులు ప్రయత్నిస్తున్నారు. ఇండియాపై అదనంగా 50 సుంకాలను విధిస్తూ ఇటీవల ట్రంప్ ఆదేశాలను జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ ఎత్తుగడను హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు చెందిన ముగ్గురు ప్రతినిధులు వ్యతిరేకించారు. ట్రంప్ నిర్ణయానికి వ్యతిరేకంగా వాళ్లు తీర్మానం చేశారు. ఇండియాపై అదనపు సుంకాన్ని విధించడం అక్రమం అని పేర్కొన్నారు. అమెరికా వర్కర్లు, వినియోగదారులు, ద్వైపాక్షిక సంబంధాలకు ఇది హానికరమైందని ఆ ముగ్గురు చట్టసభ ప్రతినిధులు ఆరోపించారు. డిబోరా రాస్, మార్క్ వీసే, రాజా కృష్ణమూర్తి ఈ తీర్మానం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ తన అత్యవసర అధికారాలను వినియోగించి భారత్‌తో పాటు బ్రెజిల్ దేశాలపై విధించిన అదనపు సుంకాలను ఎత్తివేయాలని చట్టసభ ప్రతినిధులు తమ తీర్మానంలో కోరారు. భారత్‌పై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారని, దాన్ని ఎత్తివేయాలని కోరుతూ చట్టసభప్రతినిధులు తమ తీర్మానంలో డిమాండ్ చేశారు. సాంస్కృతిక పరంగా, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా భారత ముఖ్యమైన భాగస్వామి అని, అక్రమంగా టారీఫ్‌లు విధించడం అంటే నార్త్ టెక్సాస్ ప్రజలపై భారం మోపడమే అని కాంగ్రెస్ నేత మార్క్ వీసే అన్నారు. టారిఫ్‌ల వల్ల సరఫరా క్రమం దెబ్బతింటుందని,అమెరికా వర్కర్లకు హాని కలుగుతుందని, వినియోగదారుల ఖర్చులు పెరుగుతాయని ప్రతినిధి కృష్ణమూర్తి తెలిపారు.

# యాచక రహిత దేశంగా భారత్ ?

**(ప్రభుత్వం యాచక రహిత భారత్‌కై కృషి చేయాలి)**
**యాచక వృతినివారణ మార్గాలు**



సమాజంలో"ఆడుక్కోవడం"(యాచక వృత్తి) సంప్రదాయమైంది. నాటి రాజుల కాలం నుండి నేటి ప్రజాస్వామ్య వ్యవస్థ వరకు కొనసాగుతూనే వుంది. ఆనాడు ధర్మం కోసం ప్రజా రక్షణ కోసం ఉండేది కానీ నేడు యాచక వ ృత్తివిధానాలు మారాయి. నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నాయకులు ఎన్నికల వేళ డబ్బుల కొరకు" నోట్ దేవో వోట్ దేవో" నినాధంతో యాచక వ ృత్తి కొత్త రూపురేఖలు మార్చుకుంది. 1956 లోహైదరాబాద్ నగరం ఎ.పి. రాజధానిగా ఏర్పాటైన రోజుల్లోయాచక వ ృత్తి ప్రభుత్వం ద ృష్టికి వచ్చింది. యాచకరహిత నగరంగా ఏర్పడటానికి ప్రభుత్వం యాచకవ ృత్తి(బిక్షాటన)పై ఆధారపడి జీవిస్తున్న వారి పై సర్వే చేసింది. 1956 లో ప్రభుత్వం హైదరాబాద్ ' సికింద్రాబాద్ జంట నగరాలలోయాచక వ ృత్తిపై ఆధార పడిన వారి సాంఘిక 'సామాజిక ఆర్థిక 'ఆరోగ్య స్థితిగతులపై ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ సంస్థ చేత సర్వే చేయించింది. పెరిగిన(యాచకుల) బిక్ష గాళ్ళ సంఖ్య" 1956 లో బిక్షాటన వ ృత్తిలో.వున్న వారి సంఖ్య 5000 మంది వుండగా 2016 నాటికి 25000 కు పెరిగింది. గత 60ఏళ్లహైదరాబాద్ %+నవీజ% పరిధిలో యాచకుల సంఖ్య లో పెరుగుదల400 శాతంవుంటేఇదే సమయంలో హైదరాబాద్ జనాభా వ ృదిరేటు 500 శాతం నమోదైంది. దాదాపు హైదరాబాద్లో పెరిగిన జనాభాతో సమానంగా బిక్షగాళ్ల ( యాచకుల) సంఖ్య పెరిగింది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఎకనామిక్స్ సంస్థ చేసిన సర్వేలో పలు ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. వ్యక్తులు బిక్షాటనను వ ృత్తిగా ఎంపిక చేసుకోవడానికి గల కారణాలలో అంగవైకల్యం ' వ ృద్ధాప్యం' పేదరికం నిరుద్యోగం బతుకు తెరువు కోసం గ్రామాల నుండి వలస.వచ్చిన వారు గ్రామాలలో వడ్డీ వ్యాపారుల ఆర్థిక ఒత్తిడి అప్పుల భాధలు తట్టుకోలేనీ వారు హైదరాబద్ వచ్చి బిక్షాటన.వ ృత్తిని జీవనోపాధిగా ఎంచుకున్నారని ఐ'ఐ'ఇ తమ అధ్యయనంలో వెల్లడించింది. 2008 లో హైదరాబాద్ కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ వెలేౌరే స్వచ్ఛంధ సంస్థ జరిపిన సర్వే ప్రకారం హైదరాబాద్లో యాచకవ ృత్తిపైఆదారఫడినవారు 10466వరకు ఉన్నారని వారి వార్షికాదాయం రూ" 15 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేసింది. వీరి ఆదాయ%శీ%లో ఎక్కువ భాగం ఆహారం ' నివాసం' తాగుడు 'డ్రగ్స్' సినిమా మొన్నగువాటి మీద ఖర్చు చేస్తున్నారని సంస్థ జరిపిన సర్వేలోతేలింది. యాచకవ ృత్తిలో(బిక్షాటనవ ృత్తి) వున్న82 శాతం సమాజంలోని ఎ స్సి 'ఎస్ 'ఎస్ టి 'బి :సి వర్గాలకు చెందిన వారేనని స్వచ్ఛంధ సంస్థ జరిపిన సర్వేలో తేలింది. వాస్తవంగా యాచక వ ృత్తి లోవున్న వారు2 శాతం మాత్రమే మిగతా వారు ఇతర వృత్తులు చేసుకునే శక్తి వుండి కూడా బద్దకించో 'మాఫియాగా మారో ఈ వ ృత్తిపై స్థిరపడ్డారనిసర్వేలో తేలింది. దేశం గణనీయమైన అభివ ృద్ధి జరిగిన యాచకవ ృత్తి ఒక సామాజిక సమస్యగా నిలిచింది .

**.సామాజిక వేత్తలు ఆందోళన**

దేశంలో బిక్షాటన పేరు మీదపలు అక్రమ కార్యకలాపాలు చోటుచేసుకుం టున్నాయి. కొందరు అక్రమార్కులు బిక్షాటన చేస్తున్న పిల్లలకు మత్తుమందు ఇచ్చి అక్రమ రవాణా చేస్తున్నారని వారిపై నిషేధిత ఔషధాలు ప్రయోగిస్తున్నారని "సామాజిక వేత్తలుఆందోళన' 'వ్యక్తంచేస్తున్నారు. దేశంలో ఉపాధి అవకాశం లేనివారు పొట్టకూటి కోసం బిక్షాటన చేస్తున్నారు. వర్ధమాన పేద దేశాలతో పాటు అభివ ృద్ధి చెందిన దేశాల్లో కూడ యాచకుల సమస్య ఉంది . లిబిక్షాటన నేరం న్యాయస్థానాలులిభిన్న సంస్కృతులు' ఆచారాలు' జీవన విధానాలు 'తీవ్ర జీవవైవిధ్య ఉండే భారత్ లాంటి దేశంలో యాచ కులపై కఠిన చర్యలు తీసుకోవడం కుదరని పని అయితే శారీరకంగా ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు లేని వారు బిక్షాటన చేయడాన్ని నేరంగా పరిగణించాలనీ భారత న్యాయ స్థానాలు పలు మార్లు స్పష్టం చేశాయి. చట్టం యాచకులు1959లో బాంబే బిక్షాటన నిషేదితచట్టం అమలుకు నోచుకోలేదు దేశవ్యాప్తంగా ఉన్న దేవాలయాలు 'మసీదులు' చర్చిల వద్ద భిక్షగాల్లు ఎక్కువ సంఖ్యలో ప్రత్యక్ష మౌతున్నరు. యాచకులు సెన్సెస్ దేశములో2011 జనాభా లెక్కల ప్రకారం 4 లక్షల మంది కి పైగా యాచకులు ఉన్నారు .వీరిలో పురుషులు 2.21లక్షలు మహిళలు1.91 లక్షలు వున్న రని తేలింది..వెస్ట్ బెంగాల్ లో 81 వేల మంది బిక్షాటనలో ప్రథమ స్థానంలో ఉన్నారు. ఉత్తర ప్రదేశ్ 'బీహార్ మధ్యప్రదేశ్ 'రాజస్థాన్ తర్వాత స్థానాల్లో ఉన్నాయి. బిక్షాటన ముసుగులో అసాంఘిక కార్యకలాపాలకుపాల్పడుతున్నారు. పసి పిల్లలను ఎత్తుకవెల్లి వారిని వికలాంగులను చేసి దేవాలయాలు మసీదులు చర్చిల వద్ద ప్రధాన కూడళ్లలో బిక్షాటన చేయిస్తున్న సంఘటనలు పోలీసుల ద ృష్టికి వచ్చునాయి .ట్రాఫిక్ జంక్షన్లలో యాచకులద్వారా ఆక్సిడెంట్లు జరిగిన కేసులు కూడా నమోదైనాయి. పట్టణాలలో గంజాయి వర్తకులుబిక్షగాల్లను ఉపయోగించి వారితో గంజాయిని మార్కెట్లో యదేచ్ఛగావిక్రయిస్తున్నారు. డ్రగ్స్ 'మాదకద్ర వ్యాల అమ్మకందార్లు బిక్షగాల్ల సురక్షణ కవచంగా వాడుకొనివ్యాపారము చేస్తున్నారు. అలాంటి వారిని కట్టడిచెయ్యాలని సుప్రీంకోర్టు ప్రభుత్వానికి సూచించింది. బిక్షాటనలో.వున్నవారి సంఖ్యపైసర్వే చేయ్యాలని. వారి పునరా వాసానికి తీసుకునే చర్యల మీద అధ్యయనం చెయ్యాలనిప్రభుత్వానికి నిర్దేశించింది. దేశములో వున్న పురపాలకసంఘాలు బిక్షటనలో వున్నవారికి నివాసం ': ఆహారం :ప్రాణరక్షణ మందులు ఉచితంగా అందించాలని అందుకు అవసరమయ్యే చర్యలుచేపట్టాలని సూచించింది.

స్మైల్" పథకం గౌరవప్రదమైన జీవితం బిక్షగాల్ల పునరావాసం సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం "స్మైల్" పేరిట పథకాన్ని ప్రవేశపెట్టింది రాబోయే ఐదేళ్లలో20 వేల మంది బిక్షగాళ్ళ ను బిక్షాటన వ ృత్తి నుండి విముక్తి కలిగించి గౌరవ ప్రదమైన జీవితాన్ని గడిపే విధంగా జీవనోపాధి అందించాలని నిర్ణయించ నైనది. "స్మైల్ 'పథకంలో "హిజ్రాలను" చేర్చారు. "హిజ్రాల పట్ల" సమాజములో వున్న చిన్న చూపు పోగొట్టి వారికి జీవనోపాధి గౌరవ ప్రథమైన జీవితానికి బరోసా' భద్రత కల్పించాలని నిర్ణయించనైనధి. ,"యాచక వ ృత్తి "నిషేధిత చట్టాలు అమలు చెయ్యాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలేదే ఐనప్పటికీ కొన్నిప్రభుత్వాలుచట్టాల. అమలులో ఉదాసీనత 'నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నాయి. యాచకుల పునరావాసం' సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగించక పోవడం లేదా వేరే కార్యక్రమాల కొరకు నిధులనుమళ్లిస్తున్నాయి. కర్ణాటక రాష్ట్రప్రభుత్వం. బెంగుళూర్ లో బిక్షగాల్లు ఎక్కువ వున్న 70ప్రాంతాల నుగుర్తించింది. బిక్షాటనచేస్తున్న 101 మంది పిల్లలను సంరక్షణ కేంద్రాలకు తరలించింది. బెంగుళూరులో 720 మంది బిక్షాటనలోవున్నట్లు లీగల్ సర్వీసెస్ అథారిటీ గుర్తించింది. బిక్షాటన చేస్తున్న పిల్లల రక్షణ కొరకు1098 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసింది. బీహారులోకూడా బిక్షాటనవ ృత్తి నిర్మూలన చర్యలు చేపడుతున్నారు. అమెరికా మాజీ అధ్యక్షులు ట్రంప్ అతని కూతురు ఇవాంఖ ఢిల్లీ కి వచ్చిన సందర్భంగా " భారత్ ను యాచక రహిత దేశంగా " చెయ్యాలన్న ప్రతిపాదన వచ్చింది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం" పైలెట్ ప్రాజెక్టుగా" రూ" 100 కోట్లతో హైదరాబాద్ ను ఎంపిక చేసింది. ఈనిధులను సద్వినియోగం చేసుకుంటే యాచకులను బిక్షాటన నుండి తప్పించవచ్చు .యాచక వ ృత్తి( బిక్షాటన వ ృత్తి) నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలు 1)పేదరిక నిర్మూలన లి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనా పథకాలను అమలుచేసి హరిజన' గిరిజన 'బిసి :మహిళా మైనార్టీ వర్గాల సంక్షేమానికి యువత సాధికారిత సాధనకు పాటుపడాలి

2)ఉపాధి కల్పనలిమహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం యాచకులు వర్తింప చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించి పేదరకికంనుండి విముక్తి కలిపించాలి. 3)స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు నెలకొల్పాలిలిపట్టణాలలో మెట్రోనగరాలలో యాచక వ ృత్తి లో వున్న వారిని గుర్తించి వారి కిఉపాధి 'ఉద్యోగ అవకాశాలు కల్పనకు దోహదపడే"స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలలో" శిక్షణ ఇవ్వాలి. యాచక వ ృత్తి లో వున్న పెద్దలు పనుల్లో ఉండేట్లు యాచక వ ృత్తి లో వున్న బాలలు బడుల్లో ఉండేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

4)ప్రభుత్వంయాచక వ ృత్తిలో వున్న వారికి ఉచిత విద్య 'ఉచిత వైద్యం అందించాలి. యాచక వ ృత్తి లో వున్న బాలలకువిద్యా హక్కుచట్టం వర్తింప చెయ్యాలి. ఇంటర్మీడియేట్ వరకు ఉచిత విద్య' వ ృత్తి విద్య అందించాలి. వారిసామాజిక' ఆర్థిక సాంస్కృతిక 'వికాసానికి దోహద పడే వ ృత్తి విధ్యా కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలి.

,5)సామాజికభద్రత .సంక్షేమం
ప్రభుత్వం 'అధికారులు మున్సిపాలిటీల పరిధిలో నగరాలలో 'మెట్రో నగరాల్లో పోలీస్ అధికారులు యాచకులు ఎక్కువగా కేంద్రీక ృతమైన ప్రదేశాలను గుర్తించి యాచక వ ృత్తి నిషేధ చట్టాల అమలువారి పునరావాసం కోసం "నొడాల్అధికారిని" నియమించి యాచకులు బెడదను అరికట్టాలి.

6)యాచకుల కొరకు షెల్టర్లు నెలకొల్పాలి. బస్టాండులో రైల్వేస్టేషన్ ప్లాట్ ఫామ్ లో నివసిస్తున్న యాచక కుటుంబాలను షెల్టర్లలో కి తరలించాలి. షెడ్స్ ల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి. యచకుల కు గుర్తింపు కార్డులు రేషన్ కార్డులు ఇవ్వాలి. 7) పోలీస్. శాఖ సాంఘిక సంక్షేమ. శాఖరెవెన్యూ శాఖ సమన్వయంతొ యాచకులకు భద్రత బరోసా సంక్షేమ. చర్యలు చేపట్టాలి. 8)ఉచిత రేషన్ ఉచిత వైద్యంమురికి వాడల్లో నివసించే యాచకుల కొరకు ప్రభుత్వం ఉచిత నివాసం ఉచిత వైద్య సౌకర్యం ఉచిత రేషన్ సౌకర్యం కల్పించి వారికి నెలకు సరిపోయేసరుకులు ఆహార వస్తువులు బియ్యం పప్పు ధాన్యాలు సప్లై చెయ్యాలి. 9)యాచక మాఫియాను అరికట్టాలి పట్టణాలలో 'మహానగరాల్లో ' మెట్రో సిటీల్లో పాతుకుపోయిన యాచక మాఫియాచేసే అక్రమాలను అరికట్టడానికి చట్టబద్ధమైన చర్యలు చేపట్టాలి. ప్రభుత్వం పోలీస్ శాఖ పబ్లిక్ పార్కుల్లో ప్రార్థన స్థలాల్లో బస్ స్టేషన్ రైల్వే స్టేషన్లో బిక్షాటన ను నిషేధిస్తూ పెద్ద బోర్డు ఫ్లెక్సీలు పెట్టి ప్రచారం చెయ్యాలి. కరా?టక ప్రభుత్వం తరహాలో యాచకులు వివరాలు పిల్లలచేత యాచకవ ృత్తి చేపిస్తున్న సంఘటనల సమాచారాన్ని ఇవ్వడానికి పోలీస్ శాఖ "టోల్ ఫ్రీ నంభర్" పబ్లిక్ ప్రదేశాల్లోరాసి పెట్టాలి. బలవంతంగా బిక్షాటన లోకి దించిన వారి మీద యాచక వ ృత్తి నిషేధ చట్టం ప్రకారం 3 ఏళ్ళు జైలుశిక్ష వున్నట్లు మీడియా' ఎలక్ట్రానిక్ 'మీడియాలో ప్రచారం చెయ్యాలి.

10) ధనికులు "ట్రస్ లను" ఏర్పాటు చేసి యాచకులకు ఉచిత ఆహారం వస్త్రాలు అందించాలి.

11)న్యాయ సేవా సాధికారిత సంస్థ ద్వారా బిక్షాటన వ ృత్తి నిషేధ చట్టం మానవహక్కులపై ఉచిత న్యాయ సహాయం అవగాహన :చైతన్య సదస్సులు నిర్వహించాలి.

12)యాచకులకు ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి.

పరిస్థితుల ప్రభావం.తో మానసికంగా కుంగి పోయో బలవంతంగానో ఈ వ ృత్తి లోకి వస్తున్నారు. అందుకు వారికి సరైన మార్గం చూపించాల్సిన భాధ్యత ప్రభుత్వాలపై ఉంది.

14)ప్రభుత్వం వ్యక్తులుయాచక వ ృత్తి లోకి పోకుండా కౌన్సిలింగ్ కేంద్రాల్లో సైక్యాట్రిస్ట్ ద్వారా సైకలాజికల్ కౌన్సెలింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలి .15) ప్రభుత్వం యాచకలకు'ఉపాధి 'పునరావాసం సంక్షేమాభివ ృధి వ్యూహాన్ని అమలు చేసి యాచక రహిత భారత్ కై ఉపక్రమించాలి. ప్రభుత్వం స్వచ్ఛంధ సంస్థలు పౌర సమాజం పౌరులందరికీ గౌరవ ప్రదమైన జీవితం గడిపే వాతావరణాన్ని స ృష్టించాలి.



**-నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు**
**తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**9440245771 హైదరాబాద్**

# జాతీయ పెన్షనర్స్ డే...
## పెన్షనర్ల వేదన



**"17 డిసెంబర్- జాతీయ పెన్షనర్స్ డే"**

ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య అనుసంధాన కర్తలుగా మూడు నాలుగు దశాబ్దాల పాటు అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులు, ఉపాధ్యా యులు పదవీ విరమణ అనంతరం పొందే పెన్షన్ అనేది దానం కాదుచట్టబద్ధ హక్కు. వారి చెమట, శ్రమ, అనుభవం దేశ నిర్మాణానికి పునాది. ఇలాంటి వ ృద్ధ ఉద్యోగుల కోసం ప్రతి సంవత్సరం డిసెంబర్ 17న జాతీయ పెన్షనర్స్ డే జరుపుకుంటారు. ఇది కేవలం ఒక ఉత్సవం కాదువారికి గౌరవం, కృతజ్ఞత చాటి చెప్పే రోజు. ఈ సందేశాన్ని గుర్తు చేసుకుంటున్న వేళ, తెలంగాణలో పెన్షనర్లు ఎదుర్కొంటున్న పరిస్థితులు మాత్రం హ ృదయ విదారకంగా ఉన్నాయి. చెల్లించాల్సిన బకాయిలు 'శూన్యం' ఆవేదనల నిట్టూర్పులే 'పెన్షన్' అ నట్టు ఉంది. 2024 మార్చి నుంచి ఇప్పటివరకు సుమారు 16 వేల మంది ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు చట్టబద్ధంగా ఇవ్వాల్సిన రిటైర్మెంట్ బకాయిలు.. లిగ్రాట్యుటీ, కమ్యూటేషన్, లిజీపీఎఫ్, లిటీఎస్ జీఎల్ఐ, లిసరెండర్ లీవ్, లిలీవ్ ఎన్‌కాష్మెంట్. .ఇవన్నీ ఒక్క రూపాయి కూడా విడుదల కాకపోవడం ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. జీవితాంతం క్రమశిక్షణతో సేవ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ రోజునే ఇవ్వాల్సిన మొత్తాన్ని ఎటూ తేల్చకుండా నెలల తరబడి నిలిపి వేయడం అమానవీయం కాదా? చట్ట (న్యాయ)బద్ధంగా బకాయిల కోసం పోరాటం. ఈ మొత్తాలు గ ృహం నిర్మించుకోవడానికి, వైద్య చికిత్సకు, అప్పుల చెల్లింపులకు ఉపయోగప డతాయని ఆశించిన వ ృద్ధులునేడు అప్పుల దెబ్బకు, ఈఎంఐల ఒత్తిడిలో,అనారోగ్యంతో, మానసిక వేదనతోకుమిలి పోతున్నారు. వ ృద్ధాప్యంలో ఇలాంటిఅవమానకర పరిస్థితి ఎవరికి రాకూడదు. ఆవేదనలో ఒత్తిడి గురైన కారణంగా ఇప్పటివరకు సుమారు 28 మంది పెన్షనర్లు మరణించడం ఈ సమస్య యొక్క భయంకర తీవ్రతను చూపుతుంది. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం మరణాల కంటే భయంక రమైన విషయం. ఉద్యోగి సంఘాలు మౌనం వహించడాన్ని.. పెన్షనర్ల జీర్ణించుకోలేక పోతున్నారు. సేవలో ఉన్నప్పుడు ఉద్యోగుల కోసం పోరాడిన సంఘాలు,నేడు అదే పెన్షనర్ల సమస్యలపై నోరు విప్పకపోవడం ఘోర అవమానం. వారి డిమాండ్లు అధికారిక జాబితాల్లో కూడా లేకపోవడం పెన్షనర్లలో తీవ్ర వేదన కలిగిస్తోంది.

**పెన్షనర్ల స్వీయ పోరాటం...రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం...**

ఈ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా 2024 మార్చి తర్వాత పదవీ విరమణ చేసిన వ ృద్ధ పెన్షనర్లు జిల్లాల వారీగా ఐక్యమైలి'రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ (2024-25)'లి రూపంలో రాష్ట్ర స్థాయిలో బకాయిల సాధన సమితిని ఏర్పాటు చేశారు. వైద్య సమస్యలతో, వయస్సుతో బాధపడుతున్నా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎమ్మెల్యేలు, మంత్రులు, సీఎంఓ వరకు వినతిపత్రాలు సమర్పించారు. వాగ్దానాలకే పరి మితమై, అమలు మాత్రం కనిపించకపోవడం నిరాశ కలిగిస్తోంది. ఇందిరాపార్క్‌లో వ ృద్ధుల గళం బిప్రభుత్వానికి వినిపించలేదా?నవంబర్ 17న,ఇందిరా పార్క్ ధర్నాచౌక్‌లో వేలాది పెన్షనర్లు పాల్గొన్న చారిత్రక ధర్నా వ ృద్ధుల బాధను కళ్లకు కట్టింది. ఎంఎల్సీ కోదండరామ్ దీనిని అమానవీయ చర్యగా పేర్కొంటూ ప్రభుత్వం తక్షణమే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అయితే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం పెన్షనర్ల మనోభావాలను మరింత దెబ్బతీసింది. సామాజికవేత్త బక్క జడ్సన్, కాగ్ నివేదికలు మరియు ఇతర ఆధారాలతో రాష్ట్ర ప్రభుత్వం, గవర్నర్, రాష్ట్రపతికి వినతిపత్రాలు ఇచ్చినందుకు అరెస్టు అవడం ఇది సమస్య పరిష్కార ఉద్దేశం కన్నా ఉద్యమాన్ని అణచి వేయాలనే సంకేతం ఇచ్చింది. కొన్ని గంటల తర్వాత విడుదలైనప్పటికీ, ఈ వ్యవహారం పెన్షనర్లలో తీవ్ర అసంత ృప్తి కలిగించింది.

సేవను గౌరవించే రోజు.. డిసెంబర్ 17 నాడు మనం పెన్షనర్లకు కృతజ్ఞత తెలి యజేసే వేళ-తెలంగాణలో వేలాది పెన్షనర్లు తమ హక్కుల కోసం రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఉండటం ఎంత దురద ృష్టకరం.



**-మేకిరి దామోదర్**
**రచయిత, సామాజిక విశ్లేషకులు**
**పెన్షనర్ల సంఘ బాధ్యులు**
**ఫోన్: 9573666650.**

# సాంస్కృతిక వైభవంతో ముగిసిన
# రాధా గోవింద రథయాత్ర



**హరే కృష్ణ మూమెంట్, హైదరాబాద్ రథయాత్రలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న వేలాది మంది భక్తులు**





**నార్సింగి కోకాపేట, హైదరాబాద్, డిసెంబర్ 13 :**
హరేకృష్ణ మూమెంట్, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన భవ్యమైన 4వ వార్షిక శ్రీ రాధా గోవింద రథయాత్ర శనివారం కోకాపేటలో అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరిగింది. ఈ మేరకు వేలాది మంది భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో, సంస్కృతి, సాంప్రదాయాలతో రథయాత్రను మహోత్సవంలా జరుపుకున్నారు. ఈ మేరకు రథంపై సుందరంగా అలంకరించబడిన శ్రీ శ్రీ రాధా గోవిందుల సుందరమైన విగ్రహాలు దివ్య రూపంలో విరాజిల్లగా, భక్తులు అపారమైన ఉత్సాహంతో రథాన్ని ముందుకు లాగారు. రథయాత్ర మార్గంలో భక్తులు సంకీర్తనలు, భజనలతో మార్మోగించారు. ఈ క్రమంలోనే భక్తులకు ప్రసాదం పంపిణీ, ఆధ్యాత్మిక సేవలతో కోకాపేట ప్రాంతం అంతా శోభాయామానంగా మారిపోయింది. శ్రీ క ృష? గోసేవ మండల గోశాలలో ప్రారంభమైన రథయాత్ర, గండిపేట మెయిన్ రోడ్ 'వై' జంక్షన్ నుంచి కోకాపేట 'ఎక్స్' రోడ్, అల్లు స్టూడియోస్, 7 హిల్స్ గేటెడ్ కమ్యూనిటీ, రాజపుష్ప ఆత్రియా, గోల్డెన్ మైల్ రోడ్ మీదుగా హరేక ృష? హెరిటేజ్ టవర్ ప్రాజెక్టు స్థలానికి చేరుకుంది. మార్గమధ్యంలోని నివాసులు రథంపై పూలు చల్లుతూ, ప్రార్థనలు చేస్తూ దర్శనం చేసుకున్నారు. ప్రత్యేక పూజా అర్చనల కోసం ఏర్పాటైన ఆధ్యాత్మిక స్టాళ్ల వద్ద భక్తులు కొబ్బరికాయలు, పూలు, పండ్లు మొదలైన నైవేద్యాలు సమర్పించారు. ప్రకాశవంతమైన దీపాలతో, పూలతో రమణీయంగా అలంకరించబడిన రథం, ఆధునిక భద్రతా సౌకర్యాలైన ు ఎయిర్ బ్రేక్స్, స్టీరింగ్ వ్యవస్థ, కానోపీ అడ్జస్ట్మెంట్ సిస్టమ్ తదితరాలతో సిద్ధం చేయబడింది. సుమారు 500 మందికిపైగా భక్తులు రథాన్ని సమిష్టిగా లాగుతూ భక్తిని, ఐక్యతను ప్రదర్శించారు. వాలంటీర్లు, అనౌన్స్‌మెంట్ టీమ్‌లు, భద్రతా బ ృందాలు సమన్వయంగా సేవలు అందించి దైవ సేవలో తరించారు. కార్యక్రమాల్లో తొలుత ప్రథమ పూజ, ప్రథమ ఆరతిని నిర్వహించి అనంతరం అతిథుల చేతుల మీదుగా ఏర్పాటు చేసిన రథయాత్ర మార్గం పరిశుద్ధ కార్యక్రమం నిర్వహణతో ప్రారంభమయ్యాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా గౌరవనీయులైన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీ నగేశ్ భీమపాక గారు హాజరయ్యారు. శ్రీమాన్ సత్యగౌర చంద్రదాస ప్రభూజీ (ఎంటెక్, ఐఐటీమద్రాస్), అధ్యక్షులు ు హరేక ృష? మూమెంట్, హైదరాబాద్ %ఽ% ప్రాంతీయ అధ్యక్షులు ు అక్షయపాత్ర ఫౌండేషన్ (తెలంగాణ – ఆంధ్రప్రదేశ్) ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. రథయాత్రలో భాగంగా భక్తులు హరిదాసుల భజన కీర్తనలు ఆలపిస్తూ, వేదసాహిత్య పుస్తకాలను పంపిణీ చేశారు. పిల్లల వేషధారణ నాటికలు, బేసిల్ ఉడ్స్ స్కూల్ విద్యార్థుల సాంస్క ృతిక ప్రదర్శనలు, రంగు రంగుల రంగోలీలు, కోలాటం న ృత్యాలతో రథయాత్ర మరింత ఆకర్షణీయంగా మారింది. దాదాపుగా 20,000 మందిక ిపైగా భక్తులకు దొన్న ప్రసాదం పంపిణీ చేయబడింది. సాయంత్రం నిర్వహించిన వైవిధ్యభరితమైన పటాకుల ప్రదర్శన ఆ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక వెలుగులతో నింపింది. హరేక ృష? హెరిటేజ్ టవర్ స్థలంలో కార్యక్రమం ముగింపు సందర్భంగా శ్రీమాన్ సత్య గౌర చంద్ర దాస ప్రభూజీ ప్రవచనం మరియు మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు విందు ప్రసాదం అందించారు. తన ప్రవచనంలో ప్రభూజీ, రథయాత్ర యొక్క చారిత్రక గురించి, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత, శ్రీ చైతన్య మహాప్రభువు సంకీర్తన ఉద్యమం మరియు విశ్వగురు శ్రీల ప్రభుపాదుల ప్రపంచ వ్యాప్త క ృష? భక్తి ప్రచార యజ్ఞంతో అనుసంధానిస్తూ వివరించారు. విశ్వగురు శ్రీల ప్రభుపాదుల బోధనల ప్రకారం "రథయాత్రలో పాల్గొనడం అంటే భగవం తుడైన శ్రీకృష్ణునితో నేరుగా సత్సంగం కావడమే. రథంపై విరాజిల్లుతున్న శ్రీక ృష? డిని దర్శించేవారెవ్వరైనా, రథానికి అంగుళం సేవ చేసినా లేదా కీర్తనలో పాల్గొన్నా, అపారమైన ఆధ్యాత్మిక లాభాన్ని పొందుతారు. దైవంతో భాగస్వామ్యం ప్రతి జీవుడికి విమోచనాన్ని ప్రసాదిస్తుంది. రథయాత్ర అనేది దైవికోత్సవం. ఇందులో భగవంతుడే స్వయంగా బయటకు వచ్చి అందరిని ఆశీర్వదిస్తాడు. మన ఇంట్లోకీ, హ ృదయంలోకీ ప్రవేశించి మన కష్టాలను తొలగించి, మన చైతన్యాన్ని ఉన్నత స్థితికి చేర్చే ఉత్సవమే ఈ రథయాత్ర అని ప్రభూజీ గుర్తు చేశారు". ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన విశిష్ట అతిథులు, భక్తులు, వాలంటీర్లు, పోలీస్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులకు ప్రభూజీ హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలిపారు. రథయాత్ర వంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు సమాజంలో శాంతి, ఐక్యత, ఆధ్యాత్మిక అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని హరేక ృష? మూమెంట్ సంస్థ పునరుద్ఘాటించింది. భక్తుల సౌకర్యార్థం ఉత్తమమైన ఏర్పాట్లు చేయడం ద్వారా రథయాత్రను మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిగా తీర్చిదిద్దడం జరిగింది.
ధన్యవాదములతో,

**-పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్,**
**హరే కృష్ణ హెరిటేజ్ టవర్,**
**హరేకృష్ణ మూమెంట్, హైదరాబాద్**
**ఫోన్: 96400 86664 / 93964 16341.**












## నినాదం మార్కెట్

# బంగారం ధర తగ్గిందా..?

## వెండిపై కూడా భారీ తగ్గింపు!



ప్రపంచ వ్యాప్తంగా బంగారానికి ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి అత్యంత ప్రాముఖ్యత ఇస్తారు మహిళలు. ఒక రోజు తగ్గితే మరో రోజు అంతకు రెట్టింపుగా పెరుగుతుంది. కానీ తగ్గిన సమయంలో మాత్రం స్వల్పంగానే తగ్గుతూ ఉంటుంది. గత రెండు, మూడు రోజులుగా తులం బంగారంపై ఏకంగా రూ.3 వేలకుపైగా పెరిగింది. ఇక వెండికి మాత్రం అంతే లేదు. పరుగులు పెడుతూనే ఉంది. నిన్న ఒక్క రోజు బంగారంపై 870 రూపాయలు పెరిగింది. కానీ ప్రస్తుతం డిసెంబర్ 13న తులం బంగారంపై ఎంత తగ్గిందో తెలుసా? అక్షరాల 270 రూపాయలు. పెరగడం మాత్రం భారీగా పెరుగుతుంది. కానీ తగ్గినప్పుడు స్వల్పంగానే తగ్గుతుంది. ఇదేందిరా సామి పెరిగినప్పుడు భారీగా పెరుగుతూ తగ్గినప్పుడు మాత్రం ఇంత తక్కువ తగ్గుతుందని ఆందోళన చెందుతున్నారు బంగారం ప్రియులు. ప్రతి రోజు ఉదయం పది గంటల సమయంలో బంగారం ధరలు అప్‌డేట్ అవుతుంటాయి. అలాగే ఇప్పుడు కూడా ధరలు అప్‌డేట్ అయ్యాయి. ప్రస్తుతం తగ్గింపు 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,33,910 వద్ద కొనసాగుతోంది. అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,22,750 వద్ద కొనసాగుతోంది. ఇక వెండి విషయానికొస్తే కిలో సిల్వర్‌పై ఏకంగా 6000 రూపాయల వరకు తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.1,98,000 వద్ద ట్రేడవుతోంది. ఇక హైదరాబాద్, చెన్నై, కేరళలో అయితే కిలోపై మరి ఎక్కువగా ఉంది. ఇక్కడ కిలో సిల్వర్ ధర 2,10,000 వద్ద కొనసాగుతోంది. ద్రవ్యోల్బణం, ప్రపంచ నష్టాలను ఎదుర్కోవడానికి పెట్టుబడిదారులు బంగారాన్ని బలమైన ఆస్తిగా భావిస్తున్నారని నిపుణులు అంటున్నారు. ఈ సంవత్సరం కేంద్ర బ్యాంకుల నిరంతర కొనుగోళ్లు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, బలహీనమైన డాలర్ కారణంగా బంగారానికి డిమాండ్ బాగా పెరిగింది.

# ఇంటి వద్దే ఆధార్ సేవలు పొందడం ఎలా?

ఈ రోజుల్లో ఆధార్ అనేది ప్రతి ఒక్కరికి ముఖ్యమైనదిగా మారిపోయింది. ప్రభుత్వ పథకం కావాలన్నా, బ్యాంకు ఖాతా తెరవాలన్నా.. ప్రతీదానికీ ఆధార్ తప్పనిసరి. కానీ, ఇంటి నుంచి కదలలేని వ ృద్ధులు, మంచానికే పరిమితమైన అనారోగ్య బాధితులు, దివ్యాంగుల పరిస్థితేంటి? ఆధార్ కేంద్రాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నవారికి భారత విశిష్ట ప్రాధికార సంస్థ శుభవార్త అందిస్తోంది. హయత్‌నగర్‌కు చెందిన ఓ వ ృద్ధురాలు మంచానికే పరిమితం కాగా, ఆమె వేలిముద్రలను అప్‌డేట్ చేసేందుకు సిబ్బంది నేరుగా ఇంటికే వెళ్లారు. విజయవాడలో మతిస్థిమితం లేని ఓ యువకుడి ఆధార్ అప్‌డేట్ కోసం కూడా, సిబ్బంది ఇంటికే వెళ్లి సేవలు అందించారు. ఈ ఘటనలు, అందిస్తున్న ఈ ప్రత్యేక సేవ ప్రాముఖ్యతను తెలియజేస్తున్నాయి.

**దరఖాస్తు చేసుకోవడం ఎలా?**
ఇలాంటి వారు ఆధార్ సెంటర్‌కు వెళ్లలేని వారు ఇంటి వద్దే ఆధార్ సేవలు పొంద వచ్చు. మరి దరఖాస్తు ఎలా చేసుకోవాలో చూద్దాం.. ముందుగా కుటుంబ సభ్యులు కొన్ని పత్రాలతో ప్రాంతీయ ఆధార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. ఆధార్ సేవలు అవసరమైన వ్యక్తి ప్రస్తుత పరిస్థితి, వయసు, సేవ ప్రాముఖ్యతను వివరిస్తూ ఓ లేఖ రాయాల్సి ఉంటుంది. వ్యక్తి పరిస్థితిని తెలియజేసేలా ఓ ఫోటోను జతచేయాలి. వైద్యులు ఇచ్చిన మెడికల్ సర్టిఫికెట్‌ను జతపరచాలి. వ్యక్తికి సంబంధించిన మరో గుర్తింపు కార్డు జిరాక్స్‌ను కూడా అందించాలి.

# ఎస్‌బీఐ రుణ రేట్లు తగ్గింపు..




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవలి ద్రవ్య విధాన రేటు తగ్గింపు తర్వాత దేశంలోని అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన రుణ, డిపాజిట్ రేట్లను సవరించింది. బ్యాంక్ తన ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ లింక్డ్ రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీని వలన గ ృహ రుణాలు, ఇతర క్రెడిట్‌లు ఇప్పటికే ఉన్న, కొత్త రుణగ్రహీతలకు మరింత సరసమైనవిగా మారాయి.
దాని EBLR ఇప్పుడు 7.90 శాతంగా ఉంటుందని, ఇది గతంలో 8.15 శాతంగా ఉందని తెలిపింది. నిధుల ఆధారిత రుణ రేటు మార్జినల్ కాస్ట్ కూడా అన్ని వర్గాలలో 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఒక సంవత్సరం ఇప్పుడు 8.70 శాతంగా ఉంటుంది. ఇది గతంలో 8.75 శాతంగా ఉంది. ఈ మార్పు గ ృహ రుణాలు, వ్యక్తిగత రుణాలు, రుణాలు, ఇతర రిటైల్ క్రెడిట్ తీసుకునే కస్టమర్లకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తుంది. అన్ని రిటైల్, రుణాలు ఆధారంగా ధర నిర?యిస్తారు. అందుకే ఈ తగ్గింపు రుణగ్రహీతలపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని బ్యాంక్ వివరించింది.

**ఎఫ్‌డీ వడ్డీ రేట్లు:**
రుణ రేట్లను తగ్గించడంతో పాటు తన ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను కూడా సవరించింది. రెండు నుండి మూడు సంవత్సరాల మెచ్యూరిటీలకు టర్మ్ డిపాజిట్ రేట్లను 5 బేసిస్ పాయింట్లు తగ్గించారు. దీనితో రేటు 6.45 శాతం నుండి 6.40 శాతానికి తగ్గింది. ఇతర మెచ్యూరిటీ బకెట్‌లకు రేట్లు మారలేదు. బ్యాంకు "444-రోజుల" పథకం అమ ృత్ వర్షి. దాని వడ్డీ రేటును 15 బేసిస్ పాయింట్లు తగ్గించింది. 6.60 శాతం నుండి 6.45 శాతానికి తగ్గించింది. ఒక సంవత్సరం మెచ్యూరిటీ ప్లాన్‌లపై వడ్డీ రేటు 8.75 శాతం నుండి 8.70 శాతానికి తగ్గింది. కొత్త వడ్డీ రేట్లు డిసెంబర్ 15, 2025 నుండి అమలులోకి వస్తాయని SBI తెలిపింది. ద్రవ్య విధాన కోత తర్వాత వెంటనే కస్టమర్లకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా బ్యాంక్ ఈ చొరవ తీసుకుంది. ఎస్‌బీఐ వంటి ప్రధాన బ్యాంకు ఈ రేటు తగ్గింపు మార్కెట్లో క్రెడిట్ ధరలను నియంత్రించడంలో, రుణదాతలకు వడ్డీ భారాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది గ ృహ రుణాలు, వ్యక్తిగత రుణాలు, %మీావీజు% రుణాలను వినియోగదారులకు మరింత సరసమైనదిగా చేస్తుంది. డిపాజిట్ రేట్లలో స్వల్ప తగ్గింపు పెట్టుబడిదారుల స్థిర డిపాజిట్ ఆదాయంపై స్వల్ప ప్రభావాన్ని చూపుతుంది.

## ఇందులో ఒక్కసారి పెట్టుబడి పెడితే జీవితాంతం

# ప్రతి నెల రూ.12 వేల పెన్షన్!

ప్రతి ఒక్కరూ తమ సంపాదన నుండి కొంత మొత్తాన్ని ఆదా చేసి, తమ డబ్బు సురక్షితంగా ఉండే, మంచి రాబడిని పొందే ప్రదేశంలో పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేసుకుంటారు. తద్వారా వారు పదవీ విరమణ తర్వాత జీవితంలో డబ్బు కొరతను ఎదుర్కోవాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో పోస్టాఫీస్ నిర్వహించే చిన్న పొదుపు పథకాలు ప్రజాదరణ పొందినప్పటికీ దేశంలోని అతిపెద్ద బీమా సంస్థ ఎల్ఐసీ పథకాలకు కూడా డిమాండ్ ఉంది. ఎల్ఐసీకి చెందిన సరళ్ పెన్షన్ ప్లాన్ గురించి మీకు తెలుసా? ఈ స్కీమ్ గురించి మంచి ప్రయోజనాలు ఉన్నాయి. దీనిలో మీరు ఒక్కసారి మాత్రమే పెట్టుబడి పెట్టడం ద్వారా జీవితకాల పెన్షన్ పొందవచ్చు. ఈ పెన్షన్ ప్లాన్ ఒక విధంగా పదవీ విరమణ తర్వాత ఆర్థిక ప్రణాళికకు ఉత్తమంగా సరిపోతుంది.

**భార్యాభర్తలు కలిసి ఈ పథకాన్ని తీసుకోవచ్చు:**
ఒకసారి మీరు పెట్టుబడి పెడితే మీకు వ ృద్ధాప్యంలో ఎటువంటి ఆర్థిక చింతలు ఉండవు. అలాగే మీ జీవితాంతం పెన్షన్ పొందుతారు. ఈ విషయంలో సరళ్ పెన్షన్ పథకం సరైన ఎంపిక. ఈ పథకాన్ని తీసుకోవడానికి వయోపరిమితి 40 సంవత్సరాల నుండి 80 సంవత్సరాల వరకు నిర?యించారు. మీరు ఈ పాలసీని ఒంటరిగా లేదా భార్యాభర్తలుగా కలిసి తీసుకోవచ్చు. పదవీ విరమణ గురించి ఆందోళన చెందుతున్న వారికి, ఇది హామీ ఇచ్చిన పెన్షన్ పథకం. వ ృద్ధాప్య సమయంలో ఆర్థికంగా భరోసా ఇచ్చే ప్లాన్.

**ప్రారంభం నుండి చివరి వరకు ఒకే పెన్షన్:**
ఈ పథకానికి ఒకేసారి పెట్టుబడి అవసరం. తర్వాత మీరు జీవితాంతం క్రమం తప్పకుండా చెల్లింపులు పొందవచ్చు. ఈ పాలసీ ప్రత్యేకంగా పదవీ విరమణ చేసిన వారి కోసం రూపొందించారు. ఎవరైనా ఇటీవల పదవీ విరమణ చేసి, వారి నిధులలో కొంత భాగాన్ని, పదవీ విరమణ సమయంలో పొందిన గ్రాట్యుటీని పెట్టుబడి పెట్టారని అనుకుందాం. వారు ఆ మొత్తంపై పెన్షన్ పొందడం ప్రారంభిస్తారు. వారు పొందే పెన్షన్ మొత్తం వారి జీవితాంతం చెల్లించబడుతూనే ఉంటుంది. సరళ్ పెన్షన్ పథకం పాలసీదారులకు పాలసీని ప్రారంభించిన తేదీ నుండి ఆరు నెలల తర్వాత ఎప్పుడైనా అప్పగించే అవకాశాన్ని కూడా అందిస్తుంది. ఇది మరణ ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. అంటే పాలసీదారు మరణిస్తే పెట్టుబడి మొత్తాన్ని వారి నామినీకి తిరిగి ఇస్తారు. సరళ్ పెన్షన్ పథకం కింద మీరు సంవత్సరానికి కనీసం రూ. 12,000 వార్షిక చెల్లింపును పొందవచ్చు. ఈ పథకానికి గరిష్ట పెట్టుబడి పరిమితి లేదు. అంటే మీరు మీకు కావలసినంత పెట్టుబడి పెట్టవచ్చు. మీరు పెట్టే పెట్టుబడిని బట్టి పెన్షన్ పొందవచ్చు. ఈ పథకం కింద, ఒకసారి ప్రీమియం చెల్లించిన తర్వాత పెన్షన్‌ను వార్షిక, అర్ధ-వార్షిక, త్రైమాసిక లేదా నెలవారీ ప్రాతిపదికన తీసుకోవచ్చు. ఇంకా, ఈ పాలసీని కొనుగోలు చేసిన తర్వాత మీకు రుణ సౌకర్యం కూడా లభిస్తుంది. సరళ్ పెన్షన్ పథకం కింద, పాలసీదారులు ఆరు నెలల తర్వాత కూడా రుణం తీసుకోవచ్చు. ఈ పథకం కింద ఒకేసారి పెట్టుబడి పెట్టడం ద్వారా యాన్యుటీని కొనుగోలు చేయవచ్చు. ఈ పథకంలోని పెన్షన్ ప్రయోజనాలను మనం పరిశీలిస్తే, %బూ×జ% కాలిక్యులేటర్ ప్రకారం, 42 ఏళ్ల వ్యక్తి రూ. 30 లక్షల యాన్యుటీని కొనుగోలు చేస్తే అతనికి ప్రతి నెలా రూ. 12,388 మొత్తం పెన్షన్‌గా లభిస్తుంది.

# పీఎం కిసాన్ డబ్బు రెట్టింపు అవుతుందా?



పార్లమెంట్‌లో క్లారిటీ ఇచ్చిన కేంద్రం!
ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజనకు సంబంధించిన ఒక ప్రధాన ప్రశ్న రైతులలో విస్త ృతంగా చర్చ కొనసాగుతోంది. ఈ పథకం వార్షిక మొత్తాన్ని రూ.6,000 నుండి రూ.12,000 కు పెంచాలని ప్రభుత్వం యోచిస్తోందా? డిసెంబర్ 2024లో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని ద ృష్టిలో ఉంచుకుని రైతులకు ఏటా రూ.12,000 ఇవ్వాలని సిఫార్సు చేసింది. డిసెంబర్ 12, 2025 న, రాజ్యసభ ఎంపీ సమీరుల్ ఇస్లాం ఈ అంశంపై ప్రభుత్వం నుండి ప్రతిస్పందనను కోరారు. ఈ ప్రశ్నపై వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ ప్రభుత్వం అటువంటి ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకోవడం లేదని స్పష్టంగా పేర్కొన్నారు. దీని అర్థం ప్రస్తుతం ప్రధానమంత్రి కిసాన్ మొత్తాన్ని రెట్టింపు చేసే ప్రణాళికలు లేవు. ఇది రైతుల మధ్య చర్చలకు ముగింపు పలికింది.

**రైతు గుర్తింపు కార్డు తప్పనిసరి కాదా?**
ఎంపీ సమీరుల్ ఇస్లాం మరో ముఖ్యమైన ప్రశ్న అడిగారు. ప్రధానమంత్రి కిసాన్ వాయిదాలను స్వీకరించడానికి కిసాన్ ఐడి నమోదు తప్పనిసరి కాదా? దీనికి ప్రతిస్పందనగా సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ మాట్లాడుతూ, కొత్త రిజిస్ట్రేషన్లకు మాత్రమే కిసాన్ ఐడి అవసరమని, అది కూడా రైతు రిజిస్ట్రీని సిద్ధం చేసే పని ఇప్పటికే 14 రాష్ట్రాల్లో ప్రారంభమైందని అన్నారు. ఈ ప్రక్రియ ఇంకా ప్రారంభం కాని రాష్ట్రాల్లో కిసాన్ ఐడి లేకుండా కూడా రైతులు ఈ పథకం నుండి ప్రయోజనం పొందడానికి నమోదు చేసుకోవచ్చు. కిసాన్ ఐడి కోసం ఇంకా నమోదు చేసుకోని రాష్ట్రాల రైతుల డేటాను కూడా మంత్రి అందించారు.
ఈ స్కీమ్‌ను కేంద్రం ఫిబ్రవరి 2019లో ప్రారంభించింది. సాగు భూమి ఉన్న రైతులకు వార్షికంగా రూ.6,000 ఆర్థిక సహాయం అందించడం దీని లక్ష్యం. ఈ మొత్తాన్ని %ఐదు% ద్వారా నేరుగా రైతుల ఆధార్-లింక్డ్ బ్యాంక్ ఖాతాలకు రూ.2,000 చొప్పున మూడు విడతలుగా బదిలీ చేస్తారు. అయితే, ఈ పథకం భూమి యజమానులైన రైతులకు మాత్రమే ప్రయోజనం చేకూరుస్తుంది. కొన్ని ఆర్థికంగా సమర్థులైన వర్గాలకు మినహాయింపు ఉంది.

**ఇప్పటివరకు 21 విడతలు విడుదల:**
ప్రభుత్వం డేటా ప్రకారంజజ ఈ పథకం ప్రారంభమైనప్పటి నుండి 21 విడతలుగా రూ.4.09 లక్షల కోట్లు రైతుల ఖాతాలకు బదిలీ చేసింది కేంద్రం. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రత్యక్ష ప్రయోజన బదిలీ పథకాలలో ఒకటిగా నిలిచింది.

**లబ్ధిదారుల జాబితాను ఎలా తనిఖీ చేయాలి?**
రైతులు అధికారిక కిసాన్ వెబ్‌సైట్, pmkisan.gov.inని సందర్శించడం ద్వారా లబ్ధిదారుల జాబితాలో తమ పేర్లను సులభంగా తనిఖీ చేయవచ్చు. వెబ్‌సైట్‌లోని రైతు కార్నర్ విభాగంలో లబ్ధిదారుల జాబితా ఎంపికను ఎంచుకుని, రాష్ట్రం, జిల్లా, బ్లాక్, గ్రామాన్ని నమోదు చేయడం ద్వారా పూర్తి జాబితా తెలుస్తుంది.

### కుట్టు మిషన్ శిక్షణా కేంద్రంను ప్రారంభించిన
# కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్




**కాప్రా, డిసెంబర్13 (నినాదం) :** మీర్పేట్ – హెచ్ బి కాలనీ డివిజన్ న్యూ నరసింహనగర్ కమ్యూనిటీ హాల్ లో హుజూరాబాద్ సాహితీ స్వఛంద సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ బ్యుటిషియన్ కోర్సుల శిక్షణా కేంద్రంను ప్రారంభించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ మహిళా సాధికారత దృష్ట్యా మహిళల కోసం ఎన్నో అవకాశాలు ఉన్నాయని శ్రద్ధగా శిక్షణ పొంది విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి శిక్షణ ధృవీకరణ పత్రాలతో పాటు మంచి మంచి అవకాశాలు వస్తాయని అన్నారు. స్వఛంద సంస్థలు కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదరికాన్ని పోగొట్టుకోవడానికి, వారి కాళ్ళ మీద వారు నిలబడడానికి గృహిణిలకు ఇలాంటి సదవకాశాలు ఎంతో తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, సాహితీ స్వఛంద సంస్థ ప్రతినిధులు పల్లవి, నిత్యానంద్, మహిళ నాయకులు హసీనా, ఉమ, రమ, సంపూర?, రాణి, మమత, సౌమ్య మరియు నాయకులు సంతోష్, సాయి కుమార్, శేఖర్ గౌడ్, దండెం నరేందర్ స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# మహిళా కార్మికులకు న్యాయబద్ధంగా వేతనాలు పెంచాలి

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, డిసెంబర్ 13 (నినాదం) :** మహిళా కార్మికులకు న్యాయబద్ధంగా వేతనాలు పెంచాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. న్యాయబద్ధంగా వేతనాలు పెంచే వరకు ఉద్యమం కొనసాగుతుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. నాచారం పారిశ్రామి కవాడలోని షాహి ఎక్స్పోర్ట్స్ కంపెనీ వద్ద కార్మికులకు వేతనాలు పెంచాలని, వేధింపులు అరికట్టాలని కోరుతూ జరిగిన ధర్నా లో పాల్గొని కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. కార్మికుల పాలిట గుదిబండగా మారిన జీవో నంబరు 44ను వెంటనే సవరించి వేతనాలు పెంచాలన్నారు. కార్మికులకు వేత నాలు పెంచే విషయం తమ పరిధిలో లేదని, సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి నట్లు కంపెనీ జీఎం మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## ఓడిపోతామనే భయంతో దుష్ప్రచారం : చిట్టి మాధురి



**నినాదం, సిద్దిపేట, కొండపాక :** తాము మద్దతు తెలిపిన సర్పంచ్ అభ్యర్థి చేతిలో ఓడిపోతామనే భయంతో కొంత మంది తన పై వ్యక్తిగతంగా దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని కొండపాక గ్రామ మాజీ సర్పంచ్ చిట్టి మాధురి దేవేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... పదవిలో ఉన్నా లేకున్నా ప్రజా సేవ చేయడంలో ఎల్లప్పుడూ ముందు ఉంటానని, తన సర్పంచ్ పదవి కాలంలో గ్రామాభివృద్ధిలో భాగంగా గ్రామ సభ తీర్మనంతో పాటు గ్రామంలోని అన్ని కులాల పెద్దలు, నాయకుల సహకారంతో శాస్త్రోక్తంగా గ్రామ బొడ్రాయిలను, గ్రామ దేవతలను తీసినట్లు తెలిపారు. కాలం కలిసి రాకపోవడంతో, ఇంటి పెద్దలు మరణించడంతో బొడ్రాయి పున ప్రతిష్ఠ, పునర్నిర్మాణ పనులు ఆగిపోయాయని తెలిపారు. అప్పుడు మండల హోదాలో ఉండి సహకరించిన నాయకులే ఇప్పుడు తమను విమర్శించడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరూ ఎలాంటి అపోహలు సృష్టించినా మరో మూడు నెలల్లో బొడ్రాయి పున ప్రతిష్ఠ కార్యక్రమం తప్పకుండా పూర్తి చేస్తానని తెలిపారు. కొంతమంది లేని పోని అపోహలు సృష్టించి, గ్రామంలోని ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టలని చూస్తున్నారని, అలాంటి వారికి ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# కాలనీ అభివృద్ధి వైపుగా సంక్షేమ సంఘాలు పనిచేయాలి

### బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 13 (నినాదం) :** 132 – జీడిమెట్ల డివిజన్ గంగా ఎనక్లేవ్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాల యం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసిపుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా కాలనీ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీనివాస ప్రధాన కార్యదర్శి హరి కాంత్ లతో పాటు కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని, సంక్షేమ సంఘాల సభ్యులు ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు వారధిగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కిష్టయ్య, రమేష్, డి.బి.వర్మ, సంయుక్త కోశాధికారి రఘురామా రెడ్డి, బాలాజీ, ట్రెసరర్ జీవన్ రెడ్డి, బంగారు రెడ్డి, ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడలతో పాటు చదువులోను రాణించాలి

### కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి




**అల్వాల్, డిసెంబర్13 (నినాదం) :** విద్యార్థులు క్రీడలతోపాటు చదువులోనూ రాణించాలని కార్పొరేటర్ శాంత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగాపురం కాలనీలోని ఫుట్బాల్ గ్రౌండ్లో ఆక్స్ఫర్డ్ ఐఐటి అండ్ మెడికల్ ఫౌండేషన్ స్కూల్స్ అల్వాల్ మరియు సైనిక్ పూరి స్కూల్స్ స్పోర్ట్స్ డే సందర్భంగా పోటీలు నిర్వహించారు ముఖ్య అతిథిగా అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం శారీరక ఆరోగ్యం బలం చదువులో చురుకుదనం క్రమశిక్షణ ఏకాగ్రత కలుగుతాయని అన్నారు. రన్నింగ్ పోటీలో పాల్గొన్న వారికి మెడల్స్ ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో జోసెఫ్ రెడ్డి, చైర్మన్ భాస్కర్ రెడ్డి, ఫ్రాన్సిస్ రెడ్డి, ఆరోగ్య రెడ్డి, స్వాతి ,మాధవి, ముంతాజ్, ఇక్బాల్ విద్యార్థులు పాల్గొన్నారు

## మంగోల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం



**నినాదం, సిద్దిపేట, కుకునూరుపల్లి :** అధికారం కోసం కాకుండా గ్రామానికి సేవ చేయాలనే ఆశయంతో మంగోల్ సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని గ్రామ సర్పంచ్ అభ్యర్థి దమ్మక్క పల్లి కరా?కర్ తెలిపారు. కుకునూరుపల్లి మండలం మంగోల్ గ్రామంలో శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొట్టాల యాదగిరితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు గ్రామాభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. గ్రామ సేవకు ముందుకు వచ్చిన కరా?కర్ ను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అధికారం అనే భావనతో కాకుండా అభివృద్ధి చేసే ఆలోచనతో ముందుకు వెలుతున్నట్లు వివరించారు. మంగోలు గ్రామ ప్రజలు ఉంగురం గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీ తో గెలిపించాలన్నారు.

# కోతుల బెడద నుండి కాలనీలకు విముక్తి కల్పించండి

### పురపాలక సంఘ డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం సమర్పణ





**జవహర్ నగర్, డిసెంబర్13 (నినాదం):** కోతుల బెడద నుండి జవహర్ నగర్ పురపాలక పరిధిలోని కాలనీలకు విముక్తి కల్పించాలంటూ శనివారం జవహర్ నగర్ పురపాల సంఘ డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంతకు పురపాలక సంఘ పరిధిలోని వివిధ కాలనీవాసులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లా డుతూ జవహర్ నగర్ పురపాలక సంఘ పరిధిలో కోతుల బెడద ఎక్కువగా ఉందని రోజు రోజుకు కోతులు కాలనీలోని ఇండ్లలో



చేరి బీభత్సం సృష్టిస్తున్నాయని ముఖ్యంగా దేవేందర్ నగర్ కాలనీ, పి ఎస్ రోడ్, సాయి గణేష్ కాలనీ ,జయ శంకర్ కాలనీ, నందమూరి నగర్ కాలనీ, చెన్నాపురం , న్యూ దేవేం దర్ నగర్, ప్రగతి నగర్, తదితర ప్రాంతాల్లో కోతులు విపరీతంగా సంచరిస్తున్నాయని కోతుల బెడదతో పిల్లలు బయటికి రావాలన్నా భయపడుతున్నారని కాలనీలోని ఇండ్లమీదికి ఎక్కి రేకులు, నీళ్ల ట్యాంకులు ,పైపులు విరగగొడుతున్నాయని ముఖ్యం గా చిన్నపిల్లల వెంబడి పడి భయపెడుతున్నాయని వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన డిప్యూటీ కమిషనర్ కోతుల బెడద లేకుండా నివారణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చార న్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### గ్రామపంచాయతీ ఎన్నికల్లో
# బీఆర్ఎస్ పార్టీ జోరు



**మహేశ్వరం, డిసెంబర్ 13 (నినాదం) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో కందు కూరు, మహేశ్వరంమండలాలలో ప్రతి గ్రామంలో బిఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు మరియు వారి ప్యానల్ (వార్డు సభ్యుల)కు మీ యొక్క అమూల్యమైన ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి గ్రామ ప్రజలకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్స రాలు గడుస్తున్న ఏ ఒక్క పని చేయలేదు అని ఎన్నికల ముందు అనేక హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసింది అని ఈ కాంగ్రెస్ పార్టీ బాండ్ పేపర్ రాసి ఇచ్చి ప్రజలను మోసం చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, డిసెంబర్ 13 (నినాదం) :** అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వెంకటాపురం డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ ఇంద్ర నగర్ కు చెందిన మహమ్మద్ సలీం అనారోగ్యంతో బాధపడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన 1,10,000 మంజూరి పత్రాన్ని లబ్ధిదారునీ కుటుంబానికి సభ్యులకు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్ సురేష్ జనార్ధన్ ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేస్తా... అవకాశం ఇవ్వండి

### మైసిగండి సర్పంచ్ అభ్యర్థి జాటోవత్ ప్రేమ జవహర్ లాల్ నాయక్



**మహేశ్వరం, డిసెంబర్ 13 (నినాదం) :** మైసిగండి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా ఒకసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేస్తానని జాటోవత్ ప్రేమ జవహర్ లాల్ నాయక్ అన్నారు. మైసిగండి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యం లో నిర్వహించిన ప్రచారంలో భాగంగా ప్రజలం దర్భూ, వార్డు సభ్య లతో కలిసి ప్రతీ ఇంటికి వెళ్లి ఓటు ను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బస్సు, రైతు భరోసా, సన్నబియ్యం, రుణ మాఫీ, ఉచిత విద్యుత్ ఇంది రమ్మ ఇళు లాంటి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తుందని అన్నారు. సర్పంచ్ గా నాకు ఒక అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధి చేస్తానని, అలాగే ఊళ్ళో వున్న సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. భారీ మెజారిటీ తో నన్ను గెలిపించాలని కోరారు. గడప గడపకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకొని సమస్యలను పరిష్కరిస్తాని చెబుతూ ప్రజలను ఆకట్టుకుంటూ ఉత్సహంగా ప్రచారం నిర్వహించారు. ఈప్రచారలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు అభిమానులు బంధువులు మిత్రులు స్నేహితులు కార్యకర్తలు వార్డు సభ్యులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దేవేందర్ నగర్‌ను డివిజన్‌గా ఏర్పాటు చెయ్యాలి

### కూన శ్రీశైలం గౌడ్ కు, జోనల్ కమిషనర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 13 (నినాదం) :** జిహెచ్ఎంసి వార్డుల పెంపు, పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఇటీవల హైదరాబాద్ ను అనుకోని ఉన్న మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం చేసుకొని జిహెచ్ఎంసి 150 నుండి 300 వరకు డివిజన్ లుగా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక ప్రాథమిక గెజిట్ ను విడుదల చేసింది. జిహెచ్ఎంసి నూతన డివిజన్ల లో భాగంగా గాజులరామారం డివిజన్ లో మహాదేవపురంను నూతన డివిజన్ గా డివిజన్ నెంబర్ 277 పేరు ప్రకటించారు. ఈ ప్రకటనపై మహాదేవపురం స్థానంలో దేవేందర్ నగర్ ను 277 డివిజన్ గా పేరు మార్చుతూ ప్రకటించాలని కోరుతూ శనివారం దేవేందర్ నగర్ , సమీప బస్తీల, కాలని ప్రజలు , జేఏసీ నాయకులు కలిసి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు, కూకట్పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రాలు అందజేశారు. దేవేంద్ర నగర్ ఎన్నో కాలనీలను అనుసంధానం చేసుకుంటూ ఎక్కువ జనసాంద్రత, కలిగి ఉండటం, కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయం సహితం దేవేంద్ర నగర్ లోనే ఉన్నదన్నారు. సుమారు 30 సంవత్సరాల క్రితమే అప్పటి మంత్రి దేవేంద్ర గౌడ్ మంత్రిగా ఉన్న కాలంలో దేవేందర్ నగర్ ఏర్పాటు చేశారు. దేవేందర్ నగర్ పేరుతో 277డివిజన్ గా మార్చాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ నగర్ జేఏసీ అధ్యక్షులు పీట్ల మల్లేష్, నాయకులు విట్టల్, పూలమ్మ రెడ్డి, చెట్ల వెంకటేష్, ప్రసాద్ రెడ్డి, మహేష్, ఆర్ గణపతి ,సంధ్యరెడ్డి, డాన్ శ్రీను, పేస్టు లక్ష్మయ్య, భాస్కర్, హనుమంత్ నాయక్, జర్నలిస్ట్ పాండు ముదిరాజ్, అంబదాస్, లక్ష్మి, జాంగిర్, రాము, శ్రీకాంత్ రెడ్డి, పీట్ల మధు, శివప్ప, నవీన్, హుస్సేన్, రాజు ,భవాని పలు బస్తీలు, కాలానివాసులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ కార్నివాల్ రన్ ర్యాలీ




**అల్వాల్, డిసెంబర్ 13 (నినాదం) :** అల్వాల్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన "క్రిస్మస్ కార్నివల్ రన్ ర్యాలీ" కార్యక్రమానికి మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ రన్ ర్యాలీ బతుకమ్మ పార్కు నుండి ప్రారంభమై, హై టెన్షన్ రోడ్ హెచ్ఎంఎటి ఆఫీసర్స్ కాలనీ లయోలా కాలేజ్ రోడ్ ఐజి స్టాచ్యూ విబిఆర్ ఫంక్షన్ హాల్ మీదుగా తిరిగి హై టెన్షన్ లైన్ రోడ్ చేరుకొని చివరగా మళ్లీ బతుకమ్మ పార్కు వద్ద ముగిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, యువతలో చైతన్యం కల్పించేలా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. దేవుడు చూపిన మార్గంలో ప్రయాణిస్తూ క్షమించే గుణం, ప్రేమతో ప్రతి ఒక్కరినీ ఆదరించాలనే సందేశాన్ని యువతలో నింపుతూ, ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో మరింతగా కొనసాగించాలని నిర్వాహకులను ప్రోత్సహించారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ శ్రీమతి శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, పవన్, రేవంత్ రెడ్డి, సందీప్, ప్రశాంత్, రాజేందర్ పాల్గొన్నారు. అలాగే అల్వాల్ పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు లెనోడ్ మీఘార్ ,నవీన్ చీటే మృత్యుంజయ, ఆనంద్, నరేష్, సల్మాన్, సోమశేఖర్, ఏలీషా, డేవిడ్ ఫ్రాన్సిస్, సుదర్శన్, ఆనంద్ మైకేల్ తదితర క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అవకాశమిస్తే అభివృద్ధి చేస్తా : మిద్దె శివకుమార్



**నినాదం, సిద్దిపేట, కొండపాక :** గ్రామాల అభివృద్ధి యువత చేతుల్లోనే ఉంటుందని యువకులు రాజకీయాల్లోకి వచ్చినప్పుడే ప్రజల తలరాతలు మారుతాయని దుద్దెడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి మిద్దె శివకుమార్ తెలిపారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ఆయన శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి కుంటుపడిందని, గ్రామంలో మౌలిక సదుపాయాలు కూడా సరిగా లేవని తనను గెలిపిస్తే వాటన్నిటిని పూర్తి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ విద్యార్థుల కోసం ఉపాధ్యాయులతో మాట్లాడి ప్రత్యేక ట్యూషన్ సదుపాయం ఏర్పాటు చేస్తానని, యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా తగు చర్యలు తీసుకుంటానన్నారు. అంతర్గత రోడ్లు, మోరీల నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. యువత కోసం లైబ్రరీని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తానని, ఈ ఒక్కసారి ప్రజలు తనకు అవకాశం ఇచ్చి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. కావున ప్రజలందరూ తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# జవహర్‌నగర్‌ను మూడు డివిజన్లుగా విభజించండి

### ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాసరెడ్డి



**జవహర్ నగర్, డిసెంబర్ 13 ( నినాదం):** జవహర్ నగర్ ను మూడు డివిజన్లుగా విభజించి జవహర్ నగర్ కు న్యాయం చేయాలని జిల్లా ఉద్యమకారుల అధ్యక్షుడు జిట్టా శ్రీనివాస్ రెడ్డి శనివారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి విన్నవించారు. జవహర్ నగర్ లో దాదాపు తొంబై వేయల ఓటర్లు ఉన్నారని దాదాపు జవహర్ నగర్ లో రెండు లక్షల పైచిలుకు జనాభా ఉందని ఇంత పెద్ద జనాభాకు నిలయమైన జవహర్ నగర్ పరిపాలన సౌలభ్యం కొరకు మూడు డివిజన్లుగా విభజించి న్యాయం చేయాలని తద్వారా పాలనలో సమతూకం పాటించినట్లు అవుతుందని మేడ్చల్ జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు జట్టా శ్రీనివాసరెడ్డి విన్నవించారు. అలాగే జవహర్ నగర్ లో ఉన్న చంద్రపురి కాలనీని యధావిధిగా ఉంచి జవహర్ నగర్ పరిధిని పెంచాలని మల్లారెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి వారితో మాట్లాడుతూ డివిజన్ల పెంపునకు ఛాయ శక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోనేరు భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాల అభివృద్ధికై
# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

### కాంగ్రెస్ పార్టీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



**మహేశ్వరం, డిసెంబర్ 13 (నినాదం) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థు లను భారీ మెజార్టీతో గెలిపిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ పార్టీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని యువతీ యువకులు పెద్దలు మహిళలు ఒకసారి ఆలోచించి రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ చేయలేని అభివృద్ధి పనులు రెండు సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని రాబోయే మూడు సంవత్సరాలకు కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని గ్రామాలు అభివృద్ధి చెందాలన్న నిధులు మంజూరు కావాలన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తేనే అది సాధ్యమవుతుందని అని తెలిపారు. ఉచిత విద్యుత్తు గ్యాస్ సబ్సిడీ సన్న బియ్యం రైతు భరోసా సన్న వడ్లకు బోనస్ తోపాటు మహిళలకు ఉచిత అందిస్తూ ప్రయాణం అందిస్తూ ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆమె తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కావాలంటే గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలవాలని అప్పుడే ప్రభుత్వ మరిన్ని పథకాలు అమలు చేస్తుందని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి కొరకు ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల తీరుస్తున్న సి పి ఎన్ ఆర్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని చిగురింత పారిజాత నర్సింహారెడ్డి తెలిపారు. ఓటు వేసే ముందు ఒక క్షణం ఆలోచించి సరైన నిర?యం తీసుకోవాలని ఆమె కోరారు.

# చందా నాయక్ తండా ప్రభుత్వ పాఠశాల్లో ఫుడ్ పాయిజన్

### 44 మంది విద్యార్థులకు అస్వస్థత



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** తెలంగాణలో ఫుడ్‌పాయిజన్ సంఘటనలు కలకలం రేపుతున్నాయి. మాదాపూర్ డివిజన్ చందునాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించింది. పాఠశాలలో భోజనం చేసిన 44 మంది అస్వస్థతకు గురైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శనివారం భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష? యాదవ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి పాఠశాల ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల పాలిట మృత్యు కూపాలుగా మారుతున్నాయని, అరకొర వసతులు, కలుషిత ఆహారం తిని విద్యార్థులు ప్రాణాల మీదకు వస్తోందని అన్నారు. పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం వలన ఇష్టారాజ్యంగా నాసిరకమైన కలుషితపు ఆహారం తెచ్చి చిన్న చిన్న పిల్లలకు పెడుతుంటే వారు తిని అనారోగ్యానికి గురై రక్తం కక్కుతూ ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిపాలై కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. కనీస బాధ్యతగా తల్లిదండ్రులకు, పై అధికారులకు సమాచారం ఇవ్వకుండా పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సిబ్బందిపై, ఆహారాన్ని సరఫరా చేస్తున్న అక్షయపాత్ర ఫౌండేషన్ పై తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. 64 మంది విద్యార్థినీ, విద్యార్థులు అనారోగ్యానికి గురి కావడం బాధాకరమైన విషయం అని, బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించి, అనారోగ్యానికి గురైన బాలబాలికులకు మెరుగైన చికిత్స అందించాలని మండల విద్యాధికారిని కోరారు. మా నుండి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉంటామని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీను నాయక్, సుమన్ నాయక్, రాము యాదవ్, మల్లేష్, శివ, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంతాన సాఫల్యం.. ఒయాసిస్ జననీ యాత్ర లక్ష్యం



- ఫర్టిలిటీపై అవగాహన
- ఉచిత కన్సల్టేషన్.. ఫర్టిలిటీ పరీక్షలు
- పిల్లలు లేని దంపతులకు ప్రత్యేక చికిత్స మా ప్రత్యేకత
- డాక్టర్ జలగం కావ్య రావు



**జమ్మికుంట, డిసెంబర్ 13 (నినాదం)**

గ్రామీణ ప్రాంతాలలోని కొంతమంది దంపతులు వివాహం జరిగి రెండు లేదా మూడు సంవత్సరాలు దాటినప్పటికీ పిల్లలు లేకుండా అనుభవిస్తున్న మానసిక వేదనకు తెరదించేలా సంతాన సాఫల్యం అందించడమే ఒయాసిస్ జననీ యాత్ర లక్ష్యమని రీజినల్ మెడికల్ హెడ్ ఫర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ కావ్య రావు అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన జననీ యాత్ర ఫర్టిలిటీ శిబిరాన్ని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కనవేన తిరుపతి ప్రారంభించారు. ఫర్టిలిటీ అవగాహనను కుటుంబాలకు దగ్గర చేస్తూ సమాజ స్థాయి ఆరోగ్య చైతన్యాన్ని బలోపితం చేస్తున్న ఒయాసిస్ ఫర్టిలిటీ ప్రయత్నాలను ఆయన అభినందించారు. జీవనశైలిలో వస్తున్న మార్పులు ఆలస్య వివాహాలు శాస్త్రీయ అవగాహన లోపం వంటి కారణాలతో దంపతులను ఫర్టిలిటీ సమస్యలు ఏర్పడి పిల్లలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఓయాసిస్ జననీ యాత్ర బస్సు యాత్ర ద్వారా దంపతులకు ఉచిత పార్టీ కన్సల్టేషన్, ఉచిత ఏ ఎం హెచ్ పరీక్ష, ఉచిత వీర్య పరీక్ష ఉచిత హిమగ్లోబిన్ పరీక్షలు అందజేస్తూ సాక్షాదారిత ఫెర్టిలిటీ సమాచారాన్ని సమాజాల మధ్యకు నేరుగా తీసుకెళుతూ సరైన వైద్య మార్గదర్శకం అందించుతూ దంపతుల భవిష్యత్తుకు సంతాన సాఫల్యం దారి చూపుతుంది. ఈ సందర్భంగా ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ కావ్య రావు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ప్రజలకు ఫర్టిలిటీపై అవగాహన లేకపోవడం వల్ల తమకు పిల్లలు పుట్టరు అనే భావన అలాగే ఉండిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాంటి వారికి ఒయాసిస్ జననీ యాత్ర బస్ సర్వీస్ ద్వారా సేవలను అందించుతూ సరైన మార్గదర్శకం చూపెట్టడం జరుగుతుందని వెల్లడించారు. 2009లో స్థాపించబడిన ఒయాసిస్ ఫర్టిలిటీ దేశవ్యాప్తంగా 34 కేంద్రాలతో రీప్రొడక్టివ్ హెల్త్ కేర్ సంస్థగా నిలుస్తుంది అన్నారు. శాస్త్రీయ నైపుణ్యం నైతిక వైద్య విధానాలు అత్యున్నత ఐవిఎఫ్ లతో ఇప్పటివరకు దాదాపు లక్ష 15 వేల మంది కుటుంబాలకు తల్లిదండ్రులయ్యే ఆనందాన్ని అందించడం జరిగిందన్నారు. డిసెంబర్ మాసంలో పిల్లలు లేని దంపతులు వైద్య పరీక్షల నిమిత్తం తమ వద్దకు వచ్చినట్లయితే తక్కువ వ్యయంకు పరీక్షలు చేసి అవసరమైన మందులు ఇవ్వడం జరుగుతుందని, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండలోని అంబేద్కర్ చౌక వద్ద ఉన్న తమ ఆసుపత్రికి వచ్చినట్లయితే విస్తృత సేవలు అందించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట గైనకాలజిస్ట్ డాక్టర్లు మెడికల్ డైరెక్టర్ అండ్ కో ఫౌండర్ డాక్టర్ దుర్గాజీ రావు, ఒయాసిస్ సీఈవో పుష్కరాజ్ శెనయి, రీజనల్ ఇంచార్జ్ రాకేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## వాసవి క్లబ్ నూతన అధ్యక్షుడిగా గుడివాడ వెంకట సతీష్

**ఏకగ్రీవంగా ఎన్నుకున్న వాసవి క్లబ్ సభ్యులు..**
**క్లబ్ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తా.. సతీష్**

**జమ్మికుంట, డిసెంబర్ 13 (నినాదం)**

జమ్మికుంట వాసవి క్లబ్ నూతన అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన గుడివాడ వెంకట సతీష్ ను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని ఆవోప కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాసవి క్లబ్ సమావేశంలో సతీష్ ను ఎన్నుకున్నట్లు ప్రస్తుత అధ్యక్షుడు అయితు రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 2016 సంవత్సరానికి గాను సతీష్ ను అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందని గతంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అనుభవం కోశాధికారి గా పనిచేసిన అనుభవం వాసవి క్లబ్ సభ్యులతో సత్సంబంధాలు కలిగి ఉన్నందుకు సభ్యుల అభిప్రాయం మేరకు సతీష్ ను ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిని వాసవి క్లబ్ జిల్లా నాయకులు మాజీ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ, నాపై నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించిన వాసవి క్లబ్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని సభ్యుల సహకారంతో భవిష్యత్తులో వాసవి క్లబ్ ద్వారా విశిష్ట సేవలు అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు మాజీ అధ్యక్ష కార్యదర్శులు జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### మేనిఫెస్టో విడుదల చేసిన విలాసాగర్ సర్పంచ్ అభ్యర్థి శ్రీధర్



**జమ్మికుంట, డిసెంబర్ 13 (నినాదం)**

ఒక అవకాశం ఇచ్చి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఇచ్చిన మాట నిలబెట్టు కుంటానని గ్రామ సంక్షేమం కోసం మేనిఫెస్టో విడుదల చేస్తున్నానని విలాసాగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గరిగంటి శ్రీధర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ, విలాసాగర్ గ్రామంలో నెలకొన్న సమస్యలపై స్పందిస్తూ బీసీ బిడ్డగా మీ ముందుకు వస్తున్నానని పార్టీలకు అతీతంగా సేవ చేస్తానని శ్రీధర్ తెలిపారు. ఈటెల రాజేందర్ సహకారంతో నిధులు తీసుకుని వచ్చి గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని తెలిపారు. నన్ను సర్పంచిగా గెలిపించిన వెంటనే, గ్రామంలో ప్రతి పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం చేస్తానని అంతేకాకుండా పేదింటి వారు చనిపోతే దహన సంస్కారాలకు 5000 రూపాయల ఆరిక సాయం చేస్తానని నిరుపేద కుటుంబంలో పుట్టిన ప్రతి ఆడపిల్లకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తానని శ్రీధర్ హామీ ఇచ్చారు. అంతేకాకుండా పీటల రాజేందర్ సహకారంతో ఉచిత అంబులెన్స్ సదుపాయం ఏర్పాటు చేస్తానని ప్రభుత్వ విద్య పట్ల పర్యవేక్షణ చేస్తానని పేదింటి పిల్లల చదువుకు హార్దిక సహాయం అందిస్తూ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని శ్రీధర్ తెలిపారు. విలాసాగర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు కోసం కృషి చేస్తానని శివాలయం నిర్మాణం కోసం తన వంతు సహాయం చేస్తానని అన్నారు. ప్రజలు ఒక్కసారి ఓటు వేసే ముందు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని గ్రామస్తులను వేడుకున్నారు.



## అంబేద్కర్ స్టేడియంలో మెడికవర్ హాస్పిటల్ వారి మెగా ఉచిత వైద్య శిబిరం

**కరీంనగర్, డిసెంబర్ 13(నినాదం)**

వాకర్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 304 కరీంనగర్ వారి ఆధ్వర్యంలో శనివారం రోజున, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టేడియం లో మెడికవర్ హాస్పిటల్ వారు వాకర్స్ కి మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బిఎండి టెస్ట్, ఆర్థోపెడిక్ సర్జన్, కన్సల్టెన్సీ జనరల్ ఫిజీషియన్, ఫిజియోథెరపిస్ట్ పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మెడికవర్ డాక్టర్స్ వాకర్స్ కు ఆరోగ్య సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అన్నమనేని సుధాకర్ రావు, డిస్టిక్ గవర్నర్ ఎలెక్ట్ గుడిపాటి రమణారెడ్డి, క్యాబినెట్ సెక్రటరీ గొట్టుముక్కల రవీందర్, డిస్టిక్ చీఫ్ కోఆర్డినేటర్ బుర్ర జగదీశ్వర్ గౌడ్, వాకర్స్ ప్రతినిధులు చాడ రవీందర్ రెడ్డి, రఘునందన్ రాజ్, తిరుపురం సత్తన్న, కుమార్, గంగ తిరుపతి, రాజేందర్, ఏసి మూర్తి, దాసరి అశోక్, వేల్పుల వెంకటేష్, పిల్లి కిషోర్ గౌడ్, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, బండవరం సుమన్, మల్లారెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సంతోష్, పెద్ద సంఖ్యలో వాకర్ సభ్యులు పాల్గొన్నారు.



## కమర్షియల్ బిల్డింగ్, ఐడిఎస్ పనులు పరిశీలించిన సుడా చైర్మన్

**కరీంనగర్, డిసెంబర్ 13 (నినాదం)**

సుడా కమర్షియల్ బిల్డింగ్, ఐడీఎస్ఎంటి పనులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరిశీలించారు.సంక్రాంతి వరకు ఐడీఎస్ఎంటి పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.సుడా కమర్షియల్ బిల్డింగ్ పనులు ఇంకా వేగవంతం చేసి మార్చి వరకు మొదటి దశ పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో డిఈఈ రాజేంద్ర ప్రసాద్,కాంట్రాక్టర్లు ఉమేందర్ రావు,చిందం శ్రీనివాస్, అజ్మల్ తదితరులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ స్కూల్‌లో ఘనంగా పేరెంట్స్ క్రీడోత్సవ్

**కరీంనగర్, డిసెంబర్ 13 (నినాదం)**

సమాజంలో తల్లిదండ్రుల పాత్ర చాలా అమూల్యమైనదని, వారు చేసే కృషి సమాజాభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో పేరెంట్స్ క్రీడోత్సవ్ పేరుతో నిర్వహించినటువంటి క్రీడల పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తల్లిదండ్రులు కుటుంబాన్ని నిర్మిస్తారని ఆ కుటుంబం ద్వారా పిల్లలకు నైతిక విలువలతో పాటు సమాజంలో వ్యవహరించే విధానాన్ని స్పష్టంగా తెలియజేస్తారని చెప్పారు. ప్రధానంగా నేటి కాలంలో అంతరించి పోతున్నటువంటి గురించి బంధుత్వం గురించి తెలపడేమే కాకుండా బంధాలను ఏ విధంగా పెంపొందించాలి అని మార్గాలను వారు తెలియజేస్తారని చెప్పారు. అంతేకాకుండా పిల్లల్లో నైతిక విలువలను అలవర్చడంతో పాటు వాటిని నిర్వర్తించే విధానాలను సైతం వారికి తెలియపరుస్తారని చెప్పారు. క్రమ శిక్షణతో పాటు ఇతర గుణాలను సమాజంలో నేర్చుకుంటారని అవన్నీ కూడా తల్లిదండ్రుల నుంచి నేర్చుకుంటారని చెప్పారు.నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా విచారకరమని ఈ విధానానికి స్వస్తి పలకాలని తల్లిదండ్రులకు అన్ని వేళల్లో సేవలు చేయడమే కాకుండా అందుబాటులో ఉండి సమాజంలోని అభివృద్ధి కార్యక్రమాలకు చేయూతనివ్వాలని చెప్పారు. తల్లిదండ్రులకు రోజువారి కార్యకలాపాల నుండి ఉపశమనం కల్పించడానికి వారి పిల్లల చదువుతున్నటువంటి పాఠశాలలో విద్యా విధానాలను అమలుపరిచే విధానాన్ని స్పష్టంగా తెలియజేయడానికే పేరెంట్స్ క్రీడోత్సవ్ పేరుతో పలు పోటీలను నిర్వహించడం జరిగిందని చెప్పారు. పాఠశాలలో నిర్వహించినటువంటి ఈ పోటీల ద్వారా విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది వేడుకలలో భాగంగా తల్లిదండ్రులకు ఖో–ఖో, చెస్, క్యారమ్స్, టెన్నికాయిట్, బ్యాడ్మింటన్ తదితరల పోటీలను నిర్వహించారు.అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి వార్షికోత్సవ వేడుకలలో భాగంగా అతిథులు చేతుల మీదుగా ప్రధానం చేయడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

**ధర్మపురి ప్రతినిధి, డిసెంబర్ 13 (నినాదం)**

గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ధర్మపురి మండలం కు చెందిన ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ధర్మపురి మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో నరేష్ తెలిపారు. ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు 14 వ తేదీ ఆదివారము మరియు 15 వ తేదీ సోమవారము రెండు రోజులు ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల లోపు ఈ సౌకర్యంను వినియోగించుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొను ఉద్యోగులు ఎన్నికల విధులకు సంబంధించిన ఆర్డర్ కాపీ తో పాటు ఏదైనా ఫోటో ఐడి కార్డ్ ను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు.

## రజక కుల సర్పంచ్ అభ్యర్థి కొమురయ్యపై దాడిని ఖండించిన జిల్లా రజక సంఘం

**జిల్లా రజక సంఘం అధ్యక్షులు రాచకొండ నరేష్**



**కరీంనగర్, డిసెంబర్ 13(నినాదం)**

కేశపట్నం మండలం. మొలంగురు గ్రామంలో రజక కులానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి దండు కొమురయ్య పై జరిగిన దాడిని జిల్లా రజక సంఘం అధ్యక్షులు రాచకొండ నరేష్ పత్రిక ముఖంగా ప్రస్తావిస్తూ, గ్రామంలో శుక్రవారం రోజు రాత్రి కారప్పొడి కండ్లల్లో వేసి భౌతిక దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ చర్య బడుగు బలహీన వర్గాల పై దాడిగా అభివర్ణించడం జరుగుతుంది. మొలంగూర్ గ్రామ ప్రజలు విజ్ఞతగా ఆలోచించి దండు కొమురయ్య ను, సర్పంచిగా గెలిపించుకొని గ్రామ అభివృద్ధికి నాంది పలకాలని జిల్లా రజక సంఘం తరపున అభ్యర్థిస్తున్నాం.కొమురయ్యపై దాడి చేసిన వ్యక్తులను వెంటనే పట్టుకొని చట్టపరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని జిల్లా రజక సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్, జిల్లా నాయకులు రాచకొండ కొమురయ్య , మండల అధ్యక్షులు తాడిజేర్ల తిరుపతి, శంకరయ్య, గ్రామ అధ్యక్షులు రాజు , రాచకొండ కరుణాకర్ తదితరులు

## ఎన్నికల ప్రచారంలో ఈటల రాజేందర్ దూకుడు





- బిజెపి అభ్యర్థుల గెలుపు ఎలక్షన్ గా విస్తృత ప్రచారం
- బిజెపి అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధి చేసే బాధ్యత నాది
- ఈటల కు బ్రహ్మరథం పట్టిన ఇల్లంతకుంట మండల ప్రజలు

**జమ్మికుంట, డిసెంబర్ 13 (నినాదం)**

మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు బిజెపి నాయకులు ఈటల రాజేందర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రచార దూకుడు పెంచారు. శనివారం హుజరాబాద్ నియోజకవర్గం లోని ఇల్లంతకుంట మండలంలో ఆయన బిజెపి అభ్యర్థుల గెలుపు కొరకు విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలంలోని సిరిసేడు మల్యాల వాగొడ్డు రామన్న పల్లె బూజునూరు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈటెల రాజేందర్ రాకతో మండల ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఒకవైపు జై ఈటెల నినాదాలు మరోవైపు పూల వర్షం కురిపిస్తూ ఆయనపై అభిమానాన్ని చాటుకున్నారు. ప్రచారంలో భాగంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, బిజెపి బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి మీ గ్రామాల అభివృద్ధి చేసే బాధ్యత నాదే అని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో మీకు అందుబాటులో ఉంటానని హుజురాబాద్ నియోజకవర్గాన్ని గతంలో ఎలా అభివృద్ధి చేశాను ఇప్పుడు కూడా మీ గ్రామాల అభివృద్ధి కోసం నేను ఉంటానని గ్రామాల అభివృద్ధి కేంద్ర నిధులతోనే సాధ్యమని బిజెపి బలపరిచిన అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటును వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ ప్రచారంలో ఆయన వెంట పోటీలో ఉన్న బిజెపి అభ్యర్థులతో పాటు స్థానిక బిజెపి నేతలు నాయకులు కార్యకర్తలు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా ప్రణవ్ ప్రచారం

- గ్రామగ్రామాన ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు..
- చేసిందే చెప్తున్నాం,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ఆశీర్వదించండి.
- ఎమ్మెల్సీ గా కౌశిక్ రెడ్డి నర్సింగపూర్, వీణవంక రోడ్ ఎందుకు పూర్తి చేయలేదు?
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ నిర్మాణ పనులు
- ప్రణవ్ ప్రచారంతో కార్యకర్తలలో నూతన ఉత్సాహం





**జమ్మికుంట, డిసెంబర్ 13 (నినాదం)**

గ్రామాల్లో ఉన్న సమస్యలను ఒక్కఒక్కటిగా పరిష్కరిస్తూ,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందరికి అందజేస్తామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున వీణవంక మండల పరిధిలోని బేతిగల్,కనపర్తి,వల్భాపూర్,నర్సింగాపూర్,కిష్టంపేట,గంగారం,చల్లురు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు డప్పు చప్పుళ్ళతో,మంగళహారతులతో,బాణాసంచా కాల్చి ఘన స్వాగతం పలికారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి ప్రధానంగా,పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ ముందుకు వెళ్తున్నామని,అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే అభివృద్ధికి నిధులు వరదలా వస్తాయని,ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు సెంటిమెంట్ రాజకీయాలతో ప్రజలను మోసం చేయడం తప్ప ఏం చేయడం లేదని,అధికారంలో ఉన్నప్పుడు కౌశిక్ రెడ్డి నర్సింగపూర్,వీణవంక రోడ్ పనులు పూర్తి చేయలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ రోడ్ నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నామని దీని బట్టి పని చేసే వారు ఎవరో మాయమాటలు చెప్పే వారెవరో అర్థం అవుతుందని అన్నారు.ఓడినా,గెలిచినా ప్రజల పట్ల ఉంటామని,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మీకు సేవ చేసే అవకాశాన్ని ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల నాయకులు, మార్కెట్ డైరెక్టర్లు,ఆయా గ్రామశాఖ అధ్యక్షులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## శాంతియుత ఎన్నికల కోసం పోలీసుల ప్రదర్శన



**నల్లబెల్లి, డిసెంబర్ 13 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నల్లబెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పటిష్టం చేసేందుకు శనివారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. వరంగల్ జిల్లా ఎస్పీ సున్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, దుగ్గొండి సీఐ సాయి రమణ మార్గదర్శకత్వంలో మండల ఎస్సై వి.గోవర్ధన్ ఆధ్వర్యంలో ఈ కవాతు చేపట్టారు.మండల కేంద్రంలోని ప్రధాన రహదారులు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పోలీసుఅధికారులు భద్రతా దళాలతో కలిసి కవాతు నిర్వహించి ప్రజల్లో భద్రతాభావాన్ని కల్పించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ సాయి రమణ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, శాంతియుత వాతావరణంలో జరగాలన్నదే పోలీసు శాఖ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పోలీసు శాఖకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రక్రియ అంతటా నిరంతర నిఘా కొనసాగిస్తామని తెలిపారు.ఈ పోలీస్ కవాతులో సీఐలు, ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్లు పాల్గొన్నారు.

## నల్లబెల్లిలో ఎన్నికల పంపిణీ కేంద్రం తనిఖీ



**నల్లబెల్లి, డిసెంబర్ 13 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో సుమంగళి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల పంపిణీ కేంద్రాన్ని శనివారం జనరల్ అబ్జర్వర్, జిల్లా కలెక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సమగ్రంగా తనిఖీ చేశారు. రానున్న ఎన్నికలు పూర్తి స్థాయిలో స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పక్కాగుండేలా ఉండాలని అధికారులకు ఆదేశించారు.పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్ యంత్రాల పంపిణీ విధానం, వాటి భద్రత, నిల్వ ఏర్పాట్లు, సిబ్బంది రాకపోకల నిర్వహణ వంటి అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల ఎలాంటి గందరగోళానికి అవకాశం లేకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు.ట్రాఫిక్ నియంత్రణ, సీసీ కెమెరాల పర్యవేక్షణ, పోలీసు బందోబస్తు వంటి భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికల ప్రక్రియలో విధుల నిర్వహించే ప్రతి ఉద్యోగి బాధ్యతా యుతంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి చిన్న లోపం జరిగినా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ముప్పు కృష్ణ మండల ఎంపీడీవో శుభ నివాస్‌తో పాటు ఎన్నికల విభాగానికి చెందిన అధికారులు, పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి నిరంతర కృషి



**చింతపల్లి, డిసెంబర్ 13 (నినాదం):** గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడమే లక్ష్యంగా తాను గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా పోటీ చేస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఉజ్జిని కిషన్ రావు అన్నారు. మండలంలోని తిరుమలాపురం గ్రామ సర్పంచిగా పోటీలో ఉన్న ఆయన శనివారం గ్రామంలోని అన్ని వార్డులలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి ప్రచారం చేసి ప్రతి వార్డులో తమ సభ్యులను గెలిపించాలని కోరారు. ఆయన వెంట వార్డుల లో పోటీ చేస్తున్న సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత పోలింగ్‌ను పారదర్శకంగా నిర్వహించాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 13(నినాదం):** నల్లగొండ జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను పారద ర్శ కంగా ని ర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని10 మండల లలో రెండవ విడత గ్రామపంచా యతీ ఎన్నికలు నిర్వ హించనున్న దృష్ట్యా శనివారం ఆమె మాడుగుల పల్లి మండల కేం ద్రంలో ఏర్పాటు చే సిన ఎన్నికల సామాగ్రి పంపిణీ స్వీ కరణ( డిస్ట్రి బ్యూషన్ రిసెప్షన్) కేంద్రాన్ని తనిఖీ చేసి ఎన్నికల సామాగ్రి పంపిణీకి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. అంతేకాకుండా స్టేజ్- 2 అధికారులతో మాట్లాడారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలలో పో లింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపును పారదర్శకంగా నిర్వహించాలని ఏ లాంటి వివాదాలకు, నిర్లక్ష్యానికి తా విన్వివ్వరాదని, పోలింగ్, కౌంటింగ్ అధి కారులు, సిబ్బందితో చెప్పారు. ము ఖ్యంగా పోలైన బ్యాలెట్ ల భద్రత, బాధ్యత పూర్తిగా స్టేజ్ – 2 రిటర్నింగ్ ఆఫీసర్ పై ఉంటుందని. ఈ సంద ర్భంగా జిల్లాకలెక్టర్ కౌంటింగ్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల ను, రీ కౌంటింగ్ ప్రక్రి యను అడిగి తె లుసుకున్నారు. రీకౌంటింగ్, ఇతర విషయాలపై సూచనలు చేశారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన సమయానికి కౌంటింగ్‌ను ప్రారంభించి చా లని, ఫలితాల వెల్లడికి జాప్యం చే యవద్దని,



ఎవరి అనుమతి కోసం ఆగవద్దని, ఎన్నికల నిబంధనల ప్రకారం రిజల్ట్ వెల్లడి చేయాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది,కౌంటింగ్ అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్య తతో పనిచేయాలని, ఏ ఒక్క వ్యక్తికి అనుకూలంగా, లేదా పార్టీకి అనుకూలంగా ఉండకూడదని, ఎవరైనా తప్పు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఆదివారం ఎన్నికలు జరగనున్న 10 మండలాల్లోని 250 పోలింగ్ కేం ద్రాల లోకేషన్లలో వెబ్ కాస్టింగ్ ఏర్పా టు చేశామని చెప్పారు. స్టేజి-2 ఆ ర్వోలు కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత పోలైన బ్యాలె ట్ పత్రాలను భద్రపరిచే బాధ్యత వారిదేనని, ద గ్గరలోని ఎస్టీవోలో జమ చేసే వరకు వారే భాధ్యత వహించాలని తెలిపా రు. సుమారు 5000 మంది సిబ్బం ది సేవలను 2 వ విడత పోలింగ్ లో వినియో గించుకుంటున్నామని, వె బ్ కాస్టింగ్ తో పాటు, మైక్రో అబ్జ ర్వ ర్లను ఏర్పాటు చేశామని, జిల్లా ఎ స్పీ ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందో బస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దూరంగా ఉండే పోలింగ్ కేంద్రాలకు ముందుగానే మెటీరియల్‌ను పంపించే ఏర్పాటు చేశామని, అంతేకాక పెద్ద మండలాలైన దామ రచర్ల , నె రేడుగొమ్ము వంటి మండలాలలో పెద్ద గ్రామపంచాయ తీలకు జిల్లా స్థాయి అధికారులను పర్యవేక్షణకు నియమించడం జరిగిందని, ఆదివా రం నాటి పోలింగ్, కౌంటింగ్‌లను సరైన సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆమె వెల్లడించారు. కాగా ఈనెల 14 న 2 వ విడత మి ర్యాలగూడ డివిజన్‌లోని అడవి దేవులపల్లి, అనుముల, దామర చర్ల,మాడుగుల పల్లి, మిర్యాలగూ డ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, వేము లపల్లి మండలాల్లోని 2418 పోలిం గ్ కేంద్రాల పరిధిలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందు కుగాను 2898 మంది పిఓలు ,3334 మంది ఓపిఓలను మించడం జరిగింది.మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పంచా యతీ అధికారి వెంకయ్య, జెడ్పిసీ ఈవో శ్రీనివాసరావు, తహసిల్దార్, ఎంపీడీవో, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల నమ్మకాన్ని కోల్పోయింది

### అధికార దుర్వినియోగానికి పాల్పడిన ప్రజలు బీఆర్ఎస్ వైపు ఉన్నారు

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 13 (నినాదం):** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని, గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడిన ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు రెండు సంవత్సరాల సమయం కాంగ్రెస్ పార్టీ తీసుకున్నదని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసి ఉంటే ఎప్పుడో ఎన్నికలు పెట్టేవారని అన్నారు. ప్రజల అమాయకత్వాన్ని సొమ్ము చేసుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని, హామీలు అమలు చేయడం సాధ్యం కాదన్న విషయం వాళ్లకు కూడా తెలుసని ఆయన పేర్కొన్నారు. కానీ ఎన్నికల్లో లబ్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం పెద్దపెద్ద మాటలు మాట్లాడారని, ఇవాళ హామీల అమలు సమయం వచ్చేసరికి ఎవరు కూడా మాట్లాడడం లేదని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 700 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, గురుకులాల్లో చదివే విద్యార్థులు 60 మంది మృతి చెందారని, చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ఉద్యోగుల కంటే ఎక్కువ జీతం కేసీఆర్ ఇచ్చారని, రెండేళ్ల నుండి రిటైర్మెంట్ బెనిఫిట్‌లు ప్రభుత్వం అందజేయలేదని ఆయన మండిపడ్డారు. రిటైర్ అయిన ఉద్యోగులు ప్రభుత్వానికి లేఖ రాసి ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్ర రైతాంగం రోడ్ ఎక్కిందని, బోనస్, కరెంటు, నీళ్లు, వడ్ల కనుగోలు, రైతుబంధు, యూరియా కోసం రైతులను ఇబ్బంది పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన విమర్శించారు. యాసంగి కాలం ప్రారంభమైందని, రైతుబంధు ఇస్తారో ఇవ్వరో ప్రభుత్వం చెప్పడం లేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క సీజన్లోనే రైతుబంధు వేసిందని చెప్పారు. సీఎం పర్యటనలు చేసి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రచారం చేశారని, స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చినప్పుడు అధికార పార్టీ అభ్యర్థులు గెలవడం సహజమని, ప్రజల మన్ననలను పొందితే అధికార పార్టీకి అనుకూలంగా తీర్పు వస్తుందని చెప్పారు. ఎంత దుర్వినియోగానికి పాల్పడిన బీఆర్ఎస్ వైపే ప్రజలు మొగ్గు చూపారని అన్నారు.



కొంతమంది అధికారులు ఉద్దేశపూర్వకంగా తప్పు చేశారని, ఇందుకు సోలిపూర్ తీర్పు ఉదాహరణగా చెప్పవచ్చని, ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరించాలని చెప్పారు. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు చాలా చోట్ల ఏకగ్రీవం అయ్యారని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతి నియోజకవర్గంలో సర్పంచ్ స్థానాలు ఐదు నుండి 10 శాతానికి మించి ప్రతిపక్షానికి రాలేదని ఆయన గుర్తు చేశారు. మీ పరిపాలన మీద నమ్మకం ఉంటే కాంగ్రెస్ తక్షణం ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం విధ్వాంసం అయిపోయిందని సీఎం, మంత్రులు మాట్లాడుతున్నారని, 60 వేల కోట్ల అప్పుతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన మొదలైందని, కేసీఆర్ దిగిపోయే నాటికి మూడు లక్షల 25 వేల కోట్లు అప్పు ఉందని పార్లమెంటులో కేంద్రం ప్రకటించిందని పేర్కొన్నారు. రాష్ట్రం సాధించిన ప్రగతిపై కేంద్రం నివేదిక ఇస్తుందని, తెలంగాణకు కేంద్రం ఇచ్చిన అవార్డులే కేసీఆర్ పాలనకు నిదర్శనమని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమ్మిట్ లో చాలామంది తెలంగాణ అభివ ృద్ధిని కొనియాడారని చెప్పారు. మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని, అదే విధంగా రెండు, మూడు విడతల్లో కూడా బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు, కార్యకర్తలకు హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని నిరంజన్ రెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, జిల్లా రైతు సమితి మాజీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కృషా? నాయక్, చంద్రశేఖర్ నాయక్, వేణుగోపాల్, నాగన్న యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, గులాం ఖాదర్, ఇమ్రాన్, బొబ్బిలి ప్రేమ్ కుమార్, సయ్యద్ జమీల్, నందిమల్ల సుబ్బు, మంద రాము, ముని కుమార్, నీలస్వామి, పెద్దముక్కుల రవి, జె.శ్రీనివాసులు,అలీం, నవాజ్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేఘారెడ్డివి.. పనికి మాలిన మాటలు

### స్థానిక సంస్థలకు కేంద్రం నిధులపై అవగాహన లేని ఎమ్మెల్యే

### జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 13 (నినాదం):** ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా ఎమ్మెల్యే పనికిమాలిన మాటలు మాట్లాడు తున్నారని, స్థానిక సంస్థలకు కేంద్రం నిధులు ఇస్తుందన్న అవగాహన లేని ఎమ్మెల్యే ఉండడం దురద ృష్టకరమని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ విమర్శించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేస్తుండడం, బీఆర్ఎస్ పై చేస్తున్న ఆరోపణలపై ఆయన స్పందించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా నిలవడం జీరి?ంచుకోలేని ఎమ్మెల్యే దూషణలకు దిగడం, భయభ్రాంతులకు గురిచేసే విధంగా మాట్లాడటాన్ని నందిమల్ల అశోక్ తీవ్రంగా ఖండించారు.ఎమ్మెల్యే గారు మీరు ఉండేది రెండేండ్లు మాత్రమే, మీ పదవి వన్ టైమ్ సెటిల్మెంట్ అని గుర్తెరిగి మసులుకోవాలని ఆయన హితవు పలికారు. నియోజకవర్గ వ్యాపితంగా 3,250 డబల్ బెడ్రూం ఇండ్లు కట్టామని, అవి మీ కండ్లకు కనిపిస్తలేవా...రేషన్ కార్డులు 6లక్షల 47వేల 479 రేషన్ కార్డులు ఇచ్చినట్లు అధికార లెక్కలు చెబుతున్నాయని, అవగాహనతో మాట్లాడితే అందరికి మంచిదని చెప్పారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని, అంతమాత్రాన విర్రవీగడం మూర్ఖత్వం అవుతుందని మండిపడ్డారు. బిఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేసే విధంగా నా గేటు కూడా తొక్కనీయను అని అనడం నీ నియంత ృత్వానికి, అజ్ఞానానికి నిదర్శనమని అన్నారు. రెండేండ్లు మీరు ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదని, ఇకపై చేస్తారన్న నమ్మకం కూడా ప్రజలకు పోయిందని అన్నారు. బిఆర్ఎస్ శ్రేణులు ఆత్మాభిమానం, ఆత్మగౌరవం కలిగిన వారు నీ గేటు కూడా తొక్కరని, ఈ రెండేండ్లలో మీకు తెలియలేదా అని ఆయన గుర్తు చేశారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవడం ఖాయమని, అహంకర మాటలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని నందిమల్ల అశోక్ హితవు పలికారు.

# పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి





### కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం చిట్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో 14న జరుగనున్న పోలింగ్ నిర్వహణకు పంపిణీ చేస్తున్న మెటీరియల్ పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండో విడత జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చిట్యాల, భూపాలపల్లి, టేకుమట్ల, పలిమెల మండలాల్లో 82728 మంది ఓటర్లు తమ హక్కు వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వయో వృద్ధులు, దివ్యాంగుల కొరకు వీల్ ఛైర్లు అందుబాటులో ఉంచాలని సంక్షేమ అధికారికి సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో మెటీరియల్ తీసుకున్న పిఓ, ఓపిఓలు మెటీరియల్ జాగ్రత్తగా పరిశీలించాలని, ఏదేని కొరత ఉన్నట్లు గమనిస్తే తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. శనివారం సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 14న పోలింగ్ నిర్వహణకు ఓటింగ్ కంపార్ట్‌మెంట్ వంటి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం వంటి గంటకు పూర్తి అవుతుందని, తదుపరి 2 గంటల నుండి లెక్కింపు ప్రారంభించాలన్నారు. లెక్కింపు పూర్తి అయిన తదుపరి సాధారణ పరిశీలకుల అనుమతితో గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించాలని స్పష్టం చేశారు. పీ.ఓలు, ఓ.పీ.ఓలు అందరు హాజరయ్యారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాజరు కానీ సిబ్బంది వివరాలు అందచేయాలని, తదుపరి వారిపై ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పిఓలు, ఓపిఓలతో మొత్తం మెటీరియల్ తీసుకున్నారా, పరిశీలించారా, అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ నిర్వహణ, తదుపరి ఓట్లు లెక్కింపులో ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా ఎన్నికల సంగం మార్గదర్శకాలు మేరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ సామాగ్రి తరలింపును రూటు అధికారులు పర్యవేక్షణతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి మల్లేశ్వరి, ఎంపిడిఓ జయశ్రీ, తహసీల్దార్ ఇమామ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కలిసిన పాలకూరి నరసింహ గౌడ్

**మునుగోడు, డిసెంబర్ 13 (నినాదం) :** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని నూతనంగా ఎన్నికైన మునుగోడు గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి భర్త పాలకురి నర్సింహా గౌడ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందరరేగా ఎమ్మెల్యే వారిని హ ృదయపూర్వకంగా అభినందిస్తూ, గ్రామాభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ భేటిలో కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి నారబోయిన రవి పాల్గొని,ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛరే అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్న రెడ్డి, అరబిందో రియాలిటీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస రావు, శ్రీరామోజు వెంకటేశ్వర్లు, బండారు మల్లేశం, నాంచారయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నల్లబెల్లి అంగడి రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం

**నల్లబెల్లి, డిసెంబర్ 13(నినాదం):** వరంగల్ జిల్లానల్లబెల్లి మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే అంగడి ప్రధాన రహదారిపై ఏర్పాటు కావడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. మెయిన్ రోడ్డుపై పండ్లు, కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేయడంతో ఎప్పుడెప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితితో వినియోగదారులు, వ్యాపారస్తులుభయాందోళనకు గురవుతున్నారు. అంగడి వ్యాపారాలు రహదారి మీదనే కొనసాగడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అంగడికి వచ్చే కొనుగోలుదారులు రాకపోకల ఇబ్బందులతో ఇరకాటంలో



పడుతున్నారు. మరోవైపు స్థానిక దుకాణదారులు కూడా తమ వ్యాపారాలకు ఆటంకం కలుగుతోందని వాపోతున్నారు. అలాగే నల్లబెల్లి అంగడిలో తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు పూర్తిగా లేకపోవడంతో వ్యాపారస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంగడికి వచ్చే ప్రజలకు కనీస వసతులు లేక అవస్థలు తప్పడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు,గ్రామపంచాయతీ కార్యదర్శి స్పందించి అంగడికి తగిన స్థలాన్ని కేటాయించి రహదారిపై కాకుండా వేరే చోటుకు తరలించాలని వ్యాపారస్తులు,వినియోగదారులు కోరుతున్నారు. అలాగే తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పోలింగ్ సిబ్బందికి అవసరమైన సామగ్రి పంపిణీ

### జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డితో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ సిబ్బందికి అవసరమైన బ్యాలెట్ పేపర్లు, ఓటరు జాబితాలు, సీల్స్, పోలింగ్ సామగ్రి తదితర మెటీరియల్‌ను క్రమబద్ధంగా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మెటీరియల్ తో కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఆదివారం జరుగనున్న పోలింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఓటు హక్కు వినియోగం రహస్య పద్ధతిలో జరిగేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన



మెటీరియల్‌ను పూర్తిగా పరిశీలించుకొని, ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల విధుల్లో అప్రమత్తతతో పాటు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి డా కుమారస్వామి, ఎంపిడిఓ తరుణి ప్రసాద్, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ దారుణాలు

### కాంగ్రెస్ నేతలతో చేతులు కలిపిన అధికారులు, పోలీసులు

### కనిపించని ఎన్నికల కోడ్

### వత్తాసు పలుకుతున్న అధికార యంత్రాంగం

### మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి

**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 13(నినాదం):** శాంతియుతంగా ఎన్నికల కోడ్ను అనుసరించి జరగవలసిన గ్రామపంచాయతీ ఎన్నికలు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల కనుసన్నల్లో నిర్వహించబడుతున్నాయని మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. శనివారం నల్గొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ ఎన్నికల వేళ జిల్లాలో దారుణాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ నాయకులు చాలా అన్యాయంగా అధికార దుర్వినియోగం చేస్తున్నారు. అధికారులు కూడా కాంగ్రెస్ నాయకుల గుంపులో చేరి అక్రమాలు చేస్తున్నారు. ఎన్నికల కోడ్ వున్నప్పుడు ఉద్యోగులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.కానీ అక్రమాలకు పాల్పడుతున్నారు. అధికారులు, పోలీసులు, కాంగ్రెస్ నాయకులు కలిసి పోయారు. తమ నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కాంగ్రెస్ అంటేనే దౌర్జన్యం, దందా లు.కాంగ్రెస్ పార్టీ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ప్రతిరోజూ మంత్రులు ఎస్పీలకు ఫోన్‌లు చేసి ప్రత్యర్థి పార్టీల నాయకులను వేధింపులు చేస్తున్నారు.అక్రమ కేస్‌లు పెట్టి అరెస్ట్ లు చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ వాళ్లు గెల్చేలా కుతంత్రాలు చేస్తున్నారు అధికారులు.మా అభ్యర్థులు గెలిచిన చోట కూడా



కాంగ్రెస్ నాయకుల ఒత్తిడిలకు భయపడి ఫలితాలు తారుమారు చేస్తున్నారని ఆరోపించారు. రేపు రెండో విడత పోలింగ్ ఉంది. అధికారులు చటబద్ధంగా వ్యవహరించాలని హితవు పలికారు. మొదటి విడత లో 45 శాతం మంది బి ఆర్ ఎస్ సర్పంచ్ లు విజయం సాధించారు.రాబోయే రోజులు అన్ని బి ఆర్ ఎస్ వే ఎన్నిక ఏదైనా ఇకమీదట గెల్చేది గులాబీ జెండానే.ప్రజల గుండెల్లో కేసీఆర్ గూడు కట్టుకున్నారు.రేవంత్ రెడ్డి పనితనం అర్థం అయింది. ఇక కాంగ్రెస్ వల్ల ఏమి కాదని ప్రజలకు అర్థం అయింది. ఎన్నో దౌర్జన్యలను ఎదుర్కొని నాయకులు కార్యకర్తలు పోరాటం చేస్తున్నారు. విజయ దంఖా మోగిస్తున్నారన్నారు. సమావేశంలో జిల్లాగ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రెగట్టే మల్లిఖార్జున రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,తిప్పర్తి మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్, కొండూరి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ బొజ్జ వెంకన్న,.. పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, తిప్పర్తి, నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు.. పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, దేప వెంకట్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ లు రావుల శ్రీనివాస రెడ్డి, మారగోని గణేష్, గున్ రెడ్డి యుగంధర్ రెడ్డి, జమాల్ ఖాద్రి ఊటుకూరు సందీప్ రెడ్డి,తండు నర్సింహా గౌడ్, కందుల లక్ష్మయ్య,విద్యార్థి నాయకుడు బొమ్మరబోయిన నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి జగన్ చారి గెలుపు ఖాయం

**చింతపల్లి, డిసెంబర్ 13 (నినాదం):** మండలంలోని గోడకొండ్ల గ్రామపంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తరపున బరిలో ఉన్న మల్లోజు జగన్ చారి గెలుపు ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. గోడకొండ్ల గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో కేవలం తమ పార్టీ తరపున మల్లోజు జగన్ చారి మాత్రమే పోటీలో ఉన్నారని ఆయన తెలిపారు. తమ పార్టీ పేరు చెప్పుకొని ఎవరైనా పోటీలో ఉంటే కార్యకర్తలు క్షమించరాదని ఆయన సూచించారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి జగన్ చారిని గెలిపించాలని ఆయన కోరారు ఆయన వెంట సర్పంచ్ అభ్యర్థి మల్లోజు జగన్ చారి, నాయకులు చేపూరు శ్రీనివాస చారి, బాదేపల్లి నిరంజన్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంటులో
# బిసి రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టాలి
### బీసీ జేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ రాజేందర్



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్13(నినాదం)**
తెలంగాణలో బీ.సీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీసీ జేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.పార్లమెంటులో బిసి రిజర్వేషన్ల కోసం ప్రయివేటు బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ తెలంగాణాకు చెందిన ఎంపిల ఇంటి ఎదుట శనివారం నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాగరుషి అరుణ్ కుమార్,జేఏసీ కోఆర్డినేటర్ గుజ్జ సత్యం,తాళ్ళ మనోజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో బీసీ జే.ఏ.సీ రాష్ట్ర కన్వీనర్ కోమటిపల్లి రాజేందర్ మాట్లాడుతూ, స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని రెండేళ్లుగా నమ్మించి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మండిపడ్డారు.తమ ఉద్యమం ఆరంభం మాత్రమేనని జనవరి 10న పెద్ద ఎత్తున ఎంపిల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.ప్రతీ ఎన్నికలో బీ.సీ,లకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ చేసిన హామీలు అమలు కాలేదని విమర్శించారు.

## గాయత్రి విద్యార్థులు సిమెంట్ ఫ్యాక్టరీ సందర్శన



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్13(నినాదం):**
పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థులు బసంత్ నగర్‌లోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీని శనివారం సందర్శించారు. ఈ సందర్శనలో సిమెంట్ తయారీ ప్రక్రియ మొత్తం మొదటి దశ నుంచి చివరి దశ వరకు ఎలా జరుగుతుందో విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. సిమెంటు తయారీలో ఉపయోగించే ముడి సరుకులు ఏమిటి,అవి ఎక్కడి నుంచి తెచ్చుకుంటారు,దశల వారీగా ఏ విధమైన ప్రాసెస్ జరుగుతుందో అన్నీ కూడా ప్రాక్టికల్‌గా పరిశీలించారు. ఫ్యాక్టరీలోని ఉద్యోగులు ప్రతి దశను విద్యార్థులకు శ్రద్ధగా,అర్థమయ్యే విధంగా వివరించారు.ఉత్పత్తి ప్రతి దశను ప్రాక్టికల్‌గా చూపించడంతో పాటు, వివిధ తయారీ ప్రక్రియలకు సంబంధించిన నమూనాలను కూడా వారికి పరిచయం చేశారు.ఫ్యాక్టరీ సందర్శన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు పాటించవలసిన సేఫ్టీ నియమాలను స్పష్టంగా వివరించి, సేఫ్టీ కిట్‌ను తప్పనిసరిగా ధరింపజేశారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో ప్రశ్నలు అడుగుతూ ప్రతి విషయాన్ని ఆసక్తిగా తెలుసుకున్నారు.ఈ సందర్శన ద్వారా సిమెంటు తయారీ విధానం,దానికి అవసరమైన ముడి సరుకులు వంటి అనేక విషయాలపై వారు మంచి పరిజ్ఞానాన్ని సంపాదించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక, సైన్స్ టీచర్ సదయ్య మరియు పీటీ మంజుల విద్యార్థుల వెంట ఉన్నారు. ఇలాంటి విలువైన విద్యా కార్యక్రమానికి అవకాశం కల్పించినందుకు గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ గారికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని విద్యా సందర్శన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. మరియు విద్యార్థులు అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ యాజమాన్యానికి ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ.



**ధర్మారం డిసెంబర్ 13 (నినాదం):**
ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (టీయుడబ్ల్యూజే ఐజేయు) సీనియర్ నాయకులు సాక్షి రిపోర్టర్ కల్లెం స్వామి రెడ్డి తల్లి ఇటీవల మరణించగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగడ సానుభూతిని తెలిపిన జర్నలిస్టు మిత్రులు, ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి కొత్తపెల్లి శ్రీనివాస్ మల్లేశం ప్రవీణ్ రాజ్ కుమార్ మదన్మోహన్ మధుకర్ గౌడ్ గూడూరి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాల నెపంతో వృద్ధుడి హత్య

### -జిల్లాలో దారుణం,
### ఇద్దరు నిందితుల అరెస్ట్





**నిర్మల్ ప్రతినిధి,(ఖానాపూర్) డిసెంబర్ 13.(నినాదం)**
కడెం మండలంలోని మూఢనమ్మకాలు, క్షుద్రపూజల భయం మరోసారి ఓ నిండు ప్రాణాన్ని బలిగొంది. నిర్మల్ జిల్లా కడెం మండలం, ఉడుంపూర్ పంచాయితీ పరిధిలోని గండి గోపాల్‌పూర్ గ్రామంలో చోటుచేసుకున్న ఈ దారుణ ఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దేశినేని భీమయ్య (55) అనే వృద్ధుడిని ఇద్దరు వ్యక్తులు అత్యంత కిరాతకంగా హత్య చేసి, మృతదేహాన్ని రహస్యంగా ఖననం చేశారు. తమ కుటుంబ సభ్యురాలి అనారోగ్యానికి మంత్రాలే కారణమని భ్రమపడటం ఈ హత్యకు దారితీసింది.

**నిందితులు దొరికింది ఇలా**
ఈ కేసు వివరాలను అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి శనివారం మీడియాకు వెల్లడించారు. గండి గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన మూతి నరేష్, మూతి మల్లేష్ అనే ఇద్దరు అన్నదమ్ములు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుల తల్లి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆమెకు ఆరోగ్యం కుదుటపడకపోవడంతో, స్థానికంగా నివసించే భీమయ్య మంత్రాలు చేస్తున్నందునే ఇలా జరుగుతుందని వారు అనుమానించారు. ఈ పాత కక్షతో రగిలిపోయిన నరేష్, మల్లేష్ పథకం ప్రకారం భీమయ్యను ఒంటరిగా అదును చూసి పట్టుకున్నారు.అతి క్రూరంగా కర్రలతో కొట్టి భీమయ్య ప్రాణాలు తీసిన నిందితులు, తమ నేరాన్ని దాచిపెట్టేందుకు మృతదేహాన్ని ఎవరికీ తెలియకుండా ఖననం చేశారు. అయితే, కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేసిన పోలీసు బృందం, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించి, వారిని పట్టుకున్నారు.హత్యకు పాల్పడిన మూతి నరేష్, మూతి మల్లేష్‌లను అరెస్ట్ చేసిన పోలీసులు, వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంత్రాల నెపంతో గ్రామీణ ప్రాంతాల్లో హత్యలు జరగడం చాలా దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

**మూఢనమ్మకాలు నమ్మవద్దు.. ఏఎస్పీ హెచ్చరిక**
మంత్రాలు, క్షుద్రవిద్యలు వంటివి అవాస్తవాలు. అలాంటివి ఎక్కడా లేవు. ఇవన్నీ కేవలం మూఢనమ్మకాలు మాత్రమే. ప్రజలు ఇలాంటి పాత ఆలోచనలను నమ్మి అమాయకుల ప్రాణాలు తీయవద్దు, అనవసరంగా నష్టపోవద్దు. ఎవరికైనా అనారోగ్యం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. మూఢనమ్మకాలపై ప్రజలు చైతన్యం పెంచుకోవాలి," అని ఉపేందర్ రెడ్డి ప్రజలకు గట్టిగా హెచ్చరించారు. మూఢనమ్మకాలను ప్రోత్సహించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కేసు విచారణలో, నిందితుల అరెస్టులో ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ అజయ్ కుమార్, కడెం ఎస్సై, ఇతర పోలీసు సిబ్బంది కీలక పాత్ర పోషించారు.

## రెండో విడత ఎన్నికల నిర్వహణలో
# ఎలాంటి లోపాలకు ఆస్కారం ఉండకూడదు







### -కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్13.(నినాదం):**
శనివారం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి, మండలాల వారీగా కౌంటర్లను పరిశీలించారు. సిబ్బంది సమయానికి పోలింగ్ కేంద్రాలకు చేరు కొని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించి నిర్బంధాలు లేకుండా నిర్వహించాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం నివేదికలు పంపాలని తెలిపారు. సిబ్బందికి భోజనం, త్రాగు నీరు వంటి సౌకర్యాలను పరిశీలించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, రెండో విడత ఎన్నిక లను పటిష్ట పోలీసు బందోబస్తుతో శాంతి యుతంగా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం సోన్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల యంలోని పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి, విధులను జాగ్రత్తగా నిర్వహిం చాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలె క్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హాస్పిటల్లో 26వ సారి
# అయ్యప్ప మహా పడిపూజ
### అయ్యప్ప భక్తులు, ఐఎంఏ డాక్టర్ల ఆత్మీయ కలయిక



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 13 (నినాదం):**
నిర్మల్ పట్టణంలోని ప్రముఖ డా? రమేష్ రెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో 26వ సారి అయ్యప్ప మహా పడిపూజా కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ప్రతి ఏటా స్వామివారి దీక్షా కాలంలో నిర్వహించే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ఈ ఏడాది కూడా భక్తి శ్రద్ధల నడుమ విజయవంతమైంది.?హాస్పిటల్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో పడిపూజను చిన్నయ్య గురుస్వామి, మూర్తి గురుస్వామిల పర్యవేక్షణలో వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి అయ్యప్ప 18 మెట్లను (పడి) పూజించడం, అనంతరం హరివరాసనం ఆలపించడం వంటి కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మికంలో భక్తి శ్రద్దాలతో నిమగ్నులయ్యారు.ఈ మహా పడిపూజా కార్యక్రమంలో డాక్టర్ రమేష్ రెడ్డి భక్తితో పాల్గొనగా, పెద్ద ఎత్తున అయ్యప్ప మాలాధారణ చేసిన స్వాములు విచ్చేసి స్వామివారి కీర్తనలు ఆలపించారు. వీరితో పాటు నిర్మల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కు చెందిన పలువురు వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది, మరియు స్థానిక అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.?ఈ సందర్భంగా, ఈ మహా పడిపూజను గత 26 సంవత్సరాలుగా నిర్విఘ్నంగా నిర్వహిస్తున్న డా. రమేష్ రెడ్డి సేవానిరతిని గురుస్వాములు అభినందించారు. ఈ వేడుక నిర్మల్ వైద్య వృత్తి నిపుణులను, అయ్యప్ప భక్తులను ఒకే వేదికపై చేర్చి ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 13.(నినాదం):**
నిర్మల్ జిల్లాలో శనివారం జరిగిన నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలియజేశారు. ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 1. 30 వరకు జరిగిన ఈ పరీక్షకు జిల్లాలో 1552 మంది విద్యార్థులకు గాను 1278 మంది విద్యార్థులు హాజరుకాగా 274 మంది విద్యార్థులు గైరాజరయ్యారని , హాజరు శాతం 82.3% గా ఉందని వెల్లడించారు. నిర్మల్ పట్టణంలో సెయింట్ థామస్ ,వాసవి, విజయ హై స్కూల్ పాఠశాలల్లో, బైంసా పట్టణంలో ఆల్ ఫోర్స్, వేదం, వాసవి పాఠశాలల్లో ఈ పరీక్ష జరిగినట్లు పేర్కొన్నారు. పరీక్ష పకడ్బందీగా, కట్టుదిట్టంగా నిర్వహించినట్లు తెలియజేశారు. పరీక్ష నిర్వహణను కాగజ్ నగర్ నవోదయ విద్యాలయానికి చెందిన అధ్యాపకులు సెంటర్ లేవల్ అబ్జర్వర్ లు గా వ్యవహరించరని తెలిపారు .నిర్మల్ పట్టణంలోని సెయింట్ థామస్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించినట్లు వెల్లడించారు. జిల్లాలోని నవోదయ పరీక్ష కేంద్రాలను నిర్మల్ జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయక కమిషనర్ ముడారపు పరమేశ్వర్ సందర్శించినట్లు తెలిపారు.

# సుద్దాలను మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**అన్ని వర్గాల ప్రజల సంక్షేమం , ఉపాధి అవకాశాల కోసం నిరంతరం కృషి చేస్తా**


**గెయువత మార్పు కోసం కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి..**

**సర్పంచ్ అభ్యర్థి కడారి అశోక్ రావు**



**సుల్తానాబాద్, డిసెంబర్ 12 (నినాదం):**
సుల్తానాబాద్ మండలం సుదాల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా,మోడల్ గ్రామంగాతీర్చిదిద్దడమే లక్ష్యం గా పనిచేస్తానని గ్రామ సర్పంచి కడారి అశోక్ రా వు ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం లో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గ్రామాభివృద్ధి లక్ష్యంతో, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పోటీలో నిలిచిన తనను ఆశీర్వదించి, కత్తెర గుర్తు పై ఓటు వేసి గెలి పించాలని కోరారు. తనకు గ్రామ సమస్యలపై అ వగాహన ఉందని, గ్రామ అభివృద్ధి , అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం శాయా శక్తుల కృషి చేస్తానని ఆయన తెలిపారు. సర్పంచిగా త నకు అవకాశం కల్పిస్తే గ్రామంలో ప్రధానంగా మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా , అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టడానికి ప్రణాళికతో ముందు కొన సాగుతానని, ప్రధానంగా రక్షిత మంచినీరు, అంత ర్గత రోడ్లు, ప్రధాన రహదారులు, మురికి కాలువ లు , వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్ , చెత్త కోసం డంపు యార్డ్ , ఓపెన్ జిమ్ వంటి మౌలిక వసతుల ఏర్పాటు ,అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాన ని ఆయన హామీ ఇచ్చారు .అన్ని వర్గాల ప్రజలు, యువకులు, రైతులు, మహిళలు, వికలాంగులు, వృద్ధులు , నిరుపేద కుటుంబాలు , విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. గ్రా మంలోని వివిధ కుల సంఘాల అభివృద్ధి కోసం , ఆయా కుల వృత్తుల ఉపాధి కోసం కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ పథకాల సహకారంతో, రుణాలు ఇప్పించడానికి, ఆయా కులాల ప్రజలను ఆదుకోవడాని కి తగిన సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అలాగే గ్రామంలోని నిరుద్యోగ యువతకు, నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి ఉపాధి మార్గాలు కల్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీలకు అతీతంగా, ప్రజలందరి సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని , కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు , ప్రజా ప్రతినిధు లు, అధికారుల సహాయ సహకారాలతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా, మండలంలోనే సుద్దాల గ్రామా న్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడానికి అహర్నిశ లు కృషి చేస్తానని ఆయన చెప్పారు.జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలు సహకరించి ,ఈసారి తనకు సర్పంచిగా పనిచేసే అవకాశం ఇవ్వాలని, కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి కడారి అశోక్ రావు గ్రామ ఓటర్లను కోరారు.

## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న
# జిల్లా న్యాయమూర్తి



**ధర్మపురి ప్రతినిధి, డిసెంబర్ 13( నినాదం):**
పవిత్ర మార్గశిరమాసాన్ని పురస్కరించుకుని ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. జగిత్యాల జిల్లా డిస్ట్రిక్ట్ జడ్జ్ శ్రీమతి రత్న పద్మావతి , ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ లావణ్య శనివారంధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన సాంప్రదాయానుసారం అర్చకులు సిబ్బంది మేళతాళాలతో పూర?కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి ఆశీర్వచన మండపంలో వేద పండితులు బొజ్జా రమేశ్ శర్మ అర్చకులు నంబి నరసింహ మూర్తి మహదాశీర్వచనం చేయగా శ్రీ స్వామివారి శేష వస్త్రం ప్రసాదాన్ని దేవస్థానం పక్షాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ , అర్చకులు, సిబ్బంది చక్రపాణి కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్,దేవస్థానం ధర్మకర్తల మండలి బాధ్యులు పాల్గొన్నారు

## రెండో విడుత పోలింగ్‌కు
# 800 పోలీస్‌లతో భారీ బందోబస్తు

**ప్రతి గ్రామంలో పకడ్బందీ భద్రతా చర్యలు**

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాల మోహరింపు**


**శాంతియుత ఎన్నికల నిర్వహణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం**

**అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**




నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 13 (నినాదం): నేడు జిల్లాలో జరుగనున్న రెండవ విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టామని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ తెలిపారు. పంచాయతీ ఎలక్షన్ బందోబస్తు సందర్భంగా జిల్లా ఎస్పీ, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.... పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక దిశా నిర్దేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామంలో శాంతిభద్రతలు క్షుణంగా పర్యవేక్షించేలా బలగాల నియోజకవర్గాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల కేంద్రాల వద్ద క్రిటికల్, సాధారణ, అత్యంత సున్నిత ప్రాంతాలుగా గుర్తించి, అదనపు బలగాలను మోహరించినట్లు వివరించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావు ఇవ్వకుండా కఠిన చర్యలు తీసుకుం టామని ఎస్పీ స్పష్టంచేశారు. ప్రజలు, అభ్యర్థులు ఎన్నికల నియ మావళిని తప్పనిసరిగా పాటించా లని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు లకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని అన్ని పోలీసు అధికారులకు, బందోబస్తు సిబ్బందికి తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ప్రజాస్వామ్య పండుగ అయిన ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిం చే దిశగా కట్టుదిట్టంగా పని చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా జి జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి,ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు, ఎస్ఐలు, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేరళలో బీజేపి
# పుంజుకోవడం శుభపరిణామం
### బిజెపి నాయకులు యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్, డిసెంబర్ 13(నినాదం):**
కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం లో స్థానిక సంస్థలు మున్సిపల్ ఎన్నికల్లో బీజేపి ఆధ్వర్యంలో ఎన్డీయే గెలవడం పట్ల బీజేపి నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు హర్షం వ్యక్తం చేశారు. కరీంనగర్ లో శనివారం రోజు పత్రిక ప్రకటన ద్వారా మాట్లాడుతూ, కేరళ లాంటి రాష్ట్రం లో బీజేపి పుంజుకోవడం శుభపరిణామం అన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఎంపిగా గెలిచి కేంద్ర మంత్రి వర్గంలో చోటు దక్కించుకొని ప్రస్తుత ఎన్నికల్లో రాష్ట్ర రాజధాని తిరువనంతపురం మున్సిపల్ స్థానాన్ని ను ఎన్డీయే కూటమి కైవసం చేసుకోవడం అతిశయోక్తి కాదన్నారు. భారత దేశంలో నలుములల్లో భారతీయ జనతా పార్టీ ని ప్రజలు ఎంత గొప్పగా ఆదరిస్తున్నారో ఇదే నిదర్శనం అన్నారు. తప్పకుండ రాబోయే రోజుల్లో కేరళ రాష్ట్రంతో పాటు అన్ని రాష్ట్రాల్లో కూడ బీజేపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. కేరళ తిరువనంతపురం మున్సిపల్ స్థానాన్ని బీజేపి నాయకత్వం కైవసం చేస్కోవడం శుభ సూచకమని తెలిపారు. కేరళ రాష్ట్రం తిరువనంతపురం ఓటర్ మహాశయులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వం పట్ల దేశంలో ప్రతి ప్రాతంలో పూర్తి విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పదంలో నడుస్తోందని. సురక్షితంగా ఉంటుందని ప్రజలు పూర్తి విశ్వాసం చూపిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఎన్డీయే విజయం సాధిస్తుందని దీనికి నిదర్శనం అన్నారు.

## విలాసాగర్ గ్రామ అభివృద్ధే నా కర్తవ్యం
### -ఒక్క అవకాశం ఇచ్చే గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా
### -మెనిఫెస్టో విడుదల చేసిన రాచపల్లి వంశీ



**జమ్మికుంట, డిసెంబర్ 13 (నినాదం) :**
విలాసాగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దళిత బిడ్డ రాచపల్లి వంశీ శనివారం తన ఎన్నికల మేనిఫెస్టోను విడు దల చేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ, మండలం లోని మానేరు పరివాహక ప్రాంతంలో ఉన్న విలాసాగర్ గ్రామాన్ని ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకు వెళ్తానని ఒక్క అవకాశం ఇచ్చి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ రూపురేఖలు మారుస్తానని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆశీస్సులతో ఎన్నికల బరిలో ఉన్నానని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అది ఎమ్మెల్యే తోనే సాధ్యమని రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధి కొరకు సాయి శక్తుల కృషి చేస్తానని వంశీ పేర్కొన్నారు. శనివారం ఆయన తన ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారు. ముఖ్యంగా తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామానికి ఉచిత అంబులెన్స్ ను ఏర్పాటు చేస్తానని ప్రతినెల గ్రామస్తుల సౌకర్యం కోసం ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేస్తానని గ్రామంలో ఆడపిల్ల జన్మిస్తే 2516 రూపాయలు అందిస్తానని ప్రతి కుల సంఘానికి కమ్యూనిటీ భవనాలను నిర్మిస్తానని తెలిపారు. అంతేకాకుండా పాఠశాలలో స్మార్ట్ క్లాస్ రూమ్ లో ఏర్పాటు చేయడంతో పాటు కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం కల్పిస్తారని విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నిరుపేద కుటుంబానికి చెందినవారు ఎవరైనా మృతి చెందితే 3016 రూపాయలు విరాళంగా అందచేస్తానని అంతేకాకుండా ఆడపిల్ల పెళ్లికి ఒక తులం మట్టెలు కానుకగా ఇస్తానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. గ్రామస్తుల ఆశీస్సులతో విజయం సాధిస్తానని అన్ని సామాజిక వర్గాల వారు తనకు మద్దతు తెలుపుతున్నారని గ్రామస్తుల రుణం మర్చిపోలేనని వంశీ ఈ సందర్భంగా తెలిపారు. నాకు సహకరిస్తున్న యువతకు తగిన ప్రాధాన్యత ఇస్తానని యువత కోసం ఒక కమ్యూనిటీ హాలు నిర్మిస్తానని తెలిపారు.

# ప్రజాసంక్షేమం, అభివృద్ధే
# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం





## సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**ధర్మపురి ప్రతినిధి, డిసెంబర్ 13, ( నినాదం)**

ప్రజా సంక్షేమం అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జిల్లాలో రెండవ విడత స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో ధర్మపురి మండలంలోని కమలాపూర్, తిమ్మాపూర్, రాయపట్నం గ్రామాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మపురి మండల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపిస్తే గ్రామాల అభివృద్ధికి మరింత బలం చేకూరుతుందని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే సంక్షేమ పరిపాలన కొత్త దశకు చేరిందని, ప్రజల నిత్యావసరాలు, జీవన ప్రమాణాలు, జీవన భద్రతను కేంద్రంగా చేసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేడు ప్రతి కుటుంబానికి చేరుతున్నాయని తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం అన్ని పథకాలను అమలు చేయడానికి అహర్నిశలు కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహిణుల కోసం ₹500 గ్యాస్ సిలిండర్ పథకం, రైతుల కోసం రైతుబంధు, రైతు భీమా అమలు పరచడంతో పాటు అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డుల జారీ చేశామన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయడంతో పాటు ఆర్థికంగా ప్రభుత్వం అండగా ఉంటుందని ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలలో సైతం పాల్గొనడం జరిగిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించడంతోపాటు , విద్యార్థులకు రాయితీలు, నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ అవకాశాలు వంటి పథకాలు రాష్ట్ర వ్యాప్తంగా సమర్థవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. ధర్మపురి మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, రోడ్లు, తాగునీరు, మౌలిక వసతుల విస్తరణ, వ్యవసాయం, పశుసంవర్థక రంగాలలో అభివృద్ధికి ఇప్పటికే ప్రతిపాదనను పంపించి, వాటి అమలు దిశగా చర్యలు చేపట్టినట్లు మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్ అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మా గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలి

## ఎమ్మెల్యేని కోరిన వెదరె మెగా రెడ్డి

**మునుగోడు డిసెంబర్ 13 (నినాదం)**

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని శనివారం ఉదయం వెదిరె పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరె మేఘా రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కొంపెల్లి గ్రామాభివృద్ధి కోసం శాసనసభ్యులు ని సహాయ సహకారాలు అందించాలని కోరగా అందుకుగాను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగింది, దీనికి గాను శాసనసభ్యులకు మేఘా రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

## రెండవ దఫా పంచాయతీ ఎన్నికలు
# సమర్థవంతంగా నిర్వహించాలి

## మానకొండూర్, తిమ్మాపూర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, డిసెంబర్ 13 (నినాదం)**



రెండవ విడతలో నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు 2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో 14న రెండవ విడత పోలింగ్ జరగనున్న నేపథ్యంలో తిమ్మాపూర్ మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేశారు. అదేవిధంగా మానకొండూర్ మండలానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లాకేంద్రానికి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు.

## ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించి
# పోలింగ్ ప్రక్రియను చేపట్టాలి

## బ్యాలెట్ బాక్సులతో తరలి వెళ్లిన పోలింగ్ సిబ్బంది: జిల్లా ఎన్నికల అధారిటీ ఆదర్శ్ సురభి







**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 13 (నినాదం)**

వనపర్తి జిల్లాలో నిర్వహించనున్న రెండో విడత 5 మండలాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణములో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు తలోగ్గకుండ, భయభ్రాంతులకు గురి కాకుండా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసుకోవాలని సూచించారు.శనివారం వనపర్తి, కొత్తకోట, ఆత్మకూరు మండల కేంద్రాల్లోని ఎంపీడీఓ కార్యాలయల ఆవరణలో అమరచింత ప్రభుత్వ జెడ్పిహెచ్‌ఎస్ లలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.వనపర్తి మండలంలోని 25 గ్రామ పంచాయతీల సర్పంచి స్థానాలు, 195 వార్డు మెంబర్లు, కొత్తకోట మండల పరిధిలో 24 సర్పంచి స్థానాలకు, 194 వార్డు మెంబర్లు, ఆత్మకూరు మండలంలో 11 సర్పంచి, 82 వార్డు మెంబర్లు, అమరచింత మండల పరిధిలో 12 సర్పంచి, 94 వార్డు మెంబర్లు, మదనాపూర్ మండల పరిధిలో 17 సర్పంచి, 137 వార్డు మెంబర్ల స్థానాలకు ఆదివారం ఎన్నికలు నిర్వహించేందుకు గాను పోలింగ్ సిబ్బంది మెటీరియల్ తీసుకొని తరలి వెళ్ళారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన వసతులను కలెక్టర్ పరిశీలించారు.ప్రతి పోలింగ్ కేంద్రం ముందు ఫారం-9 లో అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తు పోస్టర్ అతికించాలని సూచించారు.పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని రకాల మెటీరియల్, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లను తీసుకొని కేటాయించిన గ్రామ పంచాయతీకి రూట్ వారిగా బస్సులో తరలి వెళ్ళారు.ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య బట్టు, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యాదయ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్, ఆయా మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు

# ఓటీటీలోకి రాజు వెడ్స్ రాంబాయి



తెలంగాణలోని ఖమ్మం జిల్లా ఇల్లెందులో జరిగిన ఓ యదార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కిన చిత్రం రాజు వెడ్స్ రాంబాయి. కొత్త డైరెక్టర్ సాయిలు కంపాటి తెరకెక్కించిన ఈ ప్రేమ కథా చిత్రంలో అఖిల్ రాజ్, తేజస్విని రావు హీరో, హీరోయిన్లుగా నటించారు. వీరిద్దరికీ ఇదే మొదటి సినిమా కావడం గమనార్హం. అయినా తమ అద్భుత నటనతో ఆడియెన్స్ తో కన్నీళ్లు పెట్టించారు. ఇక సిద్దు జొన్నలగడ్డ సోదరుడు చైతన్య జొన్నలగడ్డ విలన్ పాత్రలో బాగా భయపెట్టాడు. ఈ సినిమాలో అతని నటనే హైలెట్ అని చెప్పుకోవచ్చు. నవంబర్ 21న విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి సినిమా మొదటి షో నుంచే సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. బాక్సాఫీస్ వద్ద అంచనాలకు మించి కలెక్షన్లు రాబట్టింది చాలా తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ రూరల్ లవ్ స్టోరీ రూ.17 కోట్ల కు పైగా కలెక్షన్లు రాబట్టింది. థియేటర్లలో సూపర్ హిట్ గా నిలిచిన ఈ సినిమాను ఓటీటీలో చూడాలని చాలా మంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. త్వరలోనే వీరి నిరీక్షణకు తెరపడనుంది. రాజు వెడ్స్ రాంబాయి సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ ఈటీవీ విన్ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 19 నుంచి ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురానున్నట్లు తెలుస్తోంది.

## అఖండ 2లో
# గూస్‌బంప్స్ మూమెంట్స్

నటసింహం నందమూరి బాలకృష్ణ? హీరోగా, బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్-డివోషనల్ ఎంటర్టైనర్ 'అఖండ 2: తాండవం' . భారీ అంచనాల నడుమ థియేటర్లలోకి వచ్చిన ఈ మూవీకి మంచి స్పందన వస్తుంది. తొలి భాగం 'అఖండ' సృష్టించిన సెన్సేషన్‌కు కొనసాగింపుగా వచ్చిన ఈ సీక్వెల్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. విడుదల అనంతరం ఆ అంచనాలను నిజం చేస్తూ సినిమా మాస్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా బాలయ్య నట విశ్వరూపం, పవర్‌ఫుల్ డైలాగ్స్, రుద్ర తాండవం వంటి యాక్షన్ సన్నివేశాలు బాలయ్య అభిమానులకు గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి. అయితే.. ఈ మూవీ శివుడి పాత్ర బాలయ్యనే డామినేట్ చేసేలా ఉంది. తాండవంలో బాలకృష్ణ?ను దర్శకుడు బోయపాటి శ్రీను మరింత ఎలివేటెడ్ క్యారెక్టర్‌లో చూపించాడు. అఘోర లుక్, ఉగ్రరూపం, హావభావాలు, పవర్ ఫుల్ యాక్షన్ సన్నివేశాల్లో బాలయ్య చూపించిన ఇన్టెన్సిటీ సినిమాకే ప్రధాన బలం అని చెప్పొచ్చు. వాస్తవానికి బోయబాటి - బాలయ్య సినిమా అంటే.. లాజిక్ లను పక్కన బెట్టిన వారి చేసే మ్యాజిక్ చూడాల్సిందే. ఈ కాంబో ఎక్కువ మాస్ ఎలివేషన్లకు ప్రాధాన్యం ఇస్తుందనే విషయం తెలిసిందే. ఈ మూవీలో కూడా బోయపాటి తన మార్క్ టేకింగ్‌తో, బాలయ్య పాత్రను దాదాపు ఓ సూపర్ హ్యూమన్ గా క్రియేట్ చేశారనే చెప్పాలి.





## టాలీవుడ్ దర్శకుడితో
# ఈషా రెబ్బా డేటింగ్

ప్రస్తుతం ఇండస్ట్రీలో పెళ్లి భాజాలు మోగుతున్నాయి. ఒకరి తర్వాత ఒకరు హీరోలు, హీరోయిన్లు పెళ్లిళ్లు చేసుకుంటూ పర్సనల్ లైఫ్‌లో బిజీ అయిపోతున్నారు. ఊహించని విధంగా ప్రేమ పెళ్లిళ్లు చేసుకుంటూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. కొందరైతే పెళ్లి చేసుకోబోతున్నట్లు ప్రకటిస్తే.. మరికొందరు మాత్రం సీక్రెట్‌గా రిలేషన్‌షిప్ కొనసాగిస్తూ వివాహం కూడా చేసుకుంటున్నారు. వారిపై రకరకాల గాసిప్స్ వచ్చినప్పటికీ స్పందించడం లేదు. ఇటీవల సమంత కూడా అలాగే చేసిన విషయం తెలిసిందే. డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో ఏడాది పాటు డేటింగ్‌లో ఉండి.. డిసెంబర్ 1న సడెన్‌గా పెళ్లి చేసుకుని అధికారిక ప్రకటనతో షాకిచ్చింది. ఇక ఇప్పుడు ఇదే కోవలో మరో హీరోయిన్ కూడా పెళ్లి పీటలెక్కబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆమె మరెవరో కాదు టాలీవుడ్ హీరోయిన్ ఈషా రెబ్బ.. పలు చిత్రాలకు దర్శకత్వం వహించిన తరుణ్ భాస్కర్‌తో డేటింగ్ చేస్తున్నట్లు పలు వార్తలు వస్తున్నాయి. వీరిద్దరు గత కొద్ది రోజుల నుంచి ప్రేమలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సోషల్ మీడియాలో వీరిద్దరు పేరు మార్మోగిపోతుంది. ఈ క్రమంలో తరుణ్ - ఈషా రెబ్బాలు త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారని పలు డేట్స్ వైరల్ అయ్యాయి. ఈక్రమంలో.. తాజాగా, దీనికి సంబంధించి ఓ న్యూస్ చక్కర్లు కొడుతోంది. తరుణ్ భాస్కర్- ఈషా వచ్చే ఏడాది వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నట్లు టాక్. పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకొని సమంతలాగా అధికారికంగా ప్రకటించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో నిజమెంత అనేది తెలియనప్పటికీ ప్రస్తుతం ఈషా రెబ్బా, తరుణ్ భాస్కర్ పెళ్లి వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి.

NINADAM CINEMA




# ఆయనంటే నచ్చని తెలుగు ప్రేక్షకులు ఉండరు

## వెంకటేశ్ గురించి సెలబ్రిటీలు..

విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనదైన స్టైల్‌లో ఆడియన్స్‌ను ఆకట్టుకుంటూ స్టార్‌గా ఎదిగారు వెంకటేశ్. నేడు ఈ అగ్రకథనాయకుడు 65వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రముఖులు విషెస్ తెలుపుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సురేశ్ ప్రొడక్షన్స్ వెంకటేశ్‌కు సంబంధించిన మ్యాష్‌అప్ వీడియోను షేర్ చేసింది. అందులో ఆయన సినిమాల్లోని డైలాగులతో పాటు టాలీవుడ్ హీరోలు వెంకటేశ్ గురించి చేసిన కామెంట్స్ ఆకట్టుకుంటున్నాయి. వెంకటేశ్ ఆవకాయ లాంటి వాడని.. ఆయనను ఇష్టపడని తెలుగు ఆడియన్స్ ఉండరని నాని అన్నారు.

# ఆరు దేశాలలో ధురంధర్ సినిమాపై నిషేధం



రణ్ వీర్ సింగ్ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా ధురంధర్. యురి ఫేమ్ ఆదిత్య ధార్ తెరకెక్కించిన ఈ సినిమాలో సారా అర్జున్ కథానాయికగా నటించింది. అలాగే అక్షయ్ ఖన్నా, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్, మాధవన్ తదితర స్టారాది స్టార్స్ నటించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది. ఈ చిత్రంలోని పాటలు, సన్నివేశాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. 'ధురంధర్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఇప్పటికే రూ. 300 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లు రాబడుతున్న ఈ మూవీ గురించి ఒక షాకింగ్ న్యూస్ బయటకు వచ్చింది. ఈ సూపర్ హిట్ సినిమాపై నిషేధం విధించారు. ఒకటి కాదు, రెండు కాదు, ఆరు దేశాలు ఈ సినిమాను నిషేధించాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు ఈ నిషేధాన్ని విధించాయి.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787